తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha Digital
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 54 పేజీలు: 8+16 వెల: 6.50





బుధవారం సిఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన ఆస్ట్రేలియా ఎంపీ బృందం

## సిఎం రేవంత్‌రెడ్డితో ఆస్ట్రేలియా ఎంపీ బృందం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి26:** బుధవారంనాడు అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రీమియర్ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా పీటర్ మాలినాస్కస్ ఎంపీ బృందం మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, ఆస్ట్రేలియా హై కమిషనర్ టు ఇండియా ఫిలిప్ గ్రీన్ ఓఏఎం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు, ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం పాల్గొన్నారు.

## చదివితేనే సర్కారీ కొలువులు!

>> పాఠశాలల్లో చదవాలనే నిబంధన తీసుకురావాలని అనగా దానికి సిఎం సమాధానం చెప్తూ ఆ మాట అనే ధైర్యం తనకు లేదని అన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించే వారికే ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత చెప్పిస్తే బాగుంటుందని సూచించారు.2021లో 3,5 తరగతుల విద్యార్థులపై నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే జరిగిందని, ఈ సర్వే ప్రకారం 75 మంది విద్యార్థులు కనీస సామర్థ్యాలు చూపలేదని సిఎం గుర్తు చేశారు. తెలంగాణ ర్యాంకు చివర నుంచి ఐదో స్థానంలో ఉందని, 3వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, హిందీ పరిజ్ఞానంలో తెలంగాణ 36వ స్థానంలో ఉందని తెలిపారు. దేశంలోని మిగతా రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ అథమ స్థానంలో ఉందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే తరగతి విద్యార్థులు రెండో తరగతి పుస్తకాలు చదవలేని పరిస్థితి అని, ప్రతి స్థాయిలో విద్యారంగం రోజు రోజుకూ క్షీణించి పోతోందని, ప్రభుత్వమే కాదు. సమాజం కూడా బాధ్యత తీసుకోవాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 11,000 పైగా టీచర్ల నియామకం చేపట్టామని, 21,000 మందికి పైగా టీచర్లకు పదోన్నతులు కల్పించామని, ఏడెనిమిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 36,000 మంది టీచర్ల బదిలీ చేపట్టామని తెలిపారు. కలెక్టర్లనైనా బదిలీ చేయవచ్చు గానీ, టీచర్ల బదిలీ చేయాలంటే ఆషామాషీ కాదని అన్నారు. 36,000 మంది టీచర్లను చిన్న ఆరోపణలు లేకుండా బదిలీ చేశామని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులపై రూ.1.08లక్షలు ఖర్చు చేస్తున్నామని, ప్రైవేటులో రూ.50వేల వరకు ఖర్చవుతోందని పేర్కొన్నారు. లోతుగా విశ్లేషించి సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, రాజకీయ కోణంలో ఆలోచన చేసేనంత కాలం విద్యారంగం ప్రక్షాళన కాదని, విద్య పట్ల ప్రత్యేక విధానం తీసుకురావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని, విద్యారంగం బలోపేతానికి సూచనల కోసం విద్యా కమిషన్ ఏర్పాటు చేశామని వివరించారు.ఏప్రిల్ 1,2025 నుంచి మార్చి 31, 2026 లోగా 12 వాయిదాలలో గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లిస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సమయానుగుణంగా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని,కొందరు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్ పెట్టి,రిటైర్డ్ బెనిఫిట్స్ పెండింగ్ పెట్టి ఎంజాయ్ చేస్తున్నారని,రిటైరైన వారి బెనిఫిట్స్ తీసుకుని బకాయిలు చెల్లించే బాధ్యత మాదని అని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుపై వ్యాఖ్యానించారు. 'చదువు ఎన్ని అవకాశాలు ఇస్తుందో..' పేదలకు విద్య ఎంత అవసరమో ప్రభుత్వ పాఠశాలలో చదివిన నాకు బాగా తెలుసు. అవసరమైతే భవిష్యత్‌లోనూ విద్యాశాఖను నా దగ్గరే పెట్టుకుని పేదలకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. మన విద్యా ప్రమాణాలు పడిపోవడం కేవలం ప్రభుత్వమే కాదని, తెలంగాణ సమాజం కూడా బాధ్యత వహించాలని,విద్యా ప్రమాణాల విషయంలో ప్రక్షాళన మొదలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థుల్లో నైపుణ్యం కొరవడుతుందని, అందుకే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్కిల్స్ యూనివర్సిటీకి యంగ్ ఇండియా పేరు పెట్టామని, ఒలింపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తామన్నారు. కొత్తగూడెంలో మైనింగ్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని, ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. కాలం చెల్లిన కోర్సులను రద్దు చేసి.. వంద నియోజకవర్గాల్లో వంద ఏటీసీలను ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. రెగ్యులర్ ఎడ్యుకేషన్‌ను ప్రధాన స్రవంతి లైన్ చేయాలని ఆలోచన చేస్తున్నామని, కేవలం నిధుల కేటాయింపు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం కాదని,మనందరం సామాజిక బాధ్యతగా భావిస్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు సిఎం రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇస్తూ పాలమూరు రంగారెడ్డికి గతంలో ఏ పేరు లేదు..అందుకే పాలమూరు ఎత్తిపోతలకు జైపాల్ రెడ్డి పేరు పెట్టామన్నారు. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి కారణం జైపాల్‌రెడ్డి, వారు కోరుకుంటే హైదరాబాద్ మెట్రోకు కూడా జైపాల్‌రెడ్డి పేరు పెట్టినా తప్పులేదన్నారు. తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన వ్యక్తి జైపాల్‌రెడ్డి,ఉత్తమ పార్లమెంటేరియన్ అయిన ఆయన సేవలు మరువలేమన్నారు. ఆయన పేరును పాలమూరు ఎత్తిపోతలకు పెట్టుకోవడం సహేతుకమన్నారు.

## సభను ఊపేసిన 'పర్సంటేజ్'

>> కోసం రాజకీయాల్లోకి బాధ్యతా యుతంగా ఉండటానికి వచ్చాం బరితెగించి దోపిడి చేయడానికి వచ్చినవాళ్ళు డెమక్రసీ గురించి సుద్దపూసమాటలు మాట్లాడుతున్నారు. ఆవాఖ్యలు ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలి" అంటుండగా అటువైపు కెటిఆర్ 20శాతం 30శాతం కమీషన్లు అని మీ పార్టీ వాళ్లు అంటున్నారు మేం ఆ వాఖ్యలకు కట్టుబడి ఉన్నాం రికార్డుల నుంచి తొలగించవద్దని రన్నింగ్ కామెంటరీ చేశారు. ఈ సమయంలో ఉపముఖ్యమంత్రి ఆవేశంతో 'ఒళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని' హెచ్చరించారు. హి హాజ్ టూ సే అపాలోజి అంటూ గట్టిగా గద్దించారు. కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను నిరూపించాలని భట్టి విక్రమార్క సవాల్ విసిరారు.మైకు ఉందని బిఆర్ఎస్ సభ్యులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడి సభను రాష్ట్రాన్ని తప్పుదోవపట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు హరీష్‌రావు,తలసాని శ్రీనివాస్‌యాదవ్, పల్లారాశేశ్వర్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ వెల్‌లోకి వచ్చి ఉపముఖ్యమంత్రి సభ్యుడిపై అన్‌పార్లమెంట్ పదజాలం ఉపయోగించారని వాటిని వెనక్కి తీసుకొని భేషర్తుగా క్షమాపణలు చెప్పాలని సభ్యుడికి సభలో మాట్లాడే అవకాశం కల్పించాలని కోరారు. భట్టివిక్రమార్క వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసనలు తెలిపారు. కెటిఆర్‌ను తాను విమర్శించలేదని ఒళ్ళుదగ్గరపెట్టుకొని మాట్లాడాలని మాత్రమే అన్నానని భటివివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేశారు. భట్టి వ్యాఖ్యలకు నిరసనగ సభ నుంచి బిఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. ఇదిఇలా ఉంటే ప్యానల్‌స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి కెటిఆర్ వ్యాఖ్యలతోనే గొడవ మొదలైందని అన్నారు. కెటిఆర్ వ్యాఖ్యలకు డిప్యూటిసిఎం ఆవేదన చెంది మాట్లాడినారని కెటిఆర్ మాటలు రికార్డుల నుంచి తొలగిస్తాం సీనియర్ సభ్యులుగా ఉండ ఇలాంటి నిరాధారవ్యాఖలుచేయడం తగదని రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఉదయం 11: 43 నిమిషాలకు మొదలైన గలాట 12:01వరకు కొనసాగింది. బిఆర్ఎస్ వాకౌట్ చేస్తూ బయటకు పోతున్నప్పుడు బిసి సంక్షేమశాఖమంత్రి పొన్నంప్రభాకర్ మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షనేతగా భట్టివిక్రమార్క ఉండకుండా బిఆర్ఎస్ వాళ్ళు కుట్రల చేశారని ఇప్పుడు దళిత సామాజిక వర్గానికి చెందిన ఆయన కనీసం ఆర్థికశాఖ మంత్రిగా ఉండటానికి కూడా వాళ్ళు ఒప్పుకోవడంలేదని అందుకే ఆయనపై ఇంత ఉదాసీత ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు.

## కూలిపడిన ఐదంతస్తుల భవనం

>> వారు పేర్కొన్నారు. కాగా విషయం దావానలంలా పాకడంతో సంఘటన స్థలానికి భద్రాద్రి వాసులు గుమి కూడారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, ఆర్డీవో దామోదర్‌రావు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని శిధిలాల్లో ఇరుక్కున్న వారిని బయటకు తీయడానికి శ్రమించారు. రంగంలోకి సింగరేణి రిస్క్యూటీంలను దింపి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. పడిశాల ఉపేందర్, చల్లా కామేష్ అనే ఇద్దరు మేస్త్రీలు ఉదయం నిర్మాణం కొరకు పనిచేయడానికి వచ్చారని, వారి ఫోన్‌లు పనిచేయడం లేదని, బహుశా శిథిలాల్లో ఇరుక్కుపోయుంటారని కుటుంబసభ్యుల రోదించారు. అదేవిధంగా పలు ప్రజా,ఆదివాసీ సంఘాల నాయకులు ఒక్కసారిగా భగ్గుమన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అనుసరించి జీ+2 భవనాలు నిర్మించడానికి మాత్రమే అనుమతి ఉందని, కానీ అక్రమంగా ట్రస్ట్‌పేరుతో నిర్మాణం చేస్తున్నా .. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారని, ఈ విషయం పక్కన పెడితే గత 35 యేండ్ల క్రితం నిర్మించిన ఇండ్లపై 9-9 అంగుళాల పిల్లర్‌తో, 5 స్లాబ్‌లు పోసి నాసిరకంగా నిర్మాణం చేపడుతున్నారని అనేకసార్లు ఫిర్యాదులు చేసిన నామమాత్రపు నోటీసులు ఇచ్చారు కానీ పూర్తి స్థాయిలో ఆపడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని, వెంటనే వారిని పోస్టుల నుంచి తీసేసి జైలుకు పంపాలని, అక్రమ నిర్మాణం చేయిస్తున్న యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిరసన సెగలు రేగాయి. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని శిథిలాలను తొలగించి, ఇరుక్కున్న వారిని బయటకు తీయడానికి సహకరించాలని కోరడంతో నిరసనను విరమించారు. కాగా శిధిలాలను తొలగిస్తున్న క్రమంలో ఆర్తనాలు వినిపించడంతో అధికారులు వెంటనే ఆక్సిజన్‌ను పంపించారు. క్షతగాత్రులను బయటకు తీసేందుకు నిమగ్నమయ్యారు.

**దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి తుమ్మల**

భద్రాచలం పట్టణంలో చోటుచేసుకుంటున్న సంఘటనపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి ఘటనకు గల కారణాలను ఆరా తీశారు. శిథిలాల కింద ఇరుకున్న వారిని త్వరిత గతిన బయటకు తీసి అత్యవసర వైద్యసేవలు అందించాలని, ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి దర్యాప్తు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశించారు.

# బెట్టింగ్ యాప్‌లపై కొరడా

>>రాష్ట్రా నికి పెట్టుబడులు రాకుండా శాంతిభద్రతలు క్షీణించాయని దురుద్దేశంతో మాట్లాడుతున్నారని, తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించి తెలంగాణ ప్రతిష్టను మసకబార్చేలా కుట్రలు చేస్తున్నారని ఆరోపించిన ఈ కుట్రలను తెలంగాణ సమాజం సహించదన్నారు.అధికారం లేకపోతే క్షణం కూడా ఉండలేమన్న తరహాలో వారు (బిఆర్ఎస్) వ్యవహరిస్తున్నారన్న సిఎం ఇది తెలంగాణ సమాజానికి ఏ రకంగా మేలు చేస్తుందని ప్రశ్నించారు.15 నెలలుగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పాలన సాగిస్తున్నాం, అప్పుడే మీకు అంత అసహనం ఎందుకు? కడుపునిండా విషం పెట్టుకుని ఎందుకు మాట్లాడుతున్నారుని బిఆర్ఎస్ ఎంఎల్ఏలను నిలదీశారు.ప్రతిపక్ష నాయకుడిగా జానారెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు.

**గతంలో రాని ఉపఎన్నికలు,ఇప్పుడెలా వస్తాయి...**

అక్కడ ఉన్న వారు ఇటు వచ్చినా, ఇక్కడన్న వారు అటు వచ్చినా ఉప ఎన్నికలపై మీరు ఎంత హడావిడి చేసినా ఉప ఎన్నికలు ఇప్పట్లో రావు. ఎన్నికలు వచ్చేది 2028లో మాత్రమే అన్నారు. బిఆర్ఎస్‌లో వాళ్ల మధ్య పోటీ రాష్ట్ర ప్రభుత్వానికి తల నొప్పిగా మారుతోందన్న సిఎం ముఖ్యమంత్రిగా నా దగ్గరకు తీసుకొచ్చిన సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తా అన్నారు. గజ్వేల్ శాసనసభ్యుడు(కెసిఆర్) వచ్చినా.. ఆ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్న సిఎం సికింద్రాబాద్ ఎంఎల్ఏ పద్మారావు తన నియోజకవర్గంలోని కాలేజీలకు సంబంధించిన సమస్యలపై కలిశారని, వెంటనే తగిన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.మేము మంచిని మంచి అంటాం. చెడును చెడు అంటాం. మాకు చెడు ఆలోచనలు లేవు మమ్మల్ని బదానం చేస్తే మీరు మంచి వారు కాలేరన్నారు.

**గచ్చిబౌలి భూమికి సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధం లేదు**

రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం భూసేకరణ చేస్తుంటే వాళ్లు (ప్రతిపక్షం) అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్న సిఎం 25ఏండ్ల క్రితం బిల్లీరావుకు గచ్చిబౌలిలో భూమిని కేటాయించారని,ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు.ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కి తీసుకోలేదన్నారు.ఆ భూమిలో ఏవో సింహాలు,పులులు, సరస్సులు ఉన్నట్లు మాట్లాడుతు న్నారని, అక్కడ అలాంటివి ఏమీ లేవన్నారు. ఆ భూమిలో గుంట నక్కలు ఉన్నాయి. ఆ గుంట నక్కలకి గుణపాఠం చెబుతాం అన్నారు. అవసరం అనుకుంటే స్పీకర్ అనుమతితో అన్ని పార్టీల ఎంఎల్ఏలతో కూడిన ప్రత్యేక బృందాన్ని కూడా తీసుకెళ్తాం అన్నారు.

**అభివృద్ధిని అడ్డుకోకండి.. సూచనలు ఇవ్వండి**

మేం తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని,మొత్తం తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామమని తెలిపారు. మీ కుట్రలు, కుతంత్రాలకు, అసెంబ్లీలో మైకును వాడుకుంటామంటే ఒప్పుకోము అన్నారు. అభివృద్ధి, భూసేకరణ విషయంలో మీరు అడ్డుపడకండి పరిహారం ఏం ఇవ్వాలో సూచనలు చేయండి,ఇది ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేదే తప్ప.. ఎవరి ఇంట్లో నుంచి ఇచ్చేది కాదన్నారు.

## విదేశాల్లో స్థిరపడేందుకే అపరకుబేరుల ఆసక్తి!

**న్యూఢిల్లీ, మార్చి 26:** భారత్‌కు చెందిన పలువురుస ంపన్నులు దేశం వీడి విదేశాల్లో స్థిరపడేందుకు ఎక్కువ ఆసక్తిచూపిస్తున్నారు. 22శాతంమంది సూపర్‌రిచ్ అంటే బిలయనీర్లు భారత్‌లోమెరరగైన జీవన ప్రమాణాలు సులభమైన వ్యాపార వాతావరణం తదితర కారణాలతో దేశాన్ని వీడివెళ్లాలని కోరుకుంటున్నట్లు ఒక సర్వేలో తేలింది. మొత్తం 150 మంది అల్ట్రారిచ్ కుబేరులపై జరిపిన సర్వేలో వీరంతా గోల్డెన్ వీసాను దృష్టిలోపెట్టుకుని అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లాంటి దేశాల్లో స్థిరపడాలని కోరుకుంటున్నారు. దేశానికి చెందిన ప్రముఖ అసెట్‌మేనేజర్ కంపెనీ కొటక్‌ప్రైవేట్ కన్సల్టింగ్‌కంపెనీ ఎర్నెస్ట్ యంగ్‌తో కలిసి సర్వేలు చేసింది. విదేశాంగశాఖ గణాంకాలప్రకారం ప్రతి ఏటా 25 లక్షలమంది భారతీయులు ఇతర దేశాలకు వలసలు పోతున్నారు. సర్వేలోపాల్గొన్న ప్రతి ఐదుగురు అల్ట్రారిచ్ వ్యక్తుల్లోఒకరు వలస వెళ్లేపనిలో కొందరు ఉంటేమరి కొందరు వెళ్లడమేమంచిదన్న భావనవ్యక్తంచేస్తున్నారు. తమకునచ్చినదేశంలో శాశ్వతంగా నివసించాలని కోరుకుంటున్నట్లుసర్వేలో తేలింది. ఎక్కువగా మెరుగైన జీవన ప్రమాణాలు, ఆరోగ్యసంరక్షణ, విద్య, జీవనశైలిని కోరుతున్నారు. మూడింట రెండొంతులకంటే ఎక్కువమంది వ్యాపార కార్యకలాపాలుమరింత సులభతరంగాచేసుకునేందుకే ప్రాధాన్యతనిస్తున్నారు. కోటక్ మహీంద్ర బ్యాంకు ఛైర్మన్ గౌతమి గవాంకర్‌మాట్లాడతూ వలసలు పోయే నిర్ణయం దేశంనుంచి బయటకు వెళ్లే మూలధనంగాచూడవద్దన్నారు. అలాంటివాటిపై పరిమితులు విదించడం వల్ల ఒక వ్యక్తి తన నివాస స్థలం మార్చినప్పటికీ డబ్బులు బయటకుపోవన్నారు. భారతీయ పౌరుడు దేశంనుంచి ఏటా 2.50 లక్షల డాలర్లుమాత్రమే తీసుకెళ్లగలడని, ప్రవాసభారతీయుడు మాత్రం మిలియన్ డాలర్లు తీసుకెళ్లేందుకు అనుమతులున్నాయన్నారు. దేశంలోప్రతి 36-40 సంవత్సరాలు, 61 సంవత్సరాలకంటే ఎక్కువ వయసుకల వ్యక్తులు వలసవెళ్లేందుకు మొగ్గుచూపిస్తున్నట్లు వెల్లడి అయింది.

## వారం - వర్జ్యం

తేది : 27-03-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి రా.11.05
శతభిష రా.12.33
వర్జ్యం ఉ.9.06-10.34
దు.ఉ.10.19-11.08, 2) మ.3.12-4.01
శుభసమయం : ఉ.7.45-8.15, సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులలో విజయం సాధిస్తారు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. నూతన విద్యావకాశాలు పొందుతారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. సేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు. జీవితభాగస్వామి సలహాలు తీసుకోండి.

**సింహం:** పనులలో ఆటంకాలు ఎదురైె నిదానంగా పూర్తి చేస్తారు. సోదరుల నుండి సాయం అందిస్తారు.

**కన్య :** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వివాదాలకు, తగాదాలకు దూరంగా వుండండి.

**తుల :** కుటుంబ సభ్యులతో తగాదాలు ఏర్పడిన పరిష్కరించు కుంటారు. తండ్రి నుండి ధనలాభం.

**వృశ్చికం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. శుభకార్యాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**మకరం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. సన్నిహితుల నుండి సాయం అందుకుంటారు.

**మీనం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేను తెలుగులోనే మాట్లాడతా

### - మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 26 ,ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జోరుగా సాగుతున్నాయి. పద్దులపై చర్చ సందర్భంగా అధికార,ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది.ఈ క్రమంలోనే భాష వల్ల తనకు ఇబ్బంది కలుగుతోందని ఎంఐఎం ఎంఎల్ఏ అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్ ఇచ్చారు.ఈ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడుతూ మంత్రికి నేను చెప్పేది అర్థం కావడం లేదు ఆమెకు ఇంగ్లీష్, నా ఉర్దూ రెండు అర్థం కావడం లేదు. నేను ఏమి చేయాలి అని అన్నారు. దీనికి మంత్రి స్పందిస్తూ వాళ్లు పదేళ్లలో ఒక్కఇల్లు కట్ట లేదు.. ఇవ్వలేదు అని చెప్పానని దానికి మీకు ఇంగ్లీష్ రాదు, హింది రాదు అంటున్నారని మండి పడ్డారు. అదే విధంగా నా మాతృ భాష తెలుగు అందుకే నేను ఇంగ్లీష్, హింది భాషలలో మాట్లాడలేను అని చెప్పారు. అంతే కాకుండా తాను తెలుగులో పుట్టానని ఎక్కడో గూడెంలో పుట్టానని అందుకే తాను అర్థం చేసుకోలేనని కౌంటర్ ఇచ్చారు.

## 'భరోసా' నిధులు

>> రైతు భరోసా సొమ్మును జమ చేస్తోంది. వీరితో పాటు, కొత్తగా పాస్ పుస్తకాల తీసుకుని రైతుభరోసా పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి కూడా డబ్బులు జమ కాలేదు. ఎకరం, 2ఎకరాలు, 3ఎకరాలలోపు భూమిఉన్న రైతుల అకౌంట్లో డబ్బులు ఎప్పుడో జమ కావాల్సి ఉండగా కాలేదు. ఇప్పుడు అలాంటి రైతుల ఖాతాల్లో కూడా నిధులు జమ అవుతున్నాయి. ఇక నాలుగు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నటువంటి రైతుల అకౌంట్లలో ఈ నెలఖరు లోగా డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కాగా కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన రైతుబంధు పథకాన్ని రేవంత్‌రెడ్డి సర్కారు రైతు భరోసాగా పేరు మార్చి ఎకరానికి అదనంగా1000 రూపాయలను పెంచింది. రెండు విడతలుగా ఒక ఏడాదిలో ఎకరానికి 12 వేల రూపాయలను విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకుని దశల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది.

## భూములు గల్లంతు

>> తగుదునమ్మా అని వచ్చారని నక్సల్‌బరి ఉద్యమాలు ఈ నేలపై వచ్చినయంటే ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రజలు భూమికోసం భుక్తి కోసం విముక్తికోసం చేసిన పోరాటలు మొత్తం భూమి కేంద్రంగానే జరిగాయి అని గతం గుర్తుచేసుకొన్నారు. మొత్తం 70లక్షల మంది భూములు ధరణితో గల్లంతైనాయని ఆయన ఆవేదన చెందారు.




బుధవారం న్యూఢిల్లీలో లివర్‌హెల్త్ క్యాంప్‌ను ప్రారంభించిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రి నడ్డా

## బెట్టింగ్ యాప్‌లపై విచారణకు 'సిట్'

### అదనపు డిజి స్థాయి అధికారి నేతృత్వం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొన్ని రోజులుగా హల్‌చల్ సృష్టిస్తున్న బెట్టింగ్ యాప్‌లపై నిగ్గు తేల్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏ ర్పాటు చేయనున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బుధవారం నాడు ప్రకటించడంతో దీనికి సంబంధించిన తదుపరి కార్యాచరణకు పోలీసు శాఖ సన్నాహాలు చేయ సాగింది. బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రస్తుతం హైదరాబాద్‌లోని పంజాగుట్టలో సైబరాబాద్‌లోని మియాపూర్ పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. ఇందు లో సినీ ప్రముఖులతో పాటు యూ ట్యూబర్లు, టివి నటులు, యాంకర్లు నిందితులుగా వున్నారు. దీంతో పాటు తాజాగా మియాపూర్ పోలీసులు 19 మంది బెట్టింగ్ యాప్‌ల యజమానులపైనా కేసులు నమోదు చేశారు. దేశంలో బెట్టింగ్ యాప్‌ల యజమానులపై కేసులు నమోదు చేయడం ఇదే తొలిసారిగా చెబుతున్నారు. కాగా ఈ కేసులకు సంబంధించి పంజాగుట్ట పోలీసులు అప్పుడే విచారణ చేబట్టి యాంకర్ శ్యామల, టివి నటి విష్ణుప్రియ సహా నలుగురి వాంగ్మూలం నమోదు చేశారు. మియా పూర్ పోలీసుల విచారణ ఇంకా వేగం పుంజుకోలేదు. ఇదే సమయంలో బెట్టింగ్ యాప్‌ల వల్ల తెలంగాణలో ప్రతీవారం ఇద్దరు లేదా ముగ్గురు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారు. ఎపిలోనూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ఆత్మహత్యల నేపథ్యంలో పలువురు సామాజిక కార్యకర్తలు తొలిసారగా బెట్టింగ్ యాప్‌ల యజమానులతో పాటు వీటిని ప్రమోట్ చేస్తున్న వారిపై ధైర్యం చేసి పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ ఫిర్యాదుల మేరకు పోలీసులు చట్టపరంగా కేసులు నమోదు చేస్తూ విచారణ చేయసాగారు. అయితే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బెట్టింగ్ యాప్‌ల గోల్‌మాల్ వ్యవహారంపై సభ్యులు ప్రభుత్వాన్ని నిలదీయడంతో దీనిపై సిఎం రేవంత్ రెడ్డి సమా ధానం ఇస్తూ దీనిపై నిగ్గు తేల్చేందుకు సిట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బెట్టింగ్ యాప్‌లపై అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేసిన దరిమిలా దీనిపై పోలీసు శాఖ అధికారికంగా సిట్ ఏర్పాటుకు సన్నాహాలు చేబట్టిందని తెలిసింది. అదనపు డిజి స్థాయి అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పటవనుందని తెలిసింది. ఈ బృం దంలో ట్రై కమిషనరేట్ల నుంచి అనుభవజ్ఞులు, సమర్థులైన అధికారులు కొందరు నియమితులయ్యే వీలుంది. కమాండ్ కంట్రోల్ కేంద్రంగా సిట్ తన విచారణను చేబట్టే వీలుంది. రెండు మూడు రోజుల్లో సిట్ ఏర్పాటవడంతో పాటు విచారణ మొదలుపెట్టే వీలుందని తెలిసింది. బెట్టింగ్ యాప్‌ల వ్యవహారం కేసులో తెలుగు రాష్ట్రాలకు పరిమితం కాకుండా దేశ వ్యాప్తంగా అనేక నగరాలతో ముడిపడి వుండడం తెలిసిందే. ఇతర దేశాలకు చెందిన వారు కూడా ఇందులో నిందితులుగా వుండే వీలుంది. యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో పలువురు విదేశీయులు కూడా వుండడం గమనార్హం. ఇదే సమ యంలో లైసెన్స్ కలిగిన బెట్టింగ్ యాప్‌లు కూడా ఇందులో వుం డడం విశేషం. లైసెన్స్ కలిగిన బెట్టింగ్ యాప్‌ల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై పోలీ సు అధికారులు ఇప్పటికే మల్లగుల్లాలు పడుతున్నారు.



బుధవారం సిఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన సిఐఎస్‌సిఒ బృందం

### స్కిల్ యూనివర్సిటీలో నైపుణ్య శిక్షణ అందించేందుకు

## ప్రభుత్వంతో సిఐఎస్‌సిఒ ఒప్పందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి26:** బుధవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సిఐఎస్‌సిఒ బృందం సమావేశమైంది.స్కిల్ యూనివర్సిటీలో నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వంతో సిఐఎస్‌సిఒ,టాస్క్ ఎంఓయు కుదుర్చుకుంది.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌పై రాష్ట్రాలు చట్టాలు చేయొచ్చు

### - కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, మార్చి 26:** గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై రాష్ట్రాలు చట్టాలు చేయవచ్చని బుధవారం కేంద్రం వెల్లడించింది. అవి రాష్ట్ర పరిధిలోని అంశాలని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో వెల్లడించారు. వీటి కట్టడికి కేంద్రం కూడా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. డిఎంకె ఎంపి దయానిధి మారన్ అడిగిన ప్రశ్నకు ఈ మేరకు బదులిచ్చారు. తమిళనాడు ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించిందని, దీనిపై చర్యలు తీసుకోవడంలో కేంద్రం తన నైతిన బాధ్యత నుంచి తప్పించుకుంటుందా? అని మారన్ ఘాటుగా ప్రశ్నించారు. నిషేధం విధించడానికి ప్రభుత్వానికి ఎంత సమయం కావాలని అడిగారు. ఈ ప్రశ్నకు వైష్ణవ్ నుంచి అంతే సూటిగా సమాధానం వచ్చింది. కేంద్ర ప్రభుత్వ నైతికతను ప్రశ్నించే హక్కు లేదన్నారు. ఈ అంశంపై చట్టాలు రూపొందించేందుకు రాష్ట్రాలకు రాజ్యాంగం నైతిక, చట్టబద్ధ అధికారాన్ని ఇచ్చిందని గుర్తుచేశారు. దయచేసి సమాఖ్య నిర్మానాన్ని అర్థం చేసుకోండి అని సూచనలు చేశారు. రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినా తమకు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా 1410 గేమింగ్ సైట్లను ఇప్పటికే నిషేధించామని వెల్లడించారు. ఇదిలా ఉంటే ఇటీవల కేంద్రం ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై కొరఢా ఝుళిపించిన సంగతి తెలిసిందే. అక్రమంగా నిర్వహిస్తోన్న వందల వెబ్‌సైట్లను ఆర్థిక శాఖ పరిధిలోని డిజిజిఐ బ్లాక్ చేసింది. ఆ గేమింగ్ సంస్థలకు చెందిన 2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి, రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసింది. అలాగే మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వాటిని ఎవరూ వాడవద్దని డిజిజిఐ హెచ్చరించింది. సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాలను దాచిపెడుతూ జిఎస్టీ ఎగవేతలకు పాల్పడుతోన్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లపై చర్యలు తీసుకున్నాం అని కేంద్రం తెలిపింది.

## కెడబ్ల్యూడిటి-2 కేసు విచారణ ఏప్రిల్ 15,17కు వాయిదా

**హైదరాబాద్,మార్చి 26,ప్రభాతవార్త:** కృష్ణా జలవివాదాల ట్రిబ్యునల్ కేసును ఏప్రిల్ 15,17వ తేదీలకు వాయిదా వేస్తున్నట్లు కెడబ్ల్యూడిటి -2ఛైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్ ప్రకటించారు. జస్టిస్ బ్రిజేష్ కుమార్,మెంబర్లు జస్టిస్ రాంమోహన్‌రెడ్డి,జస్టిస్ తాళపత్రలు తెలంగాణ ప్రభుత్వం వాదనలు బుధవారం విన్నారు. తెలంగాణ సీనియర్ కౌన్సిల్ సిఎస్ వైద్యనాథన్ కృష్ణాబేసి అవసరాలు పూర్తిగా తీర్చినాకే ఇతర బేసిన్‌లకు నీటిని తరలించాలని అవసమైతే చెన్నైతాగునీటిని కూడ పున:సమీక్షచేయాలని సూచించారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ, ఖమ్మం,వరంగల్ ఉమ్మడి జిల్లాలలోని కృష్ణాబేసిన్ ప్రాంతాలకు నీరు అందించాలని అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాబేసిన్ అవసరాలు తీర్చడం న్యాయమైన కోరిక అని న్యాయమూర్తులకు తెలిపారు. ఉభయరాష్ట్రాల బేసిన్ అవసరాలు తీర్చాకే వేరే నది బేసిన్‌లోకి నీరు తరలించాలని అన్నారు. గోదావరి నీటిని కృష్ణాబేసిన్‌కు ఆంధ్రప్రదేశ్ 80టిఎంసిలను తరలించిన దృష్ట్యా నదీ ఒప్పొందాల ప్రకారం అదనంగా 42టిఎంసిల నీటి వాటా తెలంగాణకు పెంచాల్సి ఉంటుందని తెలిపారు.




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha Digital

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-3-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 54 పేజీలు: 8+16 వెల: 6.50


బెట్టింగ్ యాప్‌లపై విచారణకు 'సిట్' 2లో

కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య 9లో

# బెట్టింగ్ యాప్‌లపై కొరడా

## అవసరమైతే చట్టాన్ని సవరిస్తాం.. సిట్ ఏర్పాటు

### ఉప ఎన్నికలు రావు.. ఆందోళన వద్దు

### గచ్చిబౌలి భూమికి, సెంట్రల్ వర్సిటీకి సంబంధం లేదు

### అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి



బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 26,ప్రభాతవార్త :** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై కఠినంగా వ్యవహరించడమే కాక, నిర్వాహకులను వాటిని ప్రోత్సహిస్తున వారిని శిక్షించేందుకు అవసరమైతే చట్టాన్ని కూడా సవరిస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ వీటిని అరికట్టేందుకు 2017లోనే చట్టం తీసుకు వచ్చారని,అయితే దాన్ని కఠినంగా అమలు చేయడంలో విఫలం కావడంతో నేడు ఈ పరిస్థితి వచ్చిందన్న సిఎం ఆన్ లైన్ యాప్స్,ఆన్‌లైన్ రమ్మీ, ఆన్ లైన్ బెట్టింగ్స్, డిజిటల్ బెట్టింగ్ గేమ్స్‌పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కేవలం ప్రచారంకల్పించేవారినివిచారించడం ద్వారా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదన్న సిఎం పక్క రాష్ట్రాలు, పక్క దేశాల్లో కూడా విచారణ చేయాల్సి ఉంటుందని,అందుకే అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిట్ (స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీమ్) ను నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.ఎవరైనా ప్రత్యక్షంగా,పరోక్షంగా బెట్టింగ్ యాప్స్‌ను ప్రోత్సహించినా, నిర్వహణలో భాగస్వాములైనా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు.

ఈ వాస్తవానికి ఇటువంటి వాటికి కేవలం రెండు సంవత్సరాల మాత్రమే శిక్ష ఉందన్న సిఎం అవసరమైతే చట్ట సవరణ చేసి శిక్షను పెంచాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో వ్యసనాలకు తెలంగాణలో తావులేదు రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని, కొందరుమాట్లాడుతున్నారన్న సిఎం ఏ చిన్నసంఘటన జరిగినా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. నేరాలు చేసేవారు మందుగా అనుకుని లేదా సమాచారం ఇచ్చి చేయరన్నారు.నడిబజారులో న్యాయవాద దంపతులను నరికి చంపితే ఆనాటి ప్రభుత్వం స్పందించలేదన్నారు.ఆనాటి వెటర్నరీ డాక్టర్ అత్యాచార ఘటన విషయంలో ఏం జరిగిందో అందరికీ తెలుసు మహిళలపై జరిగిన అత్యాచారాల్లో 2020లో దేశంలోనే రాష్ట్రం నాలుగో స్థానంలో ఉందన్నారు.బాధితులపై సానుభూతితో ఉండి.. నేరగాళ్లపై కఠినంగా వ్యవహరించాలి కానీ ఇలాంటి ఆరోపణలుచేసి ప్రభుత్వంపై దురుద్దేశాన్ని ఆపాదిస్తున్నారని అన్నారు. >>2

## ప్రభుత్వ బడుల్లో చదివితేనే సర్కారీ కొలువులు!

### ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు12 వాయిదాల్లో చెల్లిస్తాం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి26:** ప్రతిస్థాయిలో విద్యా రంగం రోజు రోజుకూ క్షీణించిపోతోందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారిని ప్రోత్సహించేలా చర్యలు ఉండాలని అన్నారు. బుధవారం సాయంత్రం శాసన మండలిలో విద్యాశాఖపై జరిగిన స్వల్పకాలిక చర్చకు సిఎం సమాధానం ఇచ్చారు.ఈ తరుణంలో సభలో ఆసక్తికర సన్నివేశం జరిగింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్థానిక సంస్థల్లో పోటీ చేయాలంటే వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని సూచించారని సిఎం తెలిపారు. ఈ విషయంపై చర్చించాలని సిఎం అన్నారు. చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కలగ చేసుకొని ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలుకూడా ప్రభుత్వ >>2

## రైతుల ఖాతాల్లోకి 'భరోసా' నిధులు

### 3నుంచి 4 ఎకరాలకు జమ

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో విడత రైతు భరోసా నిధులు విడుదల చేసింది. ఇప్పటి వరకు 3 ఎకరాల్లోపు భూమి ఉన్నటు వంటి రైతుల అకౌంట్లలో డబ్బులను జమ చేసిన రేవంత్ సర్కారు బుధవారం నుండి 3 ఎకరాల నుంచి 4 ఎకరాల మధ్య భూమి ఉన్న రైతుల అకౌంట్లలో జమ చేయడం ప్రారంభించింది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 200 కోట్ల రూపాయల మేర నిధులను విడుదల చేసింది. మొత్తంగా 54.74 లక్షల మంది రైతులకు రూ.4,666 కోట్లకు పైగా నిధులను మంజూరు చేసింది. ఈ నెలాఖరు లోపు అర్హులైన ప్రతి ఒక్క రైతు అకౌంట్లో నిధులను క్రెడిట్ చేస్తామని వ్యవసాయ శాఖ వెల్లడించింది. ఇక కొన్ని సాంకేతిక కారణాలతో పాటు, అకౌంట్ నంబర్లు తప్పు ఇవ్వడంలాంటి వాటివల్ల ఎకరం వరకు భూమి ఉన్న కొంతమందికి ఇప్పటివరకు నిధులు జమకాలేదు. కాగా ఇటీవల వ్యవసాయ శాఖ అధికారులు సంబంధిత రైతుల నుంచి సరైన వివరాలను సేకరించారు. ఇప్పుడు ఈ రైతుల ఖాతాల్లో కూడా >>2

# భద్రాచలంలో కూలిపడిన ఐదంతస్తుల భవనం



నిర్మాణంలో ఉన్న భవనం



కూలిన భవనం

### ఆరుగురు కార్మికులు గల్లంతు!

### మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు


### శిథిలాలను తొలగిస్తున్న 'రెస్క్యూ' టీం

### నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం

**భద్రాచలం, మార్చి 26, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగేందుకు ముస్తాబవుతున్న వేళ రాష్ట్ర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడేలా పెనువిషాదం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... బుధవారం దేవస్థానానికి కూతవేటు దూరంలో గల సూపర్ బజార్ వద్ద గల నెహ్రూ ప్రెస్ రోడ్డులో శ్రీవిజయకనకదుర్గా భవాని దేవస్థానం-భద్రాద్రి భవాని, శ్రీశ్రీపతి నేషనల్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపతి శ్రీనివాస్ అనే వ్యక్తి తన భార్య అయిన శ్రీనివాసం శ్రీరామ స్వాతి పేరు మీద నిర్మిస్తున్న 5 అంతస్తుల భవనం ఒక్కసారిగా కూలింది. భవనం నిర్మాణంలో సుమారు ఆరుగురు వర్కర్‌లు పనిచేస్తున్నట్లు, భవనం కూలీన అనంతరం ఆరగంట వరకు వారి ఆర్తనాదాలు వినపడినట్లు చుట్టుపక్కల >>2



# సభను ఊపేసిన 'పర్సంటేజ్'



### • కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల ఆరోపణలు, ప్రత్యారోపణలు • కెటిఆర్ చేసిన '30% పర్సెంట్' ఆరోపణపై భట్టి ఆగ్రహం • కెటిఆర్ ఒళ్లు దగ్గరపెట్టుకోవాలంటూ హెచ్చరిక • బిఆర్ఎస్ సభ్యుల వాకౌట్

**హైదరాబాద్,మార్చి 26,ప్రభాతవార్త:** బడ్జెట్ పద్దుల చర్చసందర్భంగా బుధవారం కాంగ్రెస్ బిఆర్ఎస్ మధ్య జగడంతో శాసనసభలో 18నిమిషాల పాటుగందరగోళం నెలకొంది. ఒకవైపు బిఆర్ఎ కాంగ్రెస్ సభ్యుల పోటాపోటి నినాదాల మధ్య సభస్తంభించిపోయింది. డిప్యూటి ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క 'ఒళ్ళు--దగ్గపెట్టుకోవాలని' కెటిఆర్‌ను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని నిరసన వ్యక్తంచేస్తూ బిఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేసి సభ నుంచి నిష్క్రమించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి సివిల్ సర్వీస్ కోచింగ్‌కు 4కోట్ల నిధులు ఇచ్చి 49కోట్లతో ఆ పథకంపై ప్రచారం చేసుకొన్నారనే ఆరోపణలను ఆర్థిక మంత్రి భట్టివిక్రమార్క అడ్డుకోవడంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 30శాతం కమీషన్లు తీసుకొంటున్నారని కాంగ్రెస్ నేతలే చర్చించుకుంటున్నారని ఆరోపణలు చేశారు.దీనితో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఈ వాఖ్యలు రికార్డుల నుంచి తొలగించాలని కెటిఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్యానల్ స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి వాటిని రికార్డుల నుంచి తొలగించడంతో బిఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. కెటిఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు, భట్టి వ్యాఖ్యలపై బిఆర్ఎస్ సభ్యుల అభ్యంతరం తెలుపుతూ నినాదాలు చేశారు.మంత్రుల లాగే మేము కూడా రెచ్చగొట్టాలంటే ఆ పని చేయవచ్చుని కెటిఆర్ ప్యానల్‌స్పీకర్ నుద్దేశించి అన్నారు. కెటిఆర్ గౌరవంగా మాట్లాడుతాడని నేను ఊహించా కెటిఆర్ ఆరోపణలు నిరూపించాలి లేదా క్షమాపణ చెప్పాలి అంటూ భట్టి విక్రమార్క వ్యాఖ్యనించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్య సభలో వాతావరణం వేడిక్కింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ "అధ్యక్షా మేం పేద,అణగారిన ప్రజల హక్కుల పరిరక్షణ సంక్షేమం >>2

# మా గొంతు నొక్కేస్తున్నారు..



### స్పీకర్ సభ నిర్వహించే తీరు ఇదేనా?

### రాహుల్ గాంధీ తీవ్ర అభ్యంతరం

**న్యూఢిల్లీ, మార్చి 26:** పార్లమెంటు సమావేశాల్లో స్పీకర్ అనుసరిస్తున్న తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఇండియా కూటమి నాయకుడు రాహుల్ గాంధీ తప్పుపట్టారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గాలేదని ఇది అప్రజాస్వామికమని వ్యాఖ్యానించారు. సభలో ఏంజరుగుతున్నదో తనకు అర్థం కావడంలేదని, ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడంలేదని ఆరోపించారు. బుధవారం సరైన కారణం లేకుండానే స్పీకర్ సభను వాయిదావేశారని విమర్శించారు. తాను మాట్లాడేందుకు ఎప్పుడు లేచి నిలబడినా స్పీకర్ మాట్లాడనివ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. కనీసం మాట్లాడనివ్వకపోతే తమ వాయిస్ ఎలా వినిపించాలని ఆయన ప్రశ్నించారు. తనను ఒక్కముక్కకూడా మాట్లాడనివ్వలేదని ఆరోపించారు. గడచిన ఏడెనిమిది రోజులుగా స్పీకర్ తనవిషయంలోనే ఇదేవిధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో కుంభమేళాపై ప్రధాని మాట్లాడినపుడు తానుసైతం మాట్లాడేందుకు ప్రయత్నించానని, అప్పుడు కూడా స్పీకర్ తనకు అనుమతి ఇవ్వలేదని రాహుల్ ఆరోపించారు. స్పీకర్ ఉద్దేశ్యం ఏమిటో తనకు అర్థం కావడంలేదన్నారు. ప్రతిపక్షనేత రూల్ 349కి అనుగుణంగా నడుచుకుంటారని భావిస్తున్నామంటూ స్పీకర్‌సభను వాయిదావేయడాన్ని రాహుల్‌గాంధీ అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఆ 349వ నిబంధనకు విరుద్ధంగా తాను ఏంచేసానో చెప్పాలని నిలదీసారు. ప్రధానిమోడీ కుంభమేళాపై ప్రసంగిస్తున్న తరుణంలో తొక్కిసలాటలో మరణించినవారి గురించి ప్రస్తావించాలని ప్రతిపక్ష ఎంపిలు నిరసన వ్యక్తంచేసారని, కానీ ప్రధాని కనీసం సంతాపం కూడా తెలియజేయలేదని రాహుల విమర్శించారు. పైగా స్పీకర్ రూల్ 372ని విధించారని, ఈరూల్‌ప్రకారం ప్రధానికానీ మంత్రిగాని మాట్లాడుతున్నపుడు ఇతర సభ్యులు ఎలాంటిప్రశ్నలువేయకూడదని రాహుల్‌గాంధీ వివరించారు.

# 'దుర్మార్గ చట్టంతో భూములు గల్లంతు'

**హైదరాబాద్,మార్చి 26,ప్రభాతవార్త:** ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలు మాకు అధికారం ఇచ్చారని మేం దానిస్థానంలో భూభారతి అమలు చేస్తామని డిప్యూటి ముఖ్యమంత్రి భటివిక్రమార్క అన్నారు. శాసనసభలో పదులపై బిఆర్ఎస్ఎస్ సభ్యులు పల్లారాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతున్నప్పుడు భట్టి పలుసార్లు తన అభ్యంతరాలు వ్యక్తంచేశారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూభారతిపై సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారని, జమాబంది గురించి బీఆర్ఎస్ సభ్యులు అవగాహన చేసుకోవాలి భట్టి విక్రమార్క వివరించారు.రెవెన్యూ రికార్డులు నాలుగు గోడల మధ్య సవరణ చేయకుండా రెవెన్యూసభలు పెట్టి చేపడుతామని ఆ సంవత్సరం ఎవరు విక్రయించారు ఎవరు కొనుగోలు చేశారు భూముల వివరాలు గ్రామసభలోనే చర్చించి వారిపేరు దఖలుచేస్తామని అన్నారు. ధరణలో రెవెన్యూ ఆఫీసర్ ఇష్టం వచ్చినట్లు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. దుర్మార్గమైన ధరణి గొప్పతనం వివరించడానికి పల్లారాజేశ్వర్‌రెడ్డి >>2



# పత్తి రైతుకు మోడీ అండ

### మద్దతు ధరకే సేకరణ - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 26 ప్రభాతవార్త:** తెలంగాణ రైతులకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అండగా నిలిచిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బహిరంగ మార్కెట్లో పత్తికి సరైనధరలు లభించనిసందర్భంలో (2024 - 25) కనీస మద్దతు ధరలకే పెద్దమొత్తంలో తెలంగాణలో పత్తిని సేకరించి మరోసారి రైతుల పక్షపాతిగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. తెలంగాణలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా 110 పత్తిసేకరణ కేంద్రాలను ఏర్పాటుచేసి 210 లక్షల క్వింటాళ్ల పత్తిని కేంద్ర ప్రభుత్వం సేకరించిందని, దీని ద్వారా 9 లక్షలకుపైగా తెలంగాణ పత్తిరైతులకు లాభం జరిగిందని, ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి మోడీ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే పత్తి ఉత్పత్తిలో 3వ స్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో 2014-15 పంట కాలం నుంచి 2024-25 పంట కాలం వరకు సిసిఐ ద్వారా రూ.58 వేల కోట్లకు పైగా విలువైన పత్తిని నరేంద్రమోడీ ప్రభుత్వం కనీస మద్దతు ధరకు సేకరించింది. తద్వారా లక్షలాదిమంది రైతులకు అండగా నిలిచింది. ఇందులో ఒక్క 2024-25 పంటకాలంలోనే ఈ నెల 17వ తేది వరకు రూ.15,556 కోట్ల విలువైన 210.19 లక్షల క్వింటాళ్ల పత్తిని సిసిసి సేకరించిందని కేంద్రమంత్రి తెలిపారు.

# వడగాడ్పులు ఎక్కువే..



### ఎండలు గరిష్ట స్థాయికి చేరుతాయంటున్న వాతావరణ శాఖ

**న్యూఢిల్లీ, మార్చి 26:** దేశంలో ఈ సంవత్సరం కూడా ఎండలు తీవ్రస్థాయిలో ఉంటాయని భారత వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా వాయవ్య భారత దేశంలో ఎండలు మండిపోతున్నాయని తెలిపింది, వాయవ్య భారత్‌లో ప్రతి ఏటా అత్యంత ఉష్ణోగ్రతలున్నరోజులు నమోదవుతాయని ఈ ఏడాది ఉష్ణోగ్రత తీవ్రత రోజులసంఖ్య రెట్టింపు అయ్యే ప్రమాదం లేకపోలేదని అంటే 10 నుంచి 12 హీట్‌వేవ్‌డేస్ నమోదు కావచ్చని ఐఎండి అంచనావేసింది. వడగాడ్పుల రోజులు ఎక్కువ నమోదవుతాయంటే సీజన్ మొత్తం వేడి వాతావరణం ఉంటుందని అర్థం కాదని ఆయా హీట్‌వేవ్‌డేస్‌లో మాత్రమే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండి శాస్త్రవేత్త సోమాసేన్‌రాయ్ చెప్పారు. గత ఏడాది దేశంలో 554 అత్యంత తీవ్రస్థాయి వేడి నమోదయిన రోజులున్నాయి. అదేవిధంగా ఈ వేసవిలో దేశంలోని పలు ప్రాంతాల్లోసాధారణం కంటే తక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు, సాధారణం కంటే ఎక్కువ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం కూడా ఉన్నదని ఐఎండి అంచనావేసింది. రాగల నాలుగైదు రోజుల్లో ఉత్తరభారత దేశంలో ఎండల తీవ్రత పెరగనున్నదని దేశ రాజధాని ఢిల్లీ దాని పరిసర రాష్ట్రాల్లో ఒకటినుంచి రెండు డిగ్రీలవరకూ ఉష్ణోగ్రతలు పెరుగుతాయని భారత వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది.

# తుమ్మిడిహట్టి వద్ద త్వరలో ప్రాజెక్టు

### మేడిగడ్డ పునాది డిపిఆర్‌కు భిన్నంగా నిర్మాణం

### 30 నుంచి లబ్దిదారులకు సన్నబియ్యం: మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్, మార్చి 26,ప్రభాతవార్త:** తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చెవెళ్ల ప్రాజెక్టు పనులు త్వరలో ప్రారంభిస్తామని నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. శాసనసభలో ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ పునాది నుంచే డిపిఆర్‌కు భిన్నంగా నిర్మించారని విజిలెన్స్ నివేదికలోని అంశాలను ఆయన వివరించారు. జడ్‌టైప్ షీట్‌పైల్‌కు బదులు సీకెంట్‌ఫైల్ వేశారని కాంట్రాక్టు సంస్థ నీటిపారుదలశాఖ ఇంజనీర్లు బాధ్యతను విజిలెన్స్ నివేదిక పేర్కొందని తెలిపారు. గత ప్రభుత్వం నీటి పారుదల ప్రాజెక్టులకు అప్పులను షార్ట్ టైం లోన్స్‌ఎక్కువ మొత్తం వడ్డీకి తీసుకు వచ్చాయి. లాంగ్ టర్మ్‌లోన్ తీసుకుంటే తక్కువ వడ్డీకి దొరికేవి కానీ మాకు వారసత్వంగా వచ్చిన అప్పులకు అసలు వడ్డీ 15 వేలకోట్లు చెలించాల్సి వస్తుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వానికి ఉత్తర, దక్షిణ తూర్పు,పశ్చిమ తెలంగాణ వంటి ఎలాంటి వివక్ష లేదని వివరించారు.తక్కువ నిధులతో త్వరగా పూర్తయ్యే ఆయకట్టుకు నీరందించే ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా చేపట్టామని ఆయన సభకు తెలిపారు. అలాంటి ప్రాజెక్టులు మీ దృష్టిలో ఉంటే చెపితే ప్రాజెక్టులనుకూడా అభివృద్ధిచేసి నీరందించేందుకు చర్యలు తీసుకుంటాము అని మంత్రి హామి ఇచ్చారు. దేవాదుల ప్రాజెక్టు గత పాలకులు నిరక్ష్యం చేశారని ఆవేదనచెందారు.మేము యుద్ధప్రాతిపదికన పనులు చేసి దేవాదుల మూడోదశ పూర్తి చేసాము. ఒకటి రెండు రోజుల్లో పంపింగ్ ప్రారంభిస్తాం. ఎస్.ఎల్.బి.సి టన్నెల్‌లో ప్రమాదం జరగడం అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని బాధపడ్డారు.ప్రపంచలోనే అత్యంత నిష్ణాతులైన సాంకేతిక నిపుణులతో రెస్క్యూ చేస్తున్నాము. అవకాశం ఉన్న అన్ని శాఖలను ఉపయోగిస్తున్నాం.ప్రమాదం జరిగిన వెంటనే మూడు గంటల్లో నేను అక్కడికి వెళ్లి సహాయక చర్యలపై సమీక్ష చేసాను.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు కూడా అక్కడ వచ్చి సమీక్ష చేశారు ఇప్పటికి రెండు మృతదేహాలు దొరికాయి. మిగతా చర్యలు కొనసాగుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిన విషయంలో విజిలెన్స్,ఎన్‌డిఎస్‌ఎ రిపోర్ట్ తొందరగా ఇవ్వాలని కోరాం. కాళేశ్వరం పనులలో డిజైన్, నిర్మాణం, నిర్వహణలలో లోపాలు, తేడాలున్నట్టు గుర్తించారు. డిపిఆర్‌లో ఉన్నదానికి, నిర్మాణానికి తేడాలుఉన్నాయి. ఎన్‌డిఎస్‌ఏ రిపోర్ట్ వచ్చాక, జ్యూడిషియల్ కమిషన్ గోష్ నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలకు ముందుకుపోతాము. పీపీఆర్ ప్రాజెక్ట్, కొమురం భీమ్, చనక, జగన్నాథం ప్రాజెక్టులపనులను వేగవంతం చేస్తామన్నారు.

వార్త

మిక్కిలి ధనంగానీ, గొప్ప విద్య కానీ, గొప్ప అధికారం కానీ పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-ప్లినీ

# బహిరంగ అవినీతినైనా పట్టించుకోండి!

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నిచట్టాలు చేస్తున్నా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నాఏదో ఒక రూపంలో అవినీతి పెరుగుతూనే ఉంది తప్ప తగ్గడం లేదు. అలాగే ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు చేపట్టే కొద్దీ అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసిపయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశంలో అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తిలేదని ఇటు ఆయా రాష్ట్ర పాలకులు, అటు కేంద్రపెద్దలు ప్రకటనలమీద ప్రకటనలుగుప్పిస్తున్నా అవన్నీ ఆచరణకు వచ్చేసరికి మాటలకే పరిమితమవుతున్నాయేమోననిపిస్తున్నది. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాలను బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు వ్యక్తిగత గుణగణాలు గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి, తాహతును బట్టి ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావలసిందే. అంతేకానీ ఇది ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువు చేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకున్నట్లు వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరుకలిసి ఖండిస్తారు. అందువల్ల ఈ అవినీతిని బయటపెట్టడానికి, అరికట్టడానికి కొంత శ్రమ చేయాల్సి వస్తుంది. అలాంటి అవినీతిని కూడా కొన్ని సందర్భాల్లో మన దర్యాప్తు సంస్థలు అహర్నిశలు కృషి చేసి వలపన్ని వ్యూహాత్మకంగా వెలికి తీయగలుగుతున్నారు. అయితే ఏమేరకు శిక్షలు వేస్తున్నారనేది మరొకప్రశ్న. ఇక మరొకరకం అవినీతి బాహాటంగా ప్రజలందరిముందు వికృతరూపం ధరించి నాట్యంచేస్తున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో పాలించిన నేతలు కొందరు ఇలాంటి బహిరంగ అవినీతిని పట్టించుకోకుండా అప్రతిష్టపాలైన సంగతి అందరికి తెలిసిందే. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తే ఆ తర్వాత ఏర్పడే పరిణామాలు పాలకులను చుట్టుముట్టక తప్పవు. ప్రజలకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న విభాగాల్లో జరుగుతున్న అవినీతి ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేస్తున్నది. మున్సిపల్, రెవెన్యూ, పోలీసు, విద్యుత్ తదితర శాఖల్లో బాహాటంగా జరుగుతున్న అవినీతి గురించి తెలియని వారుండరు. లక్షలాది రూపాయలు లంచాలు తీసుకుంటూ పట్టుబడుతూ ఆదాయానికి మించిన కోట్లాది రూపాయలు కూడబెట్టుకుంటున్న అధికశాతం అధికారులు ఈ విభాగాలకు చెందినవారే. ముఖ్యంగా ట్రాఫిక్ విభాగంలో కొందరు అధికారులధాటికి ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ఎగువమధ్యతరగతి వాహనదారులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఎవరెవరు ఎంతెంత మామూళ్లు తీసుకుంటున్నారో బహిరంగంగానే చర్చజరుగుతున్నది. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. కష్టపడకుండా వీలైనంత త్వరగా లక్ష్మీపుత్రులుకావాలనే దురాశఉన్నతస్థాయిలో కూడా పెరగడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యత కలిగిన ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం డబ్బు ఆశలోపడి మరేవిషయాలు పట్టించుకోవడం లేదు. గౌరవమర్యాదల గురించి ఆలోచించడంలేదు. డబ్బు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఇలాంటి ఆలోచనలే కొందరు అధికారులను మరికొందరు కిందిస్థాయిఉద్యోగులను అడ్డమైన గడ్డితినేందుకు ప్రోత్సహిస్తున్నది. ఫలితంగా సామాన్యుల కష్టాలు పెరిగిపోతున్నాయి. దిగజారిపోతున్న ఈ మానవతా విలువల పరిస్థితులపట్ల నిజాయితీపరులైన అధికారుల ఆవేదన మౌనరోదనగానే మిగిలిపోతున్నది. అవినీతిని అరికట్టేందుకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అవినీతి నిరోధకశాఖ అంటూ విభాగాలు పెంచుకుంటూపోతున్నారే తప్పఅక్కడ సమర్థులు, అంకితభావం కలిగిన అధికారులను నియమించడంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. ప్రభుత్వంచేపట్టే సంక్షేమ కార్యక్రమాల్లో జరుగుతున్న అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈపథకం ప్రవేశపెట్టినా అవినీతిపరులకు కల్పతరువుగా మారిపోతున్నది. ఏదోరూపంలో హస్తలాఘవం ప్రదర్శించి కమిషన్‌లు అందుకుంటున్నారు. ఈ పథకం ఆ పథకం అనికాదు. చివరకు దళితులకు అందిస్తున్న పథకాల్లో కూడా వాటాలు పెట్టుకుంటున్నారు. దళారుల పాత్ర పెరిగేకొద్దీ అవినీతి విజృంభించిపోతున్నది. రాజకీయ అండ ఉంటే ఎంతటి అవినీతికిపాల్పడినా తమకు ఇబ్బందులు ఉండవనే ధైర్యం ఈలంచగొండి అధికారుల్లో రానురాను పెరిగిపోతున్నది. తెలుగు రాష్ట్రాలు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పుకున్నా ప్రస్తుతం ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నది. ఉద్యోగులకు నెలజీతాలు సకాలంలో చెల్లించేందుకు ఇబ్బందిపడాల్సి వస్తున్నది. ఇప్పటికే లక్షలాది కోట్లు అప్పు చేశారు. ఇంకా చేస్తున్నారు. వడ్డీరూపంలో యేటా వేలాది కోట్లరూపాయలు చెల్లిస్తున్నారు. ఇలా వడ్డీకి అప్పులు తెచ్చుకుంటూ ఆ నిధులను అవినీతిపరుల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. తెచ్చిన, తెస్తున్న కోట్లాదిరూపాయలు వడ్డీతో సహా ప్రతి పైసా ప్రజలే చెల్లించాలనే వాస్తవాన్ని పాలకులు విస్మరించకూడదు. అంతేకాదు అవినీతిని అదుపు చేయకుండా ఎన్ని అప్పులు చేసినా పన్నులరూపేణా ప్రజల నుండి ముక్కుపిండి ఎన్నివేల కోట్ల రూపాయలు వసూలు చేసినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.



స్వామి వివేకానంద

వాగ్దానం చేయడానికి వెనుకాడే వ్యక్తి, చేసిన వాగ్దానాన్ని తప్పక నిలబెట్టుకుంటాడు.



డబ్ల్యు ఎమర్సన్

# ప్రజావాక్కు



## బెట్టింగ్ మాఫియాను పూర్తిగా అరికట్టాలి

గతంలో పట్టణాల్లో మాత్రమే అక్కడక్కడా కనిపించే ఈ బెట్టింగ్ మార్కెట్ నేడు పల్లెటూర్లో కూడా విస్తరిస్తుంది. ప్రస్తుతం చాలా మంది సంపాదనలో 50 శాతానికి పైగా బెట్టింగ్ పైనే పెడుతున్నారు. దీంతో అమాయక ప్రజలు బెట్టింగ్ మాఫియా ఉచ్చులో చిక్కుకుని తమ దగ్గర ఉన్న డబ్బుని ఈబెట్టింగ్ రూపంలో డబ్బు పోవడంతో తర్వాత తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. బెట్టింగ్ రాయుళ్లు బెస్ట్ టైమ్‌గా భావించే ఈ ఐపీఎల్‌లో కోట్ల రూపాయల బెట్టింగ్ జరిగే అవకాశాలు ఉండవచ్చని దిన పత్రికల్లో వార్తలువస్తున్నాయి కాబట్టిబెట్టింగ్ మాఫియాలను గుర్తించి వాటిని నిర్వహించే వారిపైన కఠిన చర్యలు వెంటనే ప్రతీ రాష్ట్రంలో ఆయా పోలీసు శాఖ తీసుకుంటే ఈ బెట్టింగ్ మాఫియాను పూర్తిగా అరికట్టవచ్చు.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## సామరస్యంతో మెలగాలి

రెండు యుద్ధాల మధ్య ఉండే విరామం మాత్రమే శాంతి అని అప్పుడెప్పుడో ఓ సీనియర్ మిలటరీ ఆఫీసర్ చక్కగా సెలవిచ్చాడు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, రష్యా ఉక్రెయిన్‌ల మధ్య సయోధ్య కుదుర్చడానికి పుతిన్ జెలెన్‌స్కీలతో మంతనాలు చేస్తూండగా ఈ రెండు దేశాల మధ్య యుద్ధం మాత్రం ఆగట్లేదు. అలాగే ఇజ్రాయిల్ గాజా మీద బాంబుల వర్షాన్నికురిపిస్తూనే ఉంది. వేల మంది అమాయక ప్రాణాలుఈ మారణహోమంలోఆహుతి అయిపోతున్నాయి. ఈ యుద్ధాలవలన అనేక రంగాలలో పెంచుకున్న దేశాభివృద్ధి సర్వనాశనం అయిపోతున్నది. భూగోళం లోని అన్ని దేశాలను ఏలుతున్నవారు సామరస్యంతో, పరస్పర చర్చలతో పరిస్థితులను చక్కదిద్దుకోకపోతే ఇన్నాళ్ళ సంస్కృతి, సంప్రదాయం, మానవత్వం మంట గలిసి పోయినట్టే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఆన్‌లైన్ షాపింగ్ జాగ్రత్త

ఇప్పుడు అంతా ఆన్లైనే. నిత్యావసరాల నుండి భోజనం, టిఫిన్‌అన్ని ఆన్లైన్‌లో ఆర్డర్‌కు ప్రజలు అలవాటుపడ్డారు. కొందరు సైబర్ నేరగాళ్లు కస్టమర్స్‌కి ఫోన్ చేసి, లేదా మెయిల్ ద్వారా మీరు కొనుగోలు చేసిన వస్తువులపైనా భారీ డిస్కౌంట్ పొందారని, అందుకు మేము పంపే లింక్ క్లిక్ చేయమని ఎరవేస్తారు. ఎవరూ క్లిక్ చేయకూడదు.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

## సమస్యకు పరిష్కారం ఎప్పుడు?

ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య ఘర్షణలు దశాబ్దాలుగా కొనసాగుతున్నాయి. అయితే ఇటీవల గాజాలో చోటుచేసుకున్న వైమానిక దాడులు మరోసారి ప్రపంచ దృష్టిని ఆకర్షించాయి. గత 24 గంటల్లో 62మంది పౌరులు మరణించారని గాజా అధికారులు వెల్లడించారు. వీరిలో చిన్నారులు కూడాఉన్నారని తెలుస్తోంది. దక్షిణగాజాలోనిఖాన్ యూనిస్‌వద్ద ఉన్న పునరావాస కేంద్రంపై జరిగినదాడిలో పెద్దసంఖ్యలో శరణార్థులుప్రాణాలు కోల్పోయారు. ఈఘటన అంతర్జాతీయ సమాజాన్ని కదిలించేలా ఉంది. 2007లో హమాస్ గాజాపాలనను చేపట్టినప్పటి నుంచి ఇజ్రాయిల్ కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నది. గాజాలో నివసించే ప్రజలు విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు వంటి ప్రాథమిక సౌకర్యాలకు కూడానోచుకోలేని పరిస్థితినెలకొంది. ఇది మానవీయ సంక్షోభానికి దారితీసాయి. ఇజ్రాయిల్, హమాస్ మధ్య ఘర్షణ ప్రతి కొన్నిసంవత్సరాలకు ఒకసారి ఉధృతమవుతుంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## నిరసన ప్రాథమిక హక్కు

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలపకుండా జీవో జారీ చేయడంవిచారకరం. నిరసనతెలపడం పౌరుల ప్రాథమిక హక్కు. అది స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు ప్రతీక అని పాలకులు మరిచారు. గతప్రభుత్వం అనుసరించిన ఒత్తిడిపూర్వక విధానాల మూలంగానే ఇప్పటి ప్రభుత్వాన్ని ప్రజలు విద్యార్థులు ఎన్నుకున్నారని గత ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజాస్వామ్య పునరుద్ధరణ లక్ష్యంగా ప్రభుత్వం ఎడో హామీని ఇచ్చింది అని ప్రభుత్వం మరిచినట్టుంది. రెండు దశలుగాసాగినమలి దశపోరాటంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సజీవ సాక్షి అని ప్రభుత్వం మరిచిపోయింది.

-భారత అవినాష్, జనగామ

## గోతులమయంగా మారిన రేగొండ రోడ్డు

హన్మకొండ జిల్లా పరకాలనుండి రేగొండకి వెళ్లే రహదారి గోతుల మయంగా మారి నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ వున్నారు. ముఖ్యంగా చెన్నాపూర్‌నుండి భారీ గోతులు వున్నాయి. రాత్రి వేళ అనేక వాహనాలు చీకటిలో రోడ్డు ఏర్పడక ఎగిరి పల్టీలు కొట్టిన సందర్భాలున్నాయి. ఈ రహదారి గుండా నిత్యం వివిధ ప్రాంతాలకు వాహనాలు ప్రయాణిస్తాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డును మరమ్మత్తు చేయాలి.

-ఎం. నాగరాజు, మంథని

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్


(e-mail: editpage@vaartha.com)

# ఉచితాలు వద్దు, స్వయం సమృద్ధే మేలు

**రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచి తాలను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి అవసరమైతే పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయడానికి, జరిమానాలు విధించడానికి, మోడల్ ప్రవర్తనా నియమావళిని, ఉచితాలపై కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు ధిక్కార చర్య తీసుకోవడానికి సంఘానికి మరిన్ని విశేష అధికారాలు కల్పించాలి. ఉచిత సంస్కృతి వలన ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో లబ్ధిపొందే అవకాశం ఉండడంతో పార్లమెంటులో దీనిపై చర్చకు అవకాశం లేదు. కనుక న్యాయవ్యవస్థ జోక్యం అవసరం. ఉచితాల కారణంగా ఆర్థిక వ్యవస్థ ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావాన్ని పరిశీలించి వాటిని నియంత్రించేందుకు నీతిఆయోగ్, ఆర్థిక కమిషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర వాటాదారులు సభ్యులుగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది.**

యేచన్ చంద్రశేఖర్

ఉచితాలు, సంక్షేమ పథకాల మధ్య వ్యత్యాసాన్ని నిర్దిష్టంగా నిర్వచించడం అంత సులభం కాదు. కానీ లబ్ధిదారులు, సమాజంపై వాట దీర్ఘకాలిక ప్రభావం ఆధారంగా వాటి ని వర్గీకరించవచ్చు. సంక్షేమపథకాలు ప్రజలు, సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగిస్తే మరోవైపు ఉచితాలు లబ్ధిదారులలో సహజంగా శ్రమించే తత్వాన్ని తగ్గించి వారిని సోమరిపో తులుగాను పరాన్నజీవులుగాను మార్చే ప్రమాదం ఉంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ 2022 నాటి తన నివేదికలో 'ఉచితాలు అంటే ఉచితంగా అందించ బడే ప్రజా సంక్షేమ చర్యలు' అని నిర్వచించింది. ఉచితాలు తంచుగా స్వల్పకాలిక ఉపశమనంపై దృష్టిసారిస్తాయి. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఓటర్లకు ఎరగావేసే ఉచితాలు స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించే బదులు ప్రజలను తప్పుదోవ పట్టించి దేశ, రాష్ట్రాభివృద్ధికి శరాఘాతాలుగా మారతాయి. సంక్షేమ పథకాలు అనేవి ప్రజలజీవన ప్రమాణాలు మెరుగుపరచి, వనరుల లభ్యతను విరివిగా అందుబాటులోకి తీసుకువచ్చి వాటిని విచక్షణాత్మకంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలను ఉద్ధరించడానికి ఉద్దేశించిన సమగ్ర కార్యక్రమాలు. ఉచితాలు వినియోగదారులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా ఇవ్వబడే వస్తువులు, సేవలు. కాగా సంక్షేమ పథకాలు నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఎంపిక చేయబడిన పౌరులకు ప్రయోజనం చేకూర్చి, వారి జీవన ప్రమాణాలను పెంచి, వనరులను పొందే అవకాశాన్ని మెరుగుపరిచేందుకు ఉద్దేశించిన ప్రణాళికలు. ఉచితాలు సాధారణంగా స్వల్పకాలంలో సమాజంలో ఆర్థిక స్థాయి ఆధారంగా ఒక వర్గానికి చెందిన ప్రజలకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో రూపొందించబడతాయి. అవి తరచుగా ఓటర్లను ఆకర్షించడానికి లేదా ప్రజాకర్షక వాగ్దానాలతో వారికి లంచంఇవ్వడానికి ఒక మార్గంగా పరిగణించబడతాయి. ఇందుకు ఉదాహరణగా ఉచిత ల్యాప్ టాప్‌లు, టీవీలు, సైకిళ్లు, స్కూటీలు, తులం బంగారం, ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు, ఉచిత రవాణా సదు పాయం, మొదలైన వాటిని పేర్కొనవచ్చు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రెండు పర్యాయాలు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ ఎలాగైనా అధికార పీఠం దక్కించుకునేందుకు ఆరు గ్యారంటీల" పేరుతో పథక రచన చేసి ఓటర్ల నమ్మకం చూరగొని అధికారంలోకి వచ్చింది. ఇటీవల ఇండియా టుడే వారి కాంక్లేవ్ 2025లో భాగంగా జర్నలిస్ట్ రాజదీప్ సర్దేశాయ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌ను మీరు ఒక గొప్ప భవిష్యత్ నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు భారీగా పెట్టుబడులు నిధులు అవసరమవుతాయి. 2024లో ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులు, రైతు కూలీలను ఆదుకుంటామని, ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు." ఇప్పటికే రాష్ట్రం ఒక పక్క రూ. 3.75లక్షల కోట్ల ఋణభారంతో సతమతమవుతుండగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎలా చేపడతారు అని అడిగారు. రాజదీప్ ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ ఋణభారం రూ.3.75 లక్షల కోట్లుకాదని రు.7లక్షల కోట్లు అని, ప్రతి నెల రాష్ట్ర ఆదాయం రూ.18500 కోట్లు కాగా అందులో రూ.6500 కోట్లు జీతభత్యాలు, పింఛన్లకు రూ. 6500 కోట్లు ఋణాలపై కిస్తు వడ్డీ కింద చెల్లిస్తుండడంతో, సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలకు రూ.5500 కోట్లు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే మరి ఆరు గ్యారంటీలు ఏ విధంగా అమలుపరుస్తారని అడగ్గా, ముఖ్యమంత్రి పదవి చేపట్టేవరకు తాను కూడా రాష్ట్ర ఋణభారం కేవలం రు.3.75 లక్షల కోట్లు మాత్రమే అనుకున్నానని, ఆరు గ్యారంటీల అమలుకు మార్కెట్ నుండి ఋణాలు సేకరిస్తామని అన్నారు. మరి ఆయన పేర్కొన్నట్లు ఇప్పటికే



ఉన్న ఋణభారంతోపాటు ఇప్పుడు చేయబోయే కొత్తఋణాల భారం రాష్ట్ర ప్రజలపై కాక ఎవరిపై పడుతుంది. దురదృష్టవశాత్తూ ఉచితాలకు అలవాటుపడిన (అలవాటుచేయబడిన) సామాన్య ప్రజలకు ఈ విషయాలు ఏవీకూడా అర్థం కావు. ఉచితాలు ప్రజల పట్ల ప్రభుత్వం ప్రతిస్పందన జవాబుదారీతనాన్ని ప్రదర్శిస్తాయి. కనుక అవి వారిలో విశ్వాసం సంతృప్తిని పెంచి ప్రజాస్వామ్య పటిష్టతకు దోహదమవుతాయి. సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లు, నగదు బదిలీలు వంటి ఉచితాలు ఉత్తరప్రదేశ్, తమిళనాడులలో ఓటర్లసంఖ్య, రాజకీయ అవగాహన ప్రభుత్వ పనితీరుపట్ల సంతృప్తిపై సానుకూల ప్రభావాన్ని చూపాయి. ఉచితాలు ప్రత్యేకించి తక్కువ అభివృద్ధి చెందిన ప్రాంతాలలో శ్రామికశక్తి ఉత్పాదక సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధిని ప్రేరేపించగలవు. బీహార్, పశ్చిమ బెంగాల్‌లోని పాఠశాల విద్యార్థులకు సైకిళ్ల పంపకంతో వారి నమోదు పెరిగిందని, డ్రాపౌట్ రేట్లు తగ్గాయని, అభ్యాస ఫలితాలు మెరుగయ్యాయని నీతి ఆయోగ్ నివేదిక పేర్కొంది. విద్యార్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, వయోజనులకు ఆరోగ్య బీమా వంటి ఉచితాలు పేదలు దుర్బల వర్గాల అక్షరాస్యత, ఆరోగ్యం జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ కింద అందించే ఆహార సబ్సిడీల ద్వారా 2011-12లో భారతదేశంలో పేదరిక నిష్పత్తి 7శాతం తగ్గిందని ప్రపంచ బ్యాంకు అధ్యయనం వెల్లడించింది. రాష్ట్రీయ స్వాస్థ్య బీమా యోజన (ఆర్ఎస్బివై) వంటి ఉచితాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ సర్వే వెల్లడించింది. సంపద వనరులను మరింత సమానంగా పునఃపంపిణీచేయడం ద్వారా ఆదాయ అసమానతలు పేదరికాన్ని తగ్గించవచ్చు. ఋణమాఫీలు రైతుల ఋణభారాన్ని తగ్గించడంతో పాటు వారి ఋణ అర్హతను మెరుగుపరిచాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక విశ్లేషించింది. ఉచితాలపై ఆధారపడడం వలన లబ్ధిదారులలో కష్టించేతత్తం లోపించి వారు శాశ్వతంగా పరాన్నజీవులుగా మారే ప్రమాదముంది. స్వయంసమృద్ధి కోసం కృషి చేయడం అటుంచి వారు భవిష్యత్తులో మరిన్ని ఉచితాలను ఆశించవచ్చు. ఉచితాలకు అలవాటు పడిన వారు సంపాదనపట్ల నిర్లిప్తత ప్రదర్శించడంతో పన్నుల రూపేణా సంక్రమించే ఆదాయం క్షీణించడంతో పాటు అధిక ఆదాయం సంపాదించే వారు సైతం ఇతరుల కోసం తాము కష్టించి పనిచేసి ప్రభుత్వాలకు ఎందుకు పన్నులు చెల్లించాలి అని నిరుత్సాహపడనూవచ్చు. ఉచితాల పుణ్యమాని ఉభయ తెలుగు రాష్ట్రాలలో వృత్తి పనివారి కొరత తీవ్రంగా ఏర్పడుతోంది. ఉచితాలకు అలవాటు పడి తెలుగు రాష్ట్రాల వృత్తి పనివారు క్రమేణా తమ వృత్తులకు దూరమవుతుండడంతో వ్యవసాయ కూలీలతో సహా భవన నిర్మాణ కార్మికులు, ప్లంబర్స్, వడ్రంగులు, ఎలెక్ట్రిషియన్స్, టైల్స్, గ్రానైట్, ఇంటీరియర్ డిజైనింగ్, హోటల్స్, ఆసుపత్రులు, ఇలా ప్రతి రంగంలో ఎక్కడచూసినా మనకు ఇతర రాష్ట్రాల పనివారు దర్శనమిస్తున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రెండు తెలుగు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల పనివారిపై పూర్తిగా ఆధారపడాల్సి రావడమే కాకుండా వారి డిమాండ్లకు తలొగ్గి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి వారిసేవలు పొందాల్సి వస్తుంది. పన్ను చెల్లింపుదారుల సొమ్మును ఉచిత పథకాలకు మళ్ళించే ముందు ఆర్థిక కోణాన్ని పరిగణనలోకి తీసుకుని వారిలో వ్యతిరేకత ప్రబలకుండా సంక్షేమం, ఉచితాల మధ్య ఒక స్పష్టమైన విభజన రేఖను గీయాలి. నిర్దిష్ట లక్ష్య సాధన కోసం అందించే సబ్సిడీలు సమర్థనీయమే. రాజకీయ పార్టీలు ఉచితాల కోసం తాము అనుసరించబోయే స్పష్టమైన ఆర్థిక ప్రణాళికలను వాటిని ప్రకటించే ముందే ఓటర్లకు, ఎన్నికల సంఘానికి వెల్లడించాలి. రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచితాలను నియంత్రించడానికి, పర్యవేక్షించడానికి అవసరమైతే పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దుచేయడానికి, జరిమానాలు విధించడానికి, మోడల్ ప్రవర్తనా నియమావళిని, ఉచితాలపై కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినప్పుడు ధిక్కార చర్య తీసుకోవడానికి సంఘానికి మరిన్ని విశేష అధికారాలు కల్పించాలి. ఉచిత సంస్కృతి వలన ప్రతి రాజకీయ పార్టీ ప్రత్యక్షంగానో లేదా పరోక్షంగానో లబ్ధిపొందే అవకాశం ఉండడంతో పార్లమెంటులో దీనిపై చర్చకు అవకాశం లేదు. కనుక న్యాయ వ్యవస్థ జోక్యం అవసరం. ఉచితాల కారణంగా ఆర్థిక వ్యవస్థ ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావాన్ని పరిశీలించి వాటిని నియంత్రించేందుకు నీతి ఆయోగ్, ఆర్థిక కమిషన్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇతర వాటాదారులు సభ్యులుగా నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. •

# భారత్, చైనా బంధం సాధ్యమేనా?

కనుమ ఎల్లారెడ్డి

అగ్రరాజ్యం పోకడలు నచ్చని చైనా భారత్‌తో చేయి కలపటం, ఇరు దేశాలు కలిస్తే ప్రపంచంలో ఏ శక్తి మమ్మును అడ్డుకోలేదని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ పేర్కొనడం ముదవహం. రెండు దేశాలు ప్రస్తుత పరిస్థితులలో చేతులు కలపటం ఎంతో అవసరమని చైనాగ్రహించింది. అందుకే భారత్‌ను దగ్గరకు చేర్చుకుంటుందని భోగట్టా. తమ మధ్య కొన్ని ఉద్రిక్తతలున్నా అవి చర్చలద్వారా పరిష్కరించుకుంటామని చైనా పేర్కొంది. నియంతృత్వ పోకడలను ఏ మాత్రం సహించమని, దేశాల మధ్య చక్కని సమన్వయం కోరుతున్నామని, దౌర్జన్య రాజకీయాలను ఏ మాత్రంసహించమని పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి పేర్కొన్నారు. చైనా వార్షిక పార్లమెంట్ సమావేశాలలో వాంగ్ ఈ భారత్‌తో చేయి కలిపిసుస్థిర అభివృద్ధికి తోడ్పాటు నిస్తామని పేర్కొన్నారు. సుస్థిర అభివృద్ధే భారత్, చైనాల లక్ష్యమని చెప్పారు. అయితే భారత్ ఎంత వరకు ఈ విషయంలో సహకరిస్తుందో చెప్పటం కష్టం. ఎందుకంటే చైనా అవకాశ రాజకీయాలు చేస్తుంది. భారత్‌ను ఊరిస్తుంది అని తెలుసు. గతంలో చైనా, భారత్‌పట్ల అనుసరించిన విధానాలే ఇందుకు నిదర్శనం. పంచశీల ఒప్పందానికి తూట్లు పొడిచి చైనా దాడి చేయటం భారత్‌ను కలవర పరచింది. ఇప్పుడు చైనా అమెరికాను అడ్డుకోవటానికి దక్షిణ ఆసియాలో భారత్‌తో కలసి పనిచేయటానికి, అమెరికా ఆధిపత్యాన్ని నిరోధించటానికి భారత్‌ను మంచి చేసుకుంటుందని నిపుణుల అభిప్రాయం. అయితే చైనా మాత్రం భారత్ సహకారం అవసరమని డ్రాగన్, ఏనుగు రెండుకలిస్తే అమెరికాను అడ్డుకోవచ్చని భారత్‌ను పొగడుతోందని, చైనాపట్ల భారత్ అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు. ఒకమాట ఇస్తే దానికి కట్టుబడి ఉండే మనస్తత్వం భారత్‌ది. చైనా అలా కాదు పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటుంది. ఆసియాలో చైనా తరువాత భారత్ బలమైన దేశమని చైనాకు తెలుసు. వాంగ్ మాట్లాడుతూ చైనా, భారత్ సంబంధాలలోకొన్ని వైరుధ్యాలు వున్నప్పటికి ఈ ఏడాది ఇరు దేశాల సంబంధాలు 75ఏళ్లు కావస్తున్నదని, మా మధ్యచర్చలు ఫలవంతం అవుతాయని వాంగ్ పేర్కొన్నారు. రెండు దేశాలు ప్రాచీన నాగరికతను కలిగివున్నాయని, ఈ నేపథ్యంలో సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుంటామని వాంగ్ పేర్కొనడం గమనార్హం. సుస్థిర అభివృద్ధికి భారత్‌తో కలసి పనిచేస్తామని చైనా వాస్తవికతకు అద్దంపట్టాలి. ఇటీవల అమెరికా వివిధ దేశాలపై విధించిన సుంకాలు ప్రయోజనకరం కాదని, దేశాల మధ్య ఈరకమైన ధోరణి అమెరికా నిరంకుశ విధానానికి నిదర్శనమని, ఏదేశ ప్రయోజనాలు ఆదేశానికి ఉంటాయని, అంతర్జాతీయ సహకారానికి కట్టుబడి ఉండాలి కాని సుంకాలు విధించటం చేటు తెస్తాయని వ్యాఖ్యనించారు. ఏమైతేనేం చైనా, భారత్‌తో సామరస్య పూర్వకంగా మెలగి, రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలని పరిష్కరించుకుని చైనా మాటమీద నిలబడి తన విశ్వసనీయతను చాటుకోవాలి. •

# ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న సెల్‌ఫోన్లు

డాక్టర్ మోటె చిరంజీవి

సెల్ ఫోన్ మన జీవితంలో ఒక భాగమైపోయింది. ఎంతలా అంటే లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకొనే వరకు మనతోనే ఉంటుంది. మళ్లీ పడుకున్న తర్వాత మన పక్కనే ఉంటుంది. క్షణానికి ఒక్కసారైనా బుల్లి సెల్‌ఫోన్‌ను చూడందే నిద్రపట్టదు. ఇది పెద్దవారి నుంచి చిన్న పిల్లల వరకు అందరికీ ఇదే రుగ్మతలా మారిపోయింది. మనకు తెలియకుండానే దానికి బానిస అవుతున్నాం. ఇది వ్యసనంగా మారి మనల్లే కాకుండా మన పిల్లలను సైతం నాశనం చేస్తోంది. మనం ఏంచేస్తామో మన పిల్లలు కూడా అదే రకంగా చేస్తారు. కాబట్టి మనం నిత్యం ఫోన్ చూస్తూ ఉంటే వారూ కూడా అదే పనిచేస్తున్నారు. అతిగా ఫోన్ వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటిచూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనాత్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువవాడితే అంత మంచిదని, 8ఏళ్లలోపు పిల్లలకు ఫోన్లుఇవ్వకపోవడం బెటర్ అని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. షాపింగ్ నుంచి బ్యాంకింగ్ సేవల వరకు అన్నీ మనం కూర్చున్నచోట నుంచే సెల్‌ఫోన్‌తోనే జరుగుతున్నాయి. వీటి వాడకంవల్ల పనులన్నీ ఈజీగా అయిపోయినట్టుగా అనిపించినా మీకు తెలియకుండానే మీరు సోమరులుగా మారిపోతారు. అలాగే సెల్‌ఫోన్లకు బానిసలు అవుతారు. కరోనా కంటే ముందు పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇచ్చేవారేకాదు. కానీ కరోనా సమయంలో ఆన్లైన్ క్లాసుల వల్లస్కూల్, కాలేజీ పిల్లలు మొబైల్ ఫోన్లకు బాగా అలవాటుపడ్డారు. నేటి సాంకేతిక యుగంలో చిన్న పిల్లల నుంచి ముదుసలి వరకూసెల్ వలయంలో చిక్కుకుపోయారు. ఫోన్ అందరినీ కట్టుబాని సలుగా మార్చుకుంది. ఉదయం నుంచి రాత్రి నిద్రపోయేవరకూ తనపై ఆధారపడేలా మలుచుకుంది. యువతీ యువకులు, విద్యార్థులైతే అరచేతిలో స్మార్ట్‌ఫోన్లను పెట్టుకొని పొద్దస్తమానం వాటితోనే కాలక్షేపం చేస్తున్నారు. గంటల కొద్దీ చాటింగ్‌చేస్తూ సమయాన్ని వృథా చేస్తున్నారు. సోషల్ మీడియాకు బానిసలైపోతున్నారు. ప్రత్యక్ష ఫ్రెండ్స్ కంటే ఆన్‌లైన్ మిత్రులేఎక్కువగా ఉంటున్నారు. అతిగా ఫోన్‌వాడడం, మాట్లాడడం వల్ల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కంటిచూపు మందగించడమే కాకుండా జ్ఞాపక శక్తి మందగిస్తున్నది. ఇక చిన్న పిల్లల్లో సృజనాత్మకత తగ్గిపోతున్నది. రోజులో ఫోన్ ఎంత తక్కువ వాడితే అంతమంచిదని వైద్యనిపుణులు సూచిస్తు చిన్నప్పుడు అన్నం తినకపోతే జోలపాటలు, ఉగ్గుపాటలు, పాడటం మానేసి సెల్‌ఫోన్‌లో వీడియోలు చూపిస్తూ ఇప్పటి ఆధునికతరం అమ్మలు తినిపిస్తున్నారు. ఎదుగుతున్న పిల్లల మీద స్మార్ట్‌ఫోన్లు చాలా ఎఫెక్ట్ చూపిస్తాయి. వాళ్లమనసులు, శరీరాలు, మొబైల్ ఫోన్స్, టాబ్స్ లాంటి గాడ్జెట్‌ల నుంచి వచ్చే రేడియేషన్‌వల్ల చాలాఎఫెక్ట్ అవుతాయి. వాళ్లకు హాని కలిగిస్తాయి. సెల్‌ఫోన్లతో పాటు ఇతర వైర్లెస్ పరికరాల



నుంచి వచ్చే మైక్రో వేవ్ రేడియేషన్ చాలాహానికరం. దీని ద్వారా పెద్దలకంటే పిల్లల్లో చాలా ఎక్కువగా ప్రభావం ఉంటుంది. సెల్‌ఫోన్ అలవాటు ఎంతలా ఉందంటే మూడు పూటల తినడానికి స్తోమత లేనివారు కూడా 90శాతం సెల్‌ఫోన్ వినియోగి స్తుండగా, వారిలో 60శాతం మంది స్మార్ట్‌ఫోన్‌ను వినియో గిస్తున్నారని స్వయంగా లెక్కలు చెపుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ వాడటం మొదలు పెట్టినప్పటి నుంచి కనిపించే స్నేహితులు కన్నా, ఆన్‌లైన్ మిత్రులు వందల సంఖ్యలో పుట్టుకొస్తున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్ ఫ్రెండ్స్ మరీ ఎక్కువ వుతున్నారు. అమ్మాయిలను టార్గెట్ చేసే అబ్బాయిలు, అబ్బాయిలను టార్గెట్ చేసే అమ్మాయిలు ఇందులోనే ఎక్కువే. మోసపోవడం, హత్యలు చేయడం, ఆత్మహత్యలకు దారితీ స్తుండటం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. సెల్ చూడకం టూ తండ్రి మందలించాడనో, తల్లిమందలించిందనో, అన్న మందలించిదనో ఉండడం మందలించడంతో క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అవసరానికి ఉపయోగిస్తే బాగుంటుంది కానీ అస్తమానం ఉపయోగిస్తే మాత్రం ఇబ్బందులు, నష్టాలకు గురికాకమానరు. సెల్‌ఫోన్ ఉంటే వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్, గూగుల్, యూట్యూబ్ అంటూ సోషల్ మీడియా ఛానల్స్ చూస్తాం. ఇప్పుడు ఆ సామాజిక మాధ్యమాలే మోసాలు, ఆర్థిక సమస్యల్లో కూరుకుపోనిస్తున్నాయి. యూత్‌ఆన్‌లైన్‌లో ఆటలు ఆడుతూ బ్యాంకు ఖాతాల్లోఉన్న డబ్బులను ఖాళీచేసి తల్లి దండ్రులకు క్షోభను కలిగిస్తున్నారు. విద్యావంతులైన వారు సైతం ఇలాంటి మోసాలబారిన తరుచూపడుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి సైబర్‌దాడులు అధికంఅయిపోయ్యాయి. గంజాయి, డ్రగ్స్, మద్యం ఇవే కాదు డిజిటల్ రూపంలోనూ వ్యసనం యువతను వెంటాడుతోంది. వారు మొబైల్ వదలడం లేదు. చిన్న పిల్లలు అయితే సెల్‌ఫోన్ ఇస్తేనేతింటాం, చెప్పింది చేస్తాం అంటూ మారంచేస్తున్నారు. పేరెంట్స్ కూడా వారిని బుజ్జగించే క్రమంలో పిల్లలచేతుల్లో సెల్‌ఫోన్ పెట్టేస్తున్నారు. దీంతో ఆడుతూ, పాడుతూ టైం గడపాల్సిన బాల్యం, స్మార్ట్ ఫోన్ చెరలో బందీఅవుతోంది. చాలా మంది చిన్నపిల్లలు ఏడుపు ఆపడానికి సెలఫోన్లను అలవాటు చేస్తారు. కానీ ఈసెల్‌ఫోన్ల నుంచి వెలువడే విద్యు దయస్కాంత వికిరణం పిల్లల ఆరోగ్యానికి చాలా డేంజర్ అని వైద్య అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లలకు ఫోన్లను ఇచ్చి అన్నం తినిపించే వారు కూడా చాలామందే ఉన్నారు. కానీ ఇలాంటి సమయంలో తల్లులుచాలా జాగ్రత్తగా ఉండాలి. సెల్‌ఫోన్ నుంచివెలువడే అతినీలలోహిత కిరణాలు మనుష లకు చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. సెల్‌ఫోన్ నుంచి వెలువడే యూవీకిరణాలు పిల్లల కళ్లను దెబ్బతీస్తాయి. దీనివల్ల నిద్రలేమి, మెదడు పనితీరు తగ్గడం, జ్ఞానం, కొన్ని సార్లు పిల్లల ప్రవర్తనను కూడా ప్రభావితం చేస్తుందని నిపు ణులు చెబుతున్నారు. సెల్‌ఫోన్‌ను ఎక్కువగా చూసే పిల్లల్లో మాట్లాడటంలో ఆలస్యం, మానసిక వైకల్యం, గందరగోళం, ఆలోచనా లోపం, శారీరక శ్రమ తగ్గడం వల్ల ఊబకాయం, ఎముకల ఆరోగ్యం దెబ్బతినడం వంటి సమస్యలు వస్తాయి. మనదేశంలో స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉన్నపిల్లల్లో దాదాపు 93శాతం మంది మొబైల్ గేమ్స్ ఆడడానికి ఇష్టపడుతున్నారు. వాళ్లలో చాలా మందికి అవుట్డోర్ గేమ్స్ ఆడటం ఇష్టం లేదని సౌరాష్ట్ర యూనివర్సిటీ చేసిన ఒక సర్వేతెలిపింది. దీనిప్రకారం 54శాతం మంది పిల్లలకు వాళ్ల తల్లులే ఫోన్‌వాడడం అల వాటు చేస్తున్నారని, ఇలా మొబైల్ అలవాటు చేసే వాళ్లు దాదాపు 30శాతంమంది మాత్రమే ఉద్యోగాలు చేసే వాళ్లు ఉన్నారు. మిగతా 70 శాతం మంది ఇంట్లోనే ఉంటున్నారని తెలిపింది. •

## నా వ్యాఖ్యలు అర్థం చేసుకోవడానికి కమ్యూనిస్టులకు 30 యేళ్లు పట్టింది!

### తెలంగాణ అసెంబ్లీలో కూనంనేని వ్యాఖ్యలపై ఎపి సిఎం చంద్రబాబు స్పందన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి 26:** ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలంగాణ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. గతంలో ఉమ్మడి ఏపీకి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు... ఏ ఇజం లేదు, టూరిజమే ప్రధానం అనేవారని కూనంనేని గుర్తు చేశారు. ఏ ఇజం లేదంటే అప్పుడు తమకు కోపం వచ్చేదని... కానీ, నిజంగా ఏ ఖర్చులేని ఇజం ఏదైనా ఉందంటే అది టూరిజమే అని ఆయన వ్యాఖ్యానించారు. కూనంనేని వ్యాఖ్యలపై చంద్రబాబు నవ్వుతూ స్పందించారు. ఏ ఇజం లేదంటే అప్పట్లో కమ్యూనిస్టులు తనపై విమర్శలు గుప్పించారని... ఇప్పుడు ఎలాంటి ఖర్చు లేని ఇజం టూరిజమేనని చెపుతు న్నారని అన్నారు. తన ఆలోచనలను, మాటలను అర్థం చేసుకోవడానికి వారికి 30 ఏళ్లు పట్టిందని నవ్వుతూ చెప్పారు. రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని... జిల్లా కలెక్టర్లు జిల్లాల వారీగా టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. టూరిజం ద్వారా స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరుతుందని చెప్పారు. ఎక్కువ ఖర్చు లేకుండా ఉపాధి కల్పించేది టూరిజమేనని అన్నారు.

## లంబాడా సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించండి

### సిఎం రేవంత్‌రెడ్డికి, ఖర్గే, రాహుల్‌కు ఎమ్మెల్యేల లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** లంబాడీ సామాజిక వర్గం నేతలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై జోరుగా చర్చ నడుస్తోంది. రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో ఇప్పటికే 12 మంది మంత్రులు ఉండగా, కొత్తగా మరో నలుగురికి లేదా ఆరుగురికి చోటు కల్పిస్తారని తెలుస్తోంది. దీని కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం రెండు రోజుల క్రితం రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో సమావేశం కూడా జరిపింది. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నేతల అభిప్రాయాలు సేకరించి, మంత్రివర్గంలోకి తీసుకోబోయే నేతల పేర్లు కూడా ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే లంబాడీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు బాలునాయక్, రామచంద్రనాయక్, మాలోత్ రాందాస్ సహా పలువురు నేతలు సిఎం రేవంత్‌రెడ్డిని కలిశారు.

మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి చోటు కల్పించాలని కోరుతూ రాసిన లేఖను సిఎంకు అందించారు. అలాగే రాష్ట్రంలో ఉన్న లంబాడీ సామాజిక వర్గం గత ఎన్నికల్లో పూర్తిగా కాంగ్రెస్‌కు అండగా నిలిచిందని ప్రస్తావించారు. 32 లక్షల జనాభా ఉన్న లంబాడీలకు మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ లంబాడీల అభివృద్ధికి సహకరిస్తుందని ఆశిస్తున్నామని వారు అన్నారు. మంత్రివర్గ విస్తరణలో లంబాడీలను స్థానం కల్పించాలని సిఎం రేవంత్‌రెడ్డితో పాటు ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీలకు కూడా లేఖ రాశామని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలిపారు.

## కేంద్ర మాజీమంత్రి బసన్నగౌడ యత్నాల్‌పై ఆరేళ్ల బహిష్కరణవేటు

**బెంగళూరు, మార్చి 26:** కర్ణాటక బిజెపి నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి బసన్నగౌడ పాటిల్‌యత్నాల్‌ను పార్టీనుంచి బిజెపి బహిష్కరించింది. పార్టీతోపాటు మాజీ సీఎం బిఎస్ యెడియూరప్పకు వ్యతిరేకంగా ఆయన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించింది. బిజెపినుంచి ఆరేళ్లపాటు బహిష్కరించింది. కర్ణాటకలోని విజయపుర ఎమ్మెల్యే అయిన బసనగౌడ పాటిల్‌యత్నాల్ గతంలో మాజీ సీఎం యెడియూరప్పకు సన్నిహితుడుగా పేరుపొందారు.



అయితే బసవరాజ్ బొమ్మై సీఎం అయిన తర్వాత యెడియూరప్ప ఆయన కుమారుడిని బహిరంగంగా విమర్శించారు. పార్టీ రాష్ట్రచీఫ్‌గా యెడియూరప్ప కుమారుడిని ఎన్నుకోవడంపై బాహాటంగా ఆరోపణలుచేసారు. అలాగే నటి రన్యారావు పరంగా కూడా ఆయనచేసిన వ్యాఖ్యలు బిజెపి హైకమాండ్‌కు ఆగ్రహం రప్పించాయి. ఈనెల 18న బసన్నగౌడకు పార్టీషోకాజ్‌నోటీసు జారీచేసింది. ఆయన స్పందనను పార్టీ సెంట్రల్ క్రమశిక్షణ కమిటీ పరిశీలించింది. పార్టీకి వ్యతిరేకంగామాట్లాడటం, పార్టీక వ్యతిరేకంగా ఆయన వ్యవహరించిన తీరుపై గుస్సా అయింది. ఆరేళ్లపాటు పార్టీనుంచి బహిష్కరించింది. పార్టీలో వేళ్లూనుకుంటున్న కుటుంబ రాజకీయాలు, వంశపారంపర్య రాజకీయాలతోపాటు అవినీతికి వ్యతిరేకంగా తాను మాట్లాడినందుకే తనకు బహిష్కరణ శిక్ష విదించారని ఆరోపించారు. సంసనకరణలను సమర్థించడం నిరంకుశ నాయకత్వాన్ని సవాల్‌చేయడం ఉత్తర కర్ణాటక అభివృద్ధిని కోరడం వంటి కారణాలవల్ల కొన్ని శక్తులు తనను లక్ష్యంగాచేసుకున్నాయని మండిపడ్డారు. బిజెపినుంచి తనను బహిష్కరించినా వీటిపై తన పోరాటాన్ని అడ్డుకోలేరని ఆయన పార్టీకి అల్టిమేటమ్ ఇచ్చారు.



## ఏప్రిల్ 2న ఢిల్లీలో 'బిసిల పోరు గర్జన'

### రిజర్వేషన్ల బిల్లు ఆమోదించే వరకు కేంద్రాన్ని వదిలేది లేదు

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకుని బిల్లు పాస్ చేయించాలి : జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లును యధావిధిగా ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించి చట్టం చేయాలని 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బాధ్యత రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యత తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి మాజీ ఎంపి.వి.హెచ్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు జాజుల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై బీసీలు ఒత్తిడి పెంచడానికి ఏప్రిల్ 2వ తేదీన వేలాది మందితో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరుగర్జన పేరుతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు అసెంబ్లీలో భేషరతుగా మద్దతు తెలిపిన బిజెపి పార్టీ నేడు మాట మార్చి మైనార్టీ రిజర్వేషన్ల సాకుతో బీసీ రిజర్వేషన్లను బిల్లును ఆమోదించకుండా అన్యాయం చేయాలని చూస్తుందని దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని బీసీ బిల్లు ఆమోదించే వరకు బిజెపి ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు.

## చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్ వెంకటరమణకు కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు అందజేత

### ఘనంగా సత్కరించిన ప్రభుత్వం

**చేవెళ్ల, మార్చి 26, ప్రభాతవార్త:** చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్ వెంకటరమణకు కేంద్ర సాహి త్య ఆకాడెమి అవార్డును అందజేశారు. వెంకటరమణను అరుదైన గౌరవంతో ప్రభుత్వం బుధవారం సత్కరించింది. ఉద్యోగం చేస్తూనే సామాజిక దృక్పథంతో చైతన్యం కలి గించాలని 2014లో తాను రచించిన ఆనందం అనే కథల పుస్తకానికి కేంద్ర సాహిత్య ఆకాడెమి అవార్డును అందుకున్నారు. ఈ కథల సంపుటిని షోలా పూర్‌కు చెందిన బుధారం రేణుక ఆనంద పేరున మరాఠీలోకి అనువాదం చేశారు. అలాగే ఇందులోని తొలి కథను షోలాపూర్ వర్సిటీలో బిఎ మొదటి సంవత్సరం విద్యార్థులకు పాఠ్యాంశంగా తీసుకున్నారు. చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్ వెంకట రమణ రచించిన ఆనందం కథను 24 భారతీయ భాషల్లోకి అనువాదం చేయడానికి ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్ వెంకటరమణ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 'చందమామ కథలు-వ్యక్తిత్వ వికాసం' అంశంపై పిహెచ్‌డి డిగ్రీని పూర్తిచేసి డాక్టరేట్ పట్టాలను తీసుకున్నారు. అలాగే అమ్మ మనసు తెలుగు పుస్తకంతో తెలుగు వర్సిటీ అవార్డును సొంతం చేసుకున్నారు. అంతేకాకుండా వెంకటరమణ రచన, దర్శకత్వం వహించి నిర్మించిన 'జాగ్రత్త.. స్థిరాస్తి కొనేముందు..' అనే షార్ట్ ఫిల్మ్‌ను ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో ప్రజల ఉపయోగార్థం పొందుపరిచారు.

## ఒడిశా గంజాయి లేడీడాన్ అరెస్టు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త :** ఒడిశా గంజాయి లేడీడాన్ ఎక్సైజ్ పోలీసులు ఒడిశాలో అరెస్టు చేశారు. తెలంగాణలో ఐదు కేసుల్లో నిందితురాలిగా ఉన్న సంగీతా సహును అరెస్టు చేయడానికి ప్రత్యేక టీమ్‌ను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్ రెడ్డిఒరిస్సాకు పంపించారు. ఎస్ టి ఎఫ్ ఈ టీం లీడర్ నంద్యాల అంజి రెడ్డి పర్యవేక్షణలో తెలంగాణ నుంచి వేయి కిలో మీటర్ల దూరంలో ఉన్న ఒరిస్సాకు కాళీకోట్ వెళ్లిన ఎస్ టి ఎఫ్ సి పంపిన టీమ్ స్థానిక పోలీస్‌ల సహకారం తీసుకొని సంగితా సాహును అరెస్టు చేసి నగరానికి తీసుకువచ్చారు.సంగీతా సాహు గంజాయి లేడీ డాన్ ధూల్‌పేట్‌లో 29 కేజీలు, 11.3 కేజీల రెండు కేసుల్లో పట్టు బడిన నిందితులకు గంజాయిని సరఫ రా చేసింది. ధూల్‌పేట్‌లో శీలాబాయ్, నేహబాయ్, ఇష్‌కాసింగ్‌తోపాటు మరి కొంత మందికి గంజాయిని సరఫరా చేసినట్లు పట్టుబడిన గంజాయి నిందితులు ఇచ్చిన వాగ్మూలంతో ఆమెపై ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీ సులు కేసులు నమోదు చేశారు.సంగీతా సాహు 2022లో సికిందరాబాద్ రైల్వే పోలీసులకు గంజాయిని హై దరాబాద్‌క తీసుక వస్తు రైల్వే పోలీసులకు పట్టుబడి జెలుకు వెళ్లిన కేసు కూడ ఉంది. సికింద్రాబాద్‌రైల్వే పోలీస్ స్టేషన్ ఒక కేసు,ధూల్‌పేట్‌లో 4 కేసుల్లో సంగీతా సాహు నిందితురాలు..ఇన్‌స్టా గ్రామ్‌లో సిని హీరోయిన్‌లా వీడియోలు పోస్టు చేస్తుంది. గంజాయి వినియోగం ఎక్కడ ఉంటే అక్కడి వెళ్లి గంజాయి వ్యాపారులతో ఒప్పందాలు కుదుర్చుకుం టుంది సంగీతా సాహు అలియాస్ గీతా సాహు.ఒరిస్సా రాష్ట్రం. కుర్థా జి ల్లా. కాళీకోట్ గ్రామానికి చెందిన సంగీతా సాహు గత నాలుగు సంవత్సరాల నుంచి హోల్‌సేల్ గంజాయి వ్యాపారంలోకి దిగింది. భువనేశ్వర్‌కు దగ్గరగా ఉండడంతో అనేక రాష్ట్రాల గంజాయి వ్యాపారులతో మాట్లాడుతూ వారికి గంజాయిని సరఫరా చేస్తు ఉంటుంది.

సంగీతా సాహును అరెస్టు చేయడానికి ఒరిస్సాకు వెళ్లిన టీమ్‌లో ఎస్సై సైదాలు, హెడ్ కానిస్టేబుల్ కె.శ్రీధర్, కానిస్టేబుళ్లు మహేష్, అరుణ్, మంగ లు ఉన్నారు. గంజాయి లేడీ డాన్ సంగీతా సాహును ఒడిశాకు వెళ్లి అరెస్టుచేసి తీసుకవచ్చిన టీమ్‌ను ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## పేదల భూముల్లో గుడిసెలు వేసి తీరుతాం

### సిపిఎ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**రంగారెడ్డిఅర్బన్, మార్చి 26,ప్రభాతవార్త:** ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రామోజీ ఫిల్మింసిటి యాజమాన్యాని వెంటనే అరెస్టు చేయాలని,ప్రభుత్వ భూమిని కబ్జాపెట్టి పేదలకు కేటాయించిన భూముల్లోకి వెళ్లకుండ అడ్డంగా గేట్లు పెట్టి, రోడ్డు నిర్మాణం చేసిన వారిని కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ హెచ్చరించారు. ఆ భూములపై హక్కులు కలిగిన పేదలను ఆ భూములకు పోకుండ అడ్డుకోవడ, పేదలకు అండగా నిలబడ్డ సీపీఐ(ఎం) నాయకులపై దౌర్జన్యంగా దాడులకు పాల్పడటం, అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని, దీని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండల పరిధిలో రామోజీ ఫిల్మిం సిటీ ప్రాంతంలో బుధవారం ఇండ్ల స్థలాల పోరాట కమిటీ కన్వీనర్ పి. జగన్ అధ్యక్షత చేపట్టిన చలో రామోజీ ఫిల్మిం సిటీ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కమిటీ నేతృత్వం వహించింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పాల్గొన్నారు. చలో రామోజీ ఫిల్మిం సిటీ కార్యక్రమంలో పొల్కంపల్లి, నాగ్నన్‌పల్లి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న పిల్లల నుంచి పండు ముసలి వరకు ప్రభుత్వం తమకు కెటాయించిన భూముల్లో గ్నుడిసెలు వేసుకుంటామని ఎర్రజెండ చేతపట్టి తరలి వచ్చారు. కీలో మీటర మేర ర్యాలీగా తరలివెళ్లి.. పేదల ఇండ్ల జాగాలకు వెళ్లకుండ అడ్డంగా పెట్టిన గేట్లు బద్దలు కొట్టారు.. గేట్లు తెరచుకుని తమ ఇండ్ల జాగాలకు వెళ్లారు. ఎంత మంది పోలీసు బలగాలకు అడ్డుకోవాలని చూసిన ప్రజలను అడ్డుకోవడంలో పోలీసులు విఫలం అయ్యారు. ప్రజల ప్రతిఘటన చూసిన పోలీసులు తమ బలగాలను దించారు. ఇండ్ల జాగాల లబ్దిదారులు, సీపీఐ(ఎం) నాయకులు మేము ఎంటీ దౌర్జ్యనాలకు పాల్పడం.. మాతో ఎలాంటి ప్రమాదాలుండవు.. ప్రశాంతంగా మా జాగాల్లో మేము గుడిసెలు వేసుకుంటామని పోలీసుల న్నతాధికారులకు చెప్పిన వినిపించుకోకుండా నాయకులను ఆరెస్టు చేశారు. మహిళాలను కూడ చూడకుండ ఇడ్చుకెళ్లారు. ఓ మహిళ సొమ్మల్లి పడిపోయింది. అయిన పోలీసులు తమ జులం విరమించుకోలేదు. ఇక్కడ ఒక మనిషి కూడండ కూడదు వెళ్లిపోవాలని తమ లాఠిలతో కొట్టి వెళ్లగొట్టిన పరిస్థితి నెలకొంద్ధి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ మాట్లాడుతూ పేదల ఇండ్ల నిర్మాణం కోసం నాటి ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల జాగాలను.. పేదలకు ఇచ్చేందుకు రెవెన్యూ అధికారులకు 18 ఏండ్ల కాలం సరిపోలేదని ఎద్దేవా చేశారు.

రూ. వేల కోట్లకు అధిపతిధిగా న్న రామోజీ యాజమాన్యానికి మాత్రం ప్రభుత్వం భూముల్లో రోడ్డు వేసుకుని, ఆ రోడ్డు మార్గంలో ప్రజల ఎవరు వెళ్లకుండా అడ్డంగా గేట్లు పెట్టుకోవడానికి మాత్రం పర్మిషన్లు ఇచ్చారన్నారు. ఈ ప్రభుత్వాలు ఓట్లు వేసి గ్నద్దెనెక్కించినా ప్రజల కోసం పనిచేస్తున్నాయా ? లేక డబ్బుల సంచులు పంపించే దగ్న కోరులకు కోసం పనిచేస్తున్నాయని ప్రశ్నించారు.

ఇండ్లు లేని నిరుపేదలకు రామోజీ ఫిల్మిం సిటీ ప్రాంతంలో న్న ప్రభుత్వం భూమిలో పొల్కంపల్లి, నగ్నన్‌పల్లి రెండు గ్రామాలకు సబంధించి సుమారు 570 కుటుంబాలకు ఇండ్ల జాగాలు కేటాయించడం జరిగిందన్నారు. ఈ భూములపై కన్నేసిన రామోజీ యాజమాన్యం పేదల భూములను కాజేసేందుకు కుట్రలు పన్నిందన్నారు.

## ఇది 20శాతం కమీషన్ పాలన!

### అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సభలో బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఉదయం శాసనసభలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా సచివాలయంలో కమీషన్లపై, కాంట్రాక్టర్ల ధర్నా గురించి కేటీఆర్ ప్రస్తావించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క స్పందిస్తూ.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అన్నారు. భట్టి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. అసెంబ్లీ ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం వద్ద నిరసన తెలిపారు. ఇది పర్సంటేజ్‌ల పాలన అంటూ నినాదాలు చేశారు. ఇదేమి ప్రభుత్వం.. 20 శాతం, 30 శాతం పర్సంటేజీల ప్రభుత్వం అని కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు.

## అప్సర హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు

**హైదరాబాద్ (హుడాకాంప్లెక్), మార్చి 26, ప్రభాతవార్త:** సరూర్‌నగర్‌లో 2023లో సంచలనం సృష్టించిన అప్సర హత్య కేసులో నిందితుడు పూజారి సాయికృష్ణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్ట్ జీవితఖైదు విధించింది. పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసిన అప్సరను సాయికృష్ణ దారుణంగా హత్య చేశాడు. అనంతరం మృతదేహాన్ని మ్యాన్‌హోల్‌లో వేసి సిమెంట్‌తో మూసేసాడు. ఈ కేసును దర్యాప్తు చేసిన సరూర్‌నగర్ పోలీసులు సాక్ష్యాలను కోర్టుకు సమర్పించారు.



సాయికృష్ణ (ఫైల్)

విచారణ జరిపిన కోర్టు నిందితుడు సాయికృష్ణకు జీవిత ఖైదుతోపాటు సాక్ష్యాలను తారుమారు చేసినందుకు మరో ఏడేళ్ల జైలుశిక్ష విధించింది. వివరాల్లోకి వెళ్తే.. ఎపిలోని అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని గన్నవరం మండలం నరేంద్రపురానికి చెందిన అయ్యగారి వెంకటసూర్యసాయికృష్ణ సరూర్‌నగర్‌లోని వెంకటేశ్వర కాలనీలో నివాసముంటున్నాడు. స్థానికంగా మైసమ్మ దేవాయంలో పూజారిగా ఉంటూనే భవన నిర్మాణ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి భార్య, కూతురు ఉన్నారు. ఇదిలా ఉండగా చెన్నైకి చెందిన కురుగంటి అప్సర (30) తల్లితోకలిసి ఇదే కాలనీలో నివాసముండేది. భక్తురాలిగా పరిచయమై, ఆపై ప్రేమగా మారడంతో పూజారి సాయికృష్ణతో శారీరకంగా దగ్గరయ్యారు. తనను వివాహం చేసుకోవాలని అప్సర సాయికృష్ణపై ఒత్తిడి తీసుకురావటం మొదలుపెట్టింది. పథకం ప్రకారం 2023 జూన్ 3న కోయంబత్తూరుకు వెళ్దామని అప్సరను కారులో తీసుకెళ్లాడు. రాత్రి 11 గంటల సమయంలో శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి శివారులోని గోశాల వైపు సీసీ కెమెరాలు లేని ప్రవేశానికి చేరుకున్నాడు. కారులోనే గాఢనిద్రలో ఉన్న అప్సర ముఖంపై కారుపై కప్పే కవర్లో ఉపిరి ఆడకుండా చేసేందుకు యత్నించాడు. ప్రతిఘటించడం తో రాయితో తలపై కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది .డ్రైనేజీ మ్యాన్ హోల్ లో మృతదేహం..అప్సర మృతదేహాన్ని కవరులో చుట్టి కారు డిక్కిలో వేసుకొని ఇంటి వద్దకు చేరుకున్నాడు. సాయంత్రం. మృతదేహం నుంచి దుర్వాసన రావడంతో సరూర్‌నగర్ ఎమ్మార్వో కార్యాలయం వెనుక ఉన్న మ్యాన్‌హోల్‌లో పడేశాడు. అప్సర తల్లి తన కూతురి గురించి ప్రశ్నించగా స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్లిందని, తానే శంషాబాద్‌లో ఆమెను స్నేహితుల కారులో ఎక్కించినట్లు నమ్మ బలికారు. ఏమి తెలియనట్లు అరుణతో కలసి శంషాబాద్ ఆర్‌జిఐఎ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడు సాయికృష్ణ మాట తీరుపై అనుమానం వచ్చి అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. ఈ నేపథ్యంలో కేసుపై విచారణ జరిపిన రంగారెడ్డి జిల్లా ఫాస్ట్‌ట్రాక్ కోర్టు నిందితుడు సాయికృష్ణకు జీవితఖైదు విధించింది.

## లంబాడాలకు మంత్రిపదవి ఇవ్వండి .. లేదంటే ఢిల్లీ పెద్దలను కలుస్తాం

### గిరిజన సంఘాల జెఎసి

**హైదరాబాద్, మార్చి 26,ప్రభాతవార్త:** పదేండ్ల కెసిఆర్ ప్రభుత్వాన్ని కూల్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టడంలో బంజారా సమాజం ఏకపక్షంగా ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిందని, ఇందిరా గాంధీ గారి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీకి బంజారా బిడ్డలకు ఒక అవినామ భావ సంబంధం ఏర్పడదని గిరిజన జేఏసీ నాయకులు తెలిపారు.ఈమేరకు బుధవారం రాష్ట్రంలోని అన్ని గిరిజన లంబాడి సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించారు. ఈసందర్భంగా గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డా. వెంకటేష్ చౌహాన్, గిరిజన సంఘాల జేఏసీ అధ్యక్షులు అశోక్ రాథోడ్‌లు ప్రసంగిస్తూ బంజారా తండాలలో ఇప్పటికీ ఇందిరాగాంధీ గారిని గుర్తు చేసుకోవడం జరుగుతుందని ఇందిరమ్మ అంటే మాకు రిజర్వేషన్ కల్పించిన తల్లిగా భావిస్తారని, ఇటువంటి ఎంతో గొప్ప చరిత్ర కలిగిన బంజారా జాతి నేడు తమ అస్తిత్వాన్ని కోల్పోయే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి సంవత్సరం నర గడిచిపోతున్న ఇప్పటికీ బంజర జాతి నుండి ఒక్కరికి మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలు ఎవరికైనా ఒక సీనియర్ లీడర్‌కి మంత్రి పదవి ఇచ్చినా తమకు ఇబ్బంది లేదన్నారు.

## రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం

### బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** బీసీ రిజర్వేషన్ ఫలాలు బి.సి. కులంలోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ స్పష్టం చేశారు. పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి, తమ్మలి తదితర కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు జిల్లా పర్యటనలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడ మహాలక్ష్మి వీధిలోని దొమ్మరి వారు, న్యూ అర్బన్ కాలనీలోని పిచ్చ గూంట్ల వారు, సిరిసిల్ల మార్కెట్ యార్డ్ సమీయంలోని ఇందిరానగర్ లోని పిచ్చ గూంట్ల వారు, గీతానగర్ సమీపంలోని దొమ్మరి వారితో సమావేశమయ్యారు.

#### తమ్మల పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వాలి

తమ్మల కులం వారితో బీసీ కమిషన్ బాధ్యులు మాట్లాడారు. తమ్మల కులానికి శూద్ర, నాన్ బ్రాహ్మణ్ పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వడం తో ఆలయాల్లో అర్చక, ఇతర ఉద్యోగాల్లో పొందడంలో ఇబ్బంది పడుతున్నామని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. తమకు తమ్మల పేరిట కులం సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

#### దొమ్మరి కులం పేరు మార్చాలి

కులం సర్టిఫికెట్లో తమ కులం పేరు ను గాడే వంశీయులు గా మార్చాలని దొమ్మరి కులం బాధ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వేములవాడ, సిరిసిల్లలోని వారి ఇండ్లు, ఆర్థిక, విద్యా స్థితిగతులను కమిషన్ ఛైర్మన్, సభ్యులు తిరిగి పరిశీలించారు. వారి ఉపాధి మార్గాలు, ఆదాయ స్థితి,విద్యా స్థితి పై ఆరా తీశారు. కులం పేరు దొమ్మరి ఉండడంతో తాము సమాజంలో ఇబ్బంది పడుతున్నామని వివరించారు . విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ మాట్లాడారు. దొమ్మరి కులం పేరు సమస్య పై అధ్యయనం చేసేందుకు ఇక్కడికి వచ్చామని తెలిపారు.!!అనంతరం వేములవాడలోని న్యూ అర్బన్ కాలనీ, సిరిసిల్ల ఇందిరానగర్ లోని పిచ్చగూంట్ల (వంశరాజ్), పలువురు ఇండ్లలోకి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడారు. వారు చేస్తున్న పని, ఎన్ని!! కుటుంబాలు ఎందరు ఉన్నారో ఆరా తీశారు. నెలకు ఎంత ఆదాయం వస్తుంది, విద్యా స్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



కులం పేరు పిచ్చగూంట్ల ఉండడంతో తాము సమాజంలో ఇబ్బంది పడుతున్నామని వివరించారు. విద్యాలయాలు, ప్రభుత్వ సంస్థల్లో అవమానానికి గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ ఫలాలు కులంలోని అందరికీ అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు!! రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించే బిల్లు కు శాసన సభలో ఆమోదింపజేసిందని తెలిపారు. కులం పేరిట ఇబ్బంది పడుతున్నవారు ఆత్మ న్యూనతా భావానికి గురికావద్దని పేర్కొన్నారు. పిల్లలను తప్పకుండా చదివించాలని, రిజర్వేషన్ ఫలాలు పొందాలని సూచించారు. ఆయా

## ఆదిభట్ల ఎటిఎం దోపిడీపై వీడిన మిస్టరీ

### ఐదుగురు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు



ఎటిఎం దోపిడీకేసులో అరెస్టయిన అంతర్రాష్ట్ర నేరగాళ్ల ముఠా వివరాలను వెల్లడిస్తున్న రాచకొండ పోలీసు కమిషనర్ గొట్టె సుధీర్‌బాబు. చిత్రంలో మహేశ్వరం డిసిపి సునీతారెడ్డి తదితరులున్నారు.

**హైదరాబాద్, (మన్సూరాబాద్) మార్చి 26, ప్రభాతవార్త:** రాచకొండ పరిధిలోని ఆదిభట్ల రావిరాల వద్ద ఈ నెల రెండ వ తేదీ అర్థరాత్రి సమయంలో ఎస్‌బిఐ ఎటిఎంపై దాడిచేసి 29.69 లక్షల రూపాయల నగదు దోపిడిపై మిస్టరీ వీడింది. ఈ దోపిడికి పాల్పడింది రాజస్తాన్, హరియాణాకు చెందిన అంతరాష్ట్ర నేర గాళ్లుగా తేలింది. ఈ ముఠాలో ఐదుగురిని అరెస్టు చేయడంతో పాటు వీరి వద్ద నుంచి దోపిడి సొత్తులో నాలుగు లక్షల రూపాయలను దొంగలు వాడిన కారును ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను రాచకొండ పోలీసు కమిషనర్ గొట్టె సుధీర్ బాబు బుధవారం మీడి యాకు వెల్లడించారు. రావిరాల వద్ద గల ఎస్‌బిఐ ఎటిఎం దోపిడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. దుండగులు పక్కా పథకంతో వచ్చి ఎటిఎం వున్న గదిలో చొరబడి, సిసి కెమెరాల పై నలుపు రంగు స్ప్రే చేసి, సిసి కెమెరాలు పనిచేయకుండా వైర్లు కట్ చేసి, ఎటిఎం యంత్రాన్ని గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి అందులోని 29 లక్షల 69 వేల 100 రూపాయలను దోచుకోవడం విదిత మే. దీనిపై బ్యాంకు మేనేజర్ ఫిర్యాదు చేయగా దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేబ ట్టగా అనేక విషయాలు తెలిశాయి.

ఈ దోపిడికి పాల్పడింది రాజస్తాన్, హరియాణాకు చెందిన అంత రాష్ట్ర దొంగల ముఠా తేలింది. ఈ ముఠాకు రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకు చెందిన రాహుల్ ఖాన్ (25) కీలకంగా వున్నాడు. (ఇతను కొంతకాలంగా జెసిబి డ్రైవర్‌గా పనిచేస్తూ పహాడి షరీఫ్‌లో వుంటున్నాడు) ఇతని సహచరులు రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన ముస్తకీన్ ఖాన్ (28) (ఇతను పటాన్‌చెరులో ఉంటూ టీ హోటల్‌లో పనిచేస్తున్నాడు),తో పాటు రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన వాహిద్ ఖాన్ (18), ఇదే ప్రాంతానికి చెందిన షకీల్ ఖాన్ (24), మహమ్మద్ సర్ప రాజ్(28), (వీరంతా జెసిబి ఆపరేటర్లు), రాజ స్థాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన షారుక్‌ఖాన్ (25) (ఇతను జెసిబి మెకానిక్‌గా వున్నాడు) రాజస్తాన్‌లోని దీగ్ జిల్లాకే చెందిన జాహుల్ బద్దన్ ఖాన్, (27), రాజస్తాన్ నివాసి రఫీక్ ఖాన్ (36), పాటు హరియాణాకు చెందిన సుబుదిన్ ఖాన్ (28), (వీరిద్దరు మెకానిక్‌లు) ( ఈ నలుగురు నేరగాళ్లు పరారీలో వున్నారు. ఎనిమిది మంది సభ్యులు గల ముఠా ఎటిఎంలను దోపిడి చేయడంలో నేర్పరులుగా పేరుంది. ఈ ముఠా ఇంతకు ముందు బిడిఎల్ బానురు, కుషాయి గూడ, ఒడిశాలోని పతాగర్‌లో మూడుచోట్ల ఎటి ఎంలను ఇదేవిధంగా దోపిడీచేసి అందులోని నగదును దోచుకుంది. ఇదే తరహాలో ఈ నెల 2న తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఈ ముఠా పక్కాగా రావిరాలలో గల ఎస్‌బిఐ ఎటిఎంను బద్దలుకొట్టి అందులోని నగదును దోచుకుంది. దోపిడి కోసం ఈ ముఠా రాజస్తాన్‌కు చెందిన కారును వాడింది. దోపిడి సమయంలో నంబర్ ప్లేట్‌ను మార్చింది. దోపిడి తరువాత ఈ ముఠా తమ సొంత ఊళ్లకు పారిపోయి మరోమా రు దోపిడి కోసం రాచకొండకు వచ్చింది. దీనిపై పక్కా సమాచారం అందుకున్న పోలీసులు ఈ ముఠాలోని ఐదుగురిని మంగళవారం నాడు అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నాలుగు లక్షల రూపా యల నగదు, దోపిడి సమయంలో వాడిన కారును, కొన్ని ఉపకరణాలను జప్తు చేశారు. పట్టుబడ్డ నేర గాళ్లలో రాహుల్ ఖాన్‌పై ఐదు దోపిడి కేసులుండగా ముస్తకీన్ ఖాన్‌పై మూడు దోపిడీ కేసులున్నాయి.


**అనుబంధం IX**

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఒక క్రొత్త రాజకీయ పార్టీగా రిజిస్ట్రేషన్ కావడానికి జారీచేయబడిన నోటీసు (తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము ఆదేశములతో ప్రచురించబడినది)**

తేది : 26/03/2025

రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్ మరియు గుర్తుల కేటాయింపు ఉత్తర్వు, 2018 యొక్క నిబంధలకు లోబడి **తెలంగాణ రాజ్యసమితి** (పార్టీ పేరు) అధ్యక్షులు **శ్రీ తుపాకుల బాలరంగం** గారు తమ పార్టీని 'రిజర్వు గుర్తు లేని రాజకీయ పార్టీగా' తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద నమోదు చేసుకొనుటకై అభిలషిస్తున్నట్లు సాధారణ ప్రజానీకానికి తెలియజేసేందుకు ఈ నోటీసు ఇవ్వడమైనది. ఈ పార్టీలో (1) **శ్రీ తుపాకుల బాలరంగం అధ్యక్షులు** గారు (2) **శ్రీ తుపాకుల మురళి కాంత్ గారు ఉపాధ్యక్షులు** (3) **శ్రీ నల్ల శ్రీకాంత్ కార్యదర్శి** గారు ప్రధానకార్యవర్గ సభ్యులు. సదరు పార్టీ రిజిస్ట్రేషనుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు ఉన్నట్లయితే, అట్టి అభ్యంతరాలను కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘము, మొదటి అంతస్తు, DTCP భవనము, A.C. గార్డ్స్, హైదరాబాద్ – 500 004 గారికి ఈ ప్రకటన ప్రచురితమైన పదిహేను రోజుల్లోగా పంపవలెను. నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు రానియెడల, తెలంగాణ రాష్ట్రములో పార్టీల పరంగా జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేసేందుకు తెలంగాణ రాజ్యసమితి (పార్టీ పేరు) ను ఒక రాజకీయ పార్టీగా నమోదు చేయు ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం చేపడుతుంది.

సం/- **అధ్యక్షులు**

**తెలంగాణ రాజ్యసమితి (రాజకీయ పార్టీ పేరు)**

# ప్రజల తీర్పుతోనే ధరణి డొల్లతనం తేలింది

## బిఆర్ఎస్ మళ్లీ ఎన్నికలకు వెళ్లగలదా?

## రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ప్రజలు ఇచ్చిన తీర్పుతోనే ధరణి పోర్టల్ డొల్లతనం తేలిందని సామాన్య ప్రజలేకాదు, మీవైపు ఉన్న ఎమ్మెల్యేలు కూడా ఇబ్బంది పడ్డారని బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే వారిని ఓడించారని రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి అన్నారు. అసెంబ్లీలో రెవెన్యూ, పోలీస్, న్యాయం, ప్రణాళికలు బడ్జెట్ పద్దుల సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడిన పలు అంశాలకు ఆయన వెంటనే సమాధానం ఇచ్చినారు. రోజు నావద్దకు బిఆంఎస్ ఎమ్మెల్యేలు వచ్చి ఇక్కడే కూర్చొని చర్చించేది ధరణి కారణంగా వ్యక్తిగతంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించుకోవడానికే అని వివరించారు.

వచ్చే ఎన్నికలలో భూభారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం బిఆర్ఎస్ ధరణిపేరుతో ఎన్నికలు పోతుందా అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. మీకు భూభారతిపై మాట్లాడే నైతికతలేదని ఆయన కొట్టిపడేశారు. ధరణి తెచ్చి నిబంధనలు కూడా రూపొందించలేదని ఆయన వివరించారు. మేం తెచ్చినభూభారతికి రూల్స్ సిద్ధం చేశామని తెలిపారు. బిఆర్ఎస్ కట్టుకథలు చెప్పి ప్రజలను మోసంచేసే పనిలో ఉందని మంత్రి విమర్శిం చారు. విఆర్ఏ, విఆర్‌వోలకు ప్రత్యేకమైన గౌరవం ఇస్తాం,విఆర్ఎ, విఆర్‌వోవ్యవస్థపై గత ప్రభుత్వం ఎంత కమిట్‌మెంట్‌తో ఉందో ప్రజలకు తెలుసని అన్నారు.

పింక్‌కలర్ వేసుకొన్నవాళ్ళకు గతంలో డబుల్ బెడ్ ఇళ్లు ఇచ్చారని మేం నిజమైన లబ్దిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. మేం మీలా మా కార్యకర్తలకు ఇవ్వకుండా సర్పంచ్ చైర్మన్‌గా ఉండే ఇందిరమ్మ కమిటీలతో అర్హులను ఎంపిక చేస్తామని ప్రకటించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. అసత్యాన్ని సత్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు సభను పదేపదే తప్పు దోవపట్టించవద్దని ఆయన అన్నారు. ఐఅండ్ పిఆర్ నిధులపై చర్చించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది, ఆ నిధులు గత బీఆర్ఎస్ పాలనలో ఎలా వాడుకున్నారో చెబుతాం అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి సభలో అన్నారు

**భూ భారతి ఇంకా అమలు కావట్లేదు: సంజీవరెడ్డి**

భూముల విషయంలో ఇంకా అవకతవకలు సరికావట్లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆవేదన చెందారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్త పాస్‌బుక్‌లు ఇవ్వలేదని ఆయన వాపోయారు.గత ప్రభుత్వ పాలనలో పోడు భూములు విషయంలో గిరిజనులపై అక్రమ కేసులు పెట్టారని ఆయన గుర్తుచేసుకున్నారు. నిరూపయోగంగా ఉన్న పల్లె ప్రకృతి వనాలు తీసుకుని పేదలకు ఇళ్ల కోసం ఇవ్వాలని కోరారు.

గత పాలనలో నిరూపయోగంలో ఉన్న భూములను బిఆర్ఎస్ నేతల పేర్లపై పట్టా చేయించుకున్నారనివాటిని స్వాధీనంచేసుకోవాలని కోరారు. గత బీఆర్ఎస్ పాలనలో అసైన్డ్ భూములను బిఆర్ఎస్ నేతలు పట్టా చేయించుకున్నారు. భూభారతి అమలు చేయాలని ఆయన కోరారు.



ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా)లో బుధవారం నిర్వహించిన స్త్రీ నిధి 12వ సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి సీతక్క

## పారిశ్రామికశక్తిగా ఎదిగిన స్వయం సహాయక సంఘాలు

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలు స్వయం ఉపాధి కల్పించుకోవడానికే పరిమితం కాకుండా పదిమందికి ఉపాధి కల్పించే పారిశ్రామిక శక్తిగా ఎదిగాయని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖమంత్రి డి.సీతక్క అన్నారు. గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఎస్కీ)లో బుధవారం నిర్వహించిన స్త్రీ నిధి 12వ సర్వసభ్య సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్త్రీ శక్తి, ఆర్థిక స్వావలంభనకు నిదర్శనంగా స్త్రీ నిధి నిలుస్తుందన్నారు. వడ్డీ వ్యాపారుల అణిచివేత నుంచి మహిళలను రక్షించేందుకు 2011లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్త్రీ నిధి సహకార సంస్థ నేడు 5200 కోట్ల మూలనిధి, 800 కోట్ల సేవింగ్స్‌తో మహిళల ఆర్థిక సమర్థతకు నిలయంగా మారిందన్నారు. స్త్రీ నిధి తోడ్పాటుతో మహిళలు స్వయం ఉపాధి కల్పించుకోవడంతో పాటు ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా ఎదగడం అభినందనీయమన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకవిజన్‌తో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. దివ్య దేవరాజన్‌ను ప్రత్యేక అధికారిగా నియమించడంతోపాటు ఆర్‌టిసి బస్సు యాజమాన్యం నుంచి సోలార్ ప్లాంట్ల నిర్వహణవరకు విస్తృత అవకాశాలు కల్పిస్తున్నట్లు

## మంత్రి కొండా సురేఖకు మట్టిపాత్ర అందజేసిన కుమ్మరి సంఘం నాయకులు

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు ఉగాది పచ్చడి తయారీచేసే మట్టి పాత్రలను మంత్రికి అందజేశారు. అనంతరం మట్టి పాత్రల తయారీ విధానం వాటి వినియోగం వలన మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. మట్టి పాత్రలను చూసి మంత్రి సురేఖ హర్షం వ్యక్తంచేసిన మంత్రి వరంగల్ జిల్లాలో త్వరలో ప్రభుత్వంతో మట్టిపాత్రల తయారీ శిక్షణ ఇప్పిస్తానని ఈ సందర్భంగా హామీనిచ్చారు. రాష్ట్రంలో మట్టి పాత్రల వినియోగం పెరిగేలా అన్నిరకాల సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.

## పాస్టర్లకు నెలకు రూ.10 వేలు గౌరవ వేతనం ఇచ్చేలా చర్యలు: సిఎం రేవంత్‌రెడ్డి



సిఎంను కలిసిన తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టియుసిపిఎ) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో క్రైస్తవులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్(టియుసిపిఏ) ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్, కోశాధికారి సి.బెనాని రిచర్డ్, ఉపా ధ్యక్షుడు పి.మెన్నో జోయల్, జయప్రకాశ్, ఎం. పురుషోత్తమ్, జిడి. జయపాల్, కోట అనీల్, డానియల్ తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ప్రభుత్వ సల హాదారు వేం నరేందర్ రెడ్డిని అసెంబ్లీలో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. స్పందించిన ముఖ్యమంత్రి ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యేలు లక్ష్మణ్‌కుమార్, డాక్టర్ కె.సత్యనారాయణకు బాధ్యతలను అప్పగించి నెలరోజుల్లోగా నెలరోజుల్లో పాస్టర్లకు నెలకు రూ.10వేలు అందించడం, క్రిస్టియన్ భవనం నిర్మాణానికి సంబంధించి చర్యలకు సంబంధించి చర్యలు ప్రారంభించేందుకు దృష్టిని సారించి తనకు నివేదిక అందించాలని కోరారు.

## బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

### రాజ్యసభలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మార్చి 26,ప్రభాతవార్త:** కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ చేయాలని బిజెపి ఎంపి ఆర్.కృష్ణయ్య కేంద్రప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో కృష్ణయ్య ప్రసంగిస్తూ 58 కేంద్ర మంత్రిత్వ శాఖలు ,93 విభాగాలు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నాయని కానీ నేటికీ కేంద్ర స్థాయిలో బిసిల సంక్షేమ అభివృద్ధిని చూసుకోవడానికి ప్రత్యేక విభాగం లేదన్నారు. మహిళలలకు, అనేక సామాజిక వర్గాలకు మంత్రిత్వ శాఖలు ఉన్నాయని అలాగే ప్రాముఖ్యత లేని వ్యవహారాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నాయి కానీ బిసిలకు లేవన్నారు.కావున జనాభాలో 56 ఉన్న బిసిల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకపోవడం సమర్థనీయం కాదన్నారు. కావున బిసి వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం అత్యవసరమని ఆయా వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధను సులభతరం చేస్తుందన్నారు.





ప్రసంగిస్తున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్

## వర్సిటీల్లోని నాన్ టీచింగ్ సిబ్బంది వేతనాలు పెంచాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మార్చి 26, ప్రభాతవార్త:** జెఎన్‌టియూ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలని సిఐటియూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 18 యూనివర్సిటీలలో దాదాపు పది వేల మంది సిబ్బంది అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు యూని వర్సిటీలలో కృషి చేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కారానికై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు జె.వెంకటేష్ మాట్లాడుతూ జీఓ నెంబర్ 16 ప్రకారం యూనివర్సిటీలలో ఉన్న టైమ్ స్కేల్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి, ఉపాధ్యక్షులు ఎం.పద్మశ్రీ, టి.మహేందర్, వి.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల విషవలయం నుంచి రాష్ట్రాన్ని రక్షించండి

### భూదార్‌కార్డు ఇవ్వండి : సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల విషవలయం నుంచి బయట పడేయాలని గత 15 నెలలో ఈ ప్రభుత్వం కూడా లక్షా 53వేల కోట్లురుణం చేసిందని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ అన్నారు. గచ్చిబౌలిలో 400 ఎకరాల అటవీభూమి అమ్మకం తగదని ఆయన హెచ్చ రించారు. పర్యావరణంపై వ్యతిరేక ప్రభావం ఉంటుందని ఆయన చెప్పారు. భూములు అమ్మడం హేయమైన చర్యగా పాల్వాయి హరీశ్ అభివర్ణించారు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించండని సలహా ఇచ్చారు.

బిఆర్ఎస్ భూములు అమ్మింది కాబట్టే, ప్రజలు బుద్ధి చెప్పారని పాల్వాయి హరీశ్ అభిప్రాయ పడ్డారు. సంపద పెంచుతామని చెప్పారు ఎక్కడ పెంచారు? అని ఆయన నిలదీశారు. బడ్జెట్‌లో వడ్డీలకే 12 శాతం పోతుందని పాల్వాయి వాపోయారు. కేంద్రం సహరించకపోతే రాష్ట్రం ఒక్కరోజు కూడా మనుగడ సాధించదన్నారు.

**పోలీస్ శాఖపై మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు**

కాగజ్‌నగర్ మట్కా, గుట్కా, గంజాయి, బెట్టింగ్‌లకు అడ్డాగా మారిందని పాల్వాయి హరీశ్ అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిర్మించాలని కాళేశ్వరం మరమ్మతుకు డబ్బులు పెట్టడం వృధా అని ఆయన అన్నారు. ప్రాజెక్టుల ఆపరేషన్ మేనేజ్‌మెంట్‌కు నిధులు విడుదల చేయాలని కోరారు. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్ ఉమ్మడిజిల్లాలపై మాత్రమే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన అన్నారు. సర్వీసు రంగంకు మాత్రమే ప్రాధన్యత ఇవ్వడంతో తెలంగాణ పల్లెలు చితికిపోతున్నాయని ఆయన ఆవేదనచెందారు. ధరణి రద్దు చేసినా ఇంకా తప్పులు సరిచేయలేదని ధరణిపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయాలని సూచించారు. భూదార్‌కార్డు ఇవ్వాలని డిమాండ చేశారు. చౌకధరల దుకాణంలో సన్నబియ్యం ఇవ్వడం గ్రేట్ అని అన్నారు. డీలర్లకు రూ.5వేలు గౌరవవేతనం ఇవ్వాలని కోరారు.

## రేవంత్ మంచోడు కాబట్టే బిఆర్ఎస్ నేతలు ఫామ్‌హౌజ్‌లో హాయిగా ఉన్నారు

### ఆ పార్టీ నేతల వ్యాఖ్యలపై రాజగోపాల్‌రెడ్డి కౌంటర్



**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసిందని మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మధ్యాహ్నం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి మంచి వ్యక్తి కాబట్టే బిఆర్ఎస్ నేతలు ఫామ్ హౌజ్ లలో ఇంకా ప్రశాంతంగా ఉన్నారని, లేకుంటే పరిస్థితి వేరేలా ఉండేదని ఆయన అన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆయన విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు, లక్ష దొంగతనాలు జరిగాయని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అహంకారంతో పాలన సాగించిం దని, తప్పుడు నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందన్నారు. బీఆర్ఎస్ పాలన అధికార దుర్వినియోగం జరిగిందన్నా ఆయన పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని ఆరోపించారు. బిఆర్ఎస్ పెద్దలు చెప్పినట్టు అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బం దుల్లో ఉన్నార న్నారు. బిఆర్ఎస్ చేయించిన పా పాలతో పోలీ సులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పోలీసు వ్యవస్థను బీఆర్ఎస్ దారుణంగా వాడుకుందని కోమటిరెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రతిపక్ష సభ్యులు మాట్లాడేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదని రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పై ఎదురు దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేళ్లలో ఇష్టానుసారంగా పార్టీ ఫిరాయింపులను ప్రోత్స హించి రాష్ట్రాన్ని ప్రతిపక్షం లేకుండా చేశారని.. అలాంటిది పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు నీతులు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్టీ ఫిరాయింపుల గురించి బీఆర్ఎస్ మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచివారు కాబట్టే బిఆర్ఎస్ నేతలు 15 నెలలుగా ఫామ్ హౌజ్ లో ప్రశాంతంగా పడుకుంటున్నారని, లేదంటే పరిస్థితి వేరేలా ఉండేదంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అయినా.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క పరిస్థితి ఉంటుందంటూ ఆయన సంచలన కామెంట్లు చేశారు. మరోవైపు.. బిఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. వెయ్యి జన్మలెత్తినా మళ్లీ అధికారంలోకి రాదన్నారు.

## అమెజాన్ గోదాంపై బిఐఎస్ దాడులు

### బిఐఎస్ ధ్రువీకరణ లేని 2,783 ఉత్పత్తుల సీజ్



**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త :** బిఐఎస్ ధ్రువీకరించిన ఐఎస్ఐ మార్కు, రిజిస్ట్రేషన్ మార్కు లేని ఉత్పత్తులను నిల్వ చేశారన్న సమాచారంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు అమెజాన్ గోదాములపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పెద్ద ఎత్తున బిఐఎస్ ధ్రువీకరణ పొందని గృహోపకరణాలు,సాంకేతిక ఉపకరణాలను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాలతో బిఐఎస్ హైదరాబాద్ శాఖ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, ఎస్పివో అభిసాయి ఇట్ట, జేఎస్ఏ శివాజీ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ పరిధిలోని ఎయిర్‌పోర్ట్ సిటీలో ఉన్న అమెజాన్ గోదాంలో బిఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించి సుమారు రూ.50 లక్షల విలువకు పైగాఉన్న 2783 ఉత్పత్తులకు బీఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించినట్లు తెలిపారు. ఐఎస్ఐ మార్క్, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు ఉండాల్సిన రిజిస్ట్రేషన్ మార్కు లేని ఉత్పత్తులను జప్తు చేసినట్లు వెల్లడించారు. వీటిలో150 స్మార్ట్ వాచ్‌లు,15 ఎలక్ట్రిక్ వాటర్ హీటర్లు, 30 సీసీటీవీ కెమెరాలు,16 మిక్సర్లు,10 ప్రెజర్ కుక్కర్లు, 1937 స్టెయిన్ లెస్ స్టీల్ వాటర్ బాటిళ్లు,326 వైర్‌లెస్ ఇయర్ బడ్స్,170 మొబైల్ ఛార్జర్లు,90 ఆట బొమ్మలు,ఇతర గృహోపకరణాలను జప్తు చేసి కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.బిఐఎస్ చట్టం 2016లోని పలు సెక్షన్ 17 ప్రకారం భారత ప్రభుత్వం బిఐఎస్ ధ్రువీకరణ తప్పనిసరి చేసిన ఉత్పత్తులేవీ ఐఎస్ఐ మార్కు,ఎలక్ట్రానిక్ వస్తువులకు రిజిస్ట్రేషన్ మార్కు లేకుండా, బీఐఎస్ అనుమతి పొందకుండా తయారు చేసినా, విక్రయించినా, నిల్వ చేసినా రెండేళ్ల జైలు శిక్ష, రూ.2లక్షల జరిమానా మొదటిసారి, ఐదేళ్ల జైలు శిక్ష, రూ.5లక్షల వరకూ జరిమానా రెండోసారి, తదుపరి దీనికి పదిరెట్ల వరకూ శిక్ష పడే అవకాశం ఉంది. ఇప్పటివరకు భారత ప్రభుత్వం 679 ఉత్పత్తులను తప్పనిసరి చేస్తూ పలు క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్లు విడుదల చేసిందని, వీటిని ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని బిఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పివి శ్రీకాంత్ వెల్లడించారు. భారతీయ ప్రమాణాలపై ప్రతీ ఒక్క వినియోగదారుడూ అవగాహన కలిగి ఉండాలని,బిఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యతా ప్రమాణాలను గుర్తించాలని, ఉల్లంఘనలను గుర్తిస్తే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది భూభారతి కాదు.. భూహారతి

### అసెంబ్లీలో పద్దులపై చర్చలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** భూభారతిపై కాంగ్రెస్ ఎన్నికలకు వెళ్తే,మేము కూడా ధరణిపైనే ఎన్నికలకు వెళ్తాం మీరు గెలిచింది ధరణిపై రెఫరెండంతోకాదు ఆరు గ్యారెంటీలు 420 హామీల పిట్టకథలతో బాండు పేపర్ నాటకాలతో అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శాసనసభలో బడ్జెట్ పద్దులపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు లీగల్, సాధారణ పరిపాలన, గవర్నరు మంత్రిమండలి, పరిశ్రమలు వాణిజం పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ,గృహనిర్మాణం, ఐఅండ్‌పిఆర్, ఆర్థికం ప్రణాళికలపై భట్టివిక్రమార్క, నీటిపారుదల పౌరసరఫరాలపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సభలో పద్దులు ప్రతిపాదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చింది భూ భారతి కాదు భూ హారతి అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి అపహాస్యం చేశారు. జమాబంది,మ్యానువల్ పహాణి, మ్యుటేషన్, ఫౌతి పేరుతో దుకాణం తెరిచేందుకు ఈ భూభారతి రాచమార్గం వేయబోతుందనిపల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.అనుభవదారుడి కాలం పెట్టి భూమి అన్యాక్రాంతం చేయడానికి ఇప్పుడు జమాబంది ఎందుకో ప్రభుత్వం చెప్పాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణలో శాంతిభద్రతలు ఒకప్పుడు బాగుండేవని గత 15నెలలలో తొమ్మిది పట్టణాలో మతకలహాలు జరిగాయని ఎంఎంటిఎస్‌లో మహిళపై అత్యాచారయత్నం జరిగాయని అన్నారు. డయల్ 100కు ఫోన్‌చేస్తే ఒకప్పుడు స్పందించి సగటున ఆరు నిమిషాల్లో బాధితుడికి పోలీసులు అందుబాటులో ఉండేవారని ఇప్పుడు వాహనాలలో ఇంధనం కూడా కొరత కావడంతో స్పందన కరువైందని ఆవేదనచెందారు. నార్కొటిక్ నేరాలు పెరిగిపోతున్నాయని ఆవేదనచెందారు.ఎల్ఆర్ఎస్ ఫ్రీగా చేయాలని సూచించారు.మేనిఫెస్టోలో ఎల్ఆర్ఎస్ ఫ్రీగా చేస్తామని పెట్టారని పలు సభల్లో కూడా అప్పుడు ప్రజలను చెల్లించవద్దని కోరారని ఇప్పుడు కాంగ్రెస్ దోచుకోవడానికి యత్నిస్తున్నదని విమర్శించారు.15నెలలలో ఇందిరమ్మ ఇళ్ళకోసం 15 ఇటుకలుకూడా పేర్చలేదని పల్లా అపహాస్యం చేశారు.





మొగిలి సునీతారావుకు మెమెంటో అందిస్తున్న ఎఐసిసి నాయకులు

## ఢిల్లీలో సునీతారావుకు ఘనంగా సన్మానం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ఢిల్లీలో ఎఐసిసి ఇంద్ర కాంగ్రెస్ భవనంలో ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ బుధవారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు కు సన్మానం చేశారు. సభ్యత్వ నమోదులో మొదటి స్థానం నిలిపినందుకు సునీత అవార్డు అందుకున్నారు. మహిళా కాంగ్రెస్ మెంబర్‌షిప్ తెలంగాణలో ఒక లక్షా ఆరువందల సభ్యత్వాలు చేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ భారతదేశంలో రాష్ట్రాల కంటే మొదటి స్థానంలో నిలిపారని అల్కాలంబా ఈ సందర్భంగా అన్నారు.కాంగ్రెస్ భావాజాలం మహిళల్లో విస్తరింపచేయాలని ఆమె కోరారు. తెలంగాణ మార్గంలో ఇతర రాష్ట్ర కమిటిలు కూడా సంస్థాగత అభివృద్ధికి కృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా మొగిలి సునీత రావు మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ సంస్థాగతం బలోపేతానికి సభ్యత్వాలు చేసిన ప్రతి ఒక్క చెల్లెకు అభినందనలు తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు భరోసా మృగ్యం

### 28న జిల్లా కేంద్రాల్లో రైతు సత్యాగ్రహదీక్ష

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వరంగల్‌లో రైతు డిక్లరేషన్ పేరుతో ఎన్నో వాగ్దానాలు చేశారని, కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క వాగ్ధానం కూడా నెరవేర్చలేదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, అరచేతిలో వైకుంఠం చూపించి, రైతులను మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంతకంటే మోసకారిగా మారిందన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ 64 లక్షల మంది రైతులు పంట రుణాలు తీసుకున్నారని అన్నారు. అయితే 25 లక్షల మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మిగతా రైతులకు రుణమాఫీ చేయాలి. లేదంటే అసెంబ్లీ సాక్షిగా రైతులకు క్షమాపణ చెప్పాలి. లేదంటే రైతులు క్షమించరు అన్నారు. ఎన్నికలకు ముందు రూ. 15 వేల రైతు భరోసా పేరు ఇస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక మాటమార్చి ఎకరానికి రూ. 12 వేలు రెండు విడతలుగా ఇస్తామని చెప్పినప్పటి ఇంతవరకు రైతులకు పెట్టుబడి సాయం అందలేదన్నారు. రైతు భరోసాపై ఉపసంఘం కేవలం సాగుచేసే భూములకే రైతు భరోసా సాయం అందిస్తామని చెప్పిందని, రాష్ట్ర ప్రభుత్వం కాల యాపనతో రైతులను ఇబ్బంది పెడుతుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు భరోసా లేకుండా పోయింద న్నారు. రైతులందరికీ రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. ఇప్పటి వరకు ఎంతమందికి రైతు కూలీలకు సాయం అందించారని ప్రశ్నించారు. 14 పంటలకు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్నారు. ఇప్పుడు సన్నవడ్లకే బోనస్ ఇస్తమని చెప్తున్నారు. కానీ ఇంతవరకు రైతులకు బోనస్ ఇవ్వకుండా ఎగ్గొట్టిందన్నారు. కేంద్రప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి రూ. 2320 కనీస మద్దతు ధర నిర్ణయించి, రైతులకు అండగా నిలుస్తుం దన్నారు. క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధర రూ.2,320తో పాటు మండీ హమాలీ చార్జెస్, ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు, ఐకేపీ సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులకు కమీషన్, గోడౌన్లకు ఛార్జీలు, ప్రభుత్వ అధికారులకు ఛార్జీలు, వడ్ల బస్తాలకు, గన్నీ బ్యాగులకు ఇలా ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నదని, మరి రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇచ్చి ఎందుకు ధాన్యం కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తీరుతో రైతులు రైస్ మిల్లుల దగ్గర కేవలం రూ. 2 వేల కంటే తక్కువ ధరకే క్వింటాలు ధాన్యాన్ని అమ్ముకుని నష్టపోతున్నారన్నారు. మార్చి 28వ తేదీన ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తుందన్నారు. రైతులు పెద్దఎత్తున పాల్గొని ఈ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. డీలిమిటేషన్ వల్ల దక్షిణ బారతదేశం నష్టపోతోందంటూ కేంద్రంపై అనవసర ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు.



బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి



ప్రసంగిస్తున్న మహాసహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు

## తెలుగు భాషకు పద్యమే సౌందర్యం

### ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 26, ప్రభాతవార్త:** తెలుగు భాషకు పద్యం సౌందర్యమని విఖ్యాత ప్రవచన కర్త పద్మశ్రీ గరికపాటి నరసింహారావు అన్నారు. తెలుగు పద్య నాటకలలో పద్యం సందేశం నీతితో కూడి ఉంటాయన్నారు. బుధవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై శ్రీ రామకృష్ణా నాట్యమండలి ఐదు దశాబ్దాల వేడుకల ప్రపంచ రంగస్థల దినోత్సవం పురస్కరించుకొని 'నవ జీవితం లో నాటక పద్యం' అంశం పై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. ప్రస్తుతం ఐటి కంపెనీలు యువతను మరయంత్రాలుగా మార్చయని, కృష్ణ రాయబారంలోని పద్యాలతో అన్వయించి చెప్పారు. కొడుకు బెట్టింగ్‌లో లక్షలు నష్టపోతే తండ్రి తన దాచుకున్న డబ్బును ఇచ్చిన వార్తను ఉదహరిస్తూ చింతామణి నాటకంలోని పద్యాలను చెప్పి తండ్రి ప్రేమ వివరించారు. డాక్టర్ రంగస్థల కళా కారుడు, సివిఎన్ కృష్ణ ఆధునిక నాటక వికాసం అంశం పై ప్రసంగం చేశారు. నిర్మలా నృత్య నికేతన్ విద్యార్థులు కూచిపూడి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. మాస్టర్ సాయి శంకర్ భారతీయుడు ఏక పాత్ర అభినయం చేశారు. తొలుత శరణ్ కౌశిక్ వేద పఠనం చేశారు. రంగస్థల ప్రముఖుడు డాక్టర్ జొన్నలగడ్డ జగన్ మోహనరావు స్వాగతం పలికిన వేదిక పై శ్రవణ్ కుమార్, మల్లెల సాయి శివరాం, ఆదిలక్ష్మి కల్యాణి, లక్ష్మికాంతశర్మ, దొంతి జంగయ్య గౌడ్ తదితరులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి సంస్థ నిర్వాహకులను అభినందించారు.

# 2035 నాటికి 40 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

### ఉచిత కరెంటు కోసం ఇప్పటివరకు డిస్కం సంస్థలకు 1,922.31 కోట్ల చెల్లింపు

### అసెంబ్లీలో విద్యుత్ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా డిప్యూటీసిఎం భట్టి విక్రమార్క



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 26:** రాష్ట్రంలో ఊహించని రీతిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ అవసరాలను తీర్చడానికి ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు సంస్కరణలు చేపట్టి కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకొని నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేస్తున్నామని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు, అసెంబ్లీలో విద్యుత్ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు.2021 నాటికి 13,668 మెగావాట్ల పిక్ డిమాండ్ ఉండగా 2021-22 నాటికి 14160 మెగావాట్ల పిక్ డిమాండ్ కు చేరుకున్నది.2022-23 నాటికి 15,497 మెగావాట్ల పిక్ డిమాండ్ కు పెరిగింది ఈ సంవత్సరం మార్చి నెలలో 17,162 మెగావాట్ల పిక్ డిమాండ్‌కు పెరిగినప్పటికీ ముందస్తుగా తీసుకున్న చర్యలు, సంస్కరణల వల్ల ఎటువంటి ఇబ్బంది లేకుండా, కరెంటు ట్రిప్పు కాకుండా, కరెంటు కట్ లేకుండా, నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని విద్యుత్తు లబ్ధిదారులకు 24/7 నిరంతరంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడానికి కృషి చేస్తున్న విద్యుత్తు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందనలు తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన క్లస్టర్స్ ఏర్పాటు, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, హైటెక్ సిటీ పరిధిలో విస్తరిస్తున్న ఐటీ సెక్టర్, రాష్ట్రానికి కొత్తగా వస్తున్న డేటా సెంటర్స్ ఏర్పాటుతో భవిష్యత్తులో రాష్ట్రంలో విద్యుత్ అవసరాలు మరింత పెరగనున్నాయన్నారు. 2029-30 నాటికి గరిష్ట డిమాండ్ 24,215 మెగావాట్లు, 2034-35 నాటికి 31,809 మెగావాట్ల గరిష్ట డిమాండ్ ఉంటుందని కేంద్రం నుంచి వచ్చిన అంచనాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్ మిషన్, డిస్కంల బలోపేతానికి అనేక కార్యక్రమాలు తీసుకొని ముందుకు వెళ్తున్నాం. రాజస్థాన్ లో విద్యుత్ శక్తి ఉత్పత్తికి సింగరేణి ఆధ్వర్యంలో సోలార్, థర్మల్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయడానికి అక్కడి ప్రభుత్వంతో ఎంఓయు చేసుకున్నామన్నారు.వైటిపి ఎస్‌కు సింగరేణి నుంచి బొగ్గు రవాణా చేయడానికి కావలసిన వ్యవస్థ కూడా లేకపోవడంతో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత క్యాలెండర్ ఫిక్స్ చేసి ప్రతి వారం సమీక్ష చేసి రైల్వే పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి బొగ్గు సరఫరా చేసే రైలు ప్రారంభించాంపీక్ అవర్ లో జల విద్యుత్ ను పెంచుకోవడానికి రివర్స్ పంపింగ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేపట్టి రాష్ట్రానికి కావలసిన విద్యుత్ అవసరాలు తీర్చుతున్నాని పేర్కొన్నారు.శంకర్‌పల్లిలో బ్యాటరీ విద్యుత్ నిలువలు పెంచడానికి టెండర్లు పిలిచాం.పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ తట్టుకునే విధంగా ట్రాన్స్మిషన్ సబ్ స్టేషన్ లను బలోపేతం చేశామని తెలిపారు. ట్రాన్స్మిషన్ డిస్ట్రిబ్యూషన్‌ను అభివృద్ధి చేసుకోవడం వల్లనే ప్రస్తుతం ట్రిప్ కాకుండా కరెంటును నిరంతరంగా సరఫరా చేస్తున్నాం ప్రతి 15 రోజులకు ఒకసారి ఎస్పీడీసీఎల్ ఎన్పీడీసీఎల్ జెన్కో ట్రాన్స్కో అధికారులతో సమీక్ష చేసి సమ్మర్ యాక్షన్ ప్లాన్ ముందస్తుగా తయారు చేసుకోవడం వలన ఇప్పుడు పెరిగిన పిక్ డిమాండ్‌ను తట్టుకున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సబ్సిడీ, ఉచిత కరెంటుకు సంబంధించిన డబ్బులను ప్రతినెల డిస్కంలకు చెల్లించి వాటిని బలోపేతం చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఒక కోటి 94 లక్షల 61వేల 511 విద్యుత్ కనెక్షన్లు ఉండగా 29 లక్షల 14 వేల 692 వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా అందిస్తున్న కరెంటుకు సంబంధించి ఇప్పటి వరకు డిస్కం సంస్థలకు 1922.31 కోట్ల రూపాయలను ఆర్థిక శాఖ చెల్లించింది. రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చడానికి న్యూ ఎనర్జీ పాలసీని ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చింది. 2030 నాటికి 20వేల మెగావాట్లు, 2035 నాటికి 40 వేల మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో న్యూ ఎనర్జీ పాలసీ తీసుకురావడం వల్ల రాష్ట్రానికి లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ సంస్థలు మన ప్రభుత్వంతో ఎంఓయు చేసుకున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో వెయ్యి మెగావాట్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి సెర్ప్ ఎనర్జీ శాఖల మధ్యన ఎంఓయూ చేశామన్నారు. మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి కావలసిన సహకారం అందించి వారు ఉత్పత్తి చేసిన కరెంటును ప్రభుత్వమే కొనుగోలు చేసి వచ్చిన లాభాలతో మహిళలు ఆర్థికంగా నిలుదొక్కుకోవడానికి వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని రైతులకు పంటతో పాటు పవర్‌తో కూడా ఆదాయం రావాలని వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల వద్ద ఉన్న ఖాళీ స్థలంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి, వాటర్ బాడీలో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడానికి,సింగరేణి బొగ్గు బావుల్లో పంపుడ్ స్టోరేజ్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కార్యచరణ ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు పోతున్నదన్నారు. డ్రిప్స్, స్ప్రింకర్స్ ఇచ్చి హార్టికల్చరల్ పంటలు సాగు చేయడానికి ప్రోత్సహిస్తాం ప్రభుత్వ, దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఖాళీగా ఉన్న భూములను గుర్తించి అక్కడ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురి కాకుండా వాటిపైన రూఫ్ సోలార్ ఉత్పత్తికి కార్యాచరణ ప్రణాళికను తయారు చేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు విద్యుత్ సేవలు సులభతరంగా పొందడానికి కన్స్యూమర్ యాప్, వెబ్సైట్ను ప్రారంభిస్తాం. విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేస్తూనే ఉద్యోగులను కూడా పెంచుతున్నామన్నారు.



## దక్షిణకొరియా కార్చిచ్చులో 24 మంది మృతి

సియోల్, మార్చి 26: దక్షిణకొరియాలో సంభవించిన దట్టమైన కార్చిచ్చు కారణంగా ఇప్పటివరకూ 24 మంది మృతిచెందారు. శతాబ్దాలనాటి బౌద్ధ దేవాలయం కూడా ధ్వంసం అయింది. ఇంటీరియర్ సేఫ్టీ మినిస్ట్రీ ప్రస్తుత పరిస్థితిపై ఓ రిపోర్టును విడుదలచేసింది. దానిప్రకారం పొడిగాలుల కారణంగా మంటలు వేగంగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తోంది. దీని కారణంగా వాటిని అదుపుచేయడంలో అధికారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దాదాపు 24 మంది మృతిచెందగా మరో 26 మంది గాయపడ్డారు. ఇక మంటలు ఆర్పేందుకు వెళ్లిన హెలికాప్టర్‌కూలిపోగా అందులోని పైలట్ మృతిచెందారు. ఉయిసాంగ్ కౌంటీలో మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. దీంతో 1300 సంవత్సరాలనాటి పురాతన గౌన్సా దేవాలయం కాలిపోయింది. ఆలయంలోని కళాఖండాలతోసహా పలు విగ్రహాలను ముందే ఇతర దేవాలయాలకు తరలించినట్లస్థానిక అధికారులు తెలిపారు. ఈ కార్చిచ్చును ఆర్పేందుకు పదివేలమందికిపైగా అగ్నిమాపక సిబ్బంది పౌరసేవలకులు శ్రమిస్తున్నారు. కార్చిచ్చు వల్ల బుధవారం నాటికి 43 వేల ఎకరాలు కాలి బూడిద అయ్యాయని అధికారులు తెలిపారు. స్థానికులందరినీ ఖాళీచేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీచేసారు.మంటలుప్రస్తుతం 68శాతం అదుపులోకి వచ్చాయన్నారు. ఉత్తర దక్షిణ జియోంగ్‌సాంగ్, ఉల్సాన్ నగరంలోని అనేక ప్రాంతాల్లో మాత్రం మంటలు చురుకుగా వ్యాపిస్తున్నాయి. దక్షిణ కొరియా ప్రధానమంత్రి తాత్కాలిక అధ్యక్షుడు హాన్‌డాక్‌సూ స్పందించారు. అత్యంత ఘోరమైన విపత్తు అని ఈ మంటలకారణంగా అపూర్వమైన నష్టం ఏర్పడిందన్నారు.

## ఐపిఎల్‌సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ బోణీ

### ఎనిమిది వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్ ఓటమి

**గువాహతి, మార్చి 26:** ఐపిఎల్ 2025సీజన్‌లో కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బోణీ కొట్టింది రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారంజరిగిన మ్యాచ్‌లో కెకెఆర్ ఎనిమిది వికెట్ల తేడాతో గెలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్‌హోదాలో ఈసీజన్ ఆడుతున్న కెకెఆర్ ఆరంభ పోరులోఆర్సీబీచేతిలో చిత్తుగా ఓడిన సంగతి తెలిసిందే. రాజస్థాన్ రాయల్స్‌పై ఆల్‌రౌండ్‌షోతో అదరగొట్టి విజయం సాధించింది. 152 పరుగుల లక్ష్యాన్ని 17.3 ఓవర్లలోనే ఛేదించి విజయం అందుకుంది. క్వింటన్ డీకాక్ 61 బంతుల్లో ఎనిమిది ఫోర్లు ఆరు సిక్సులతో మొత్తం 97 పరుగులుచేసి ఔరా అనిపించాడు. కెకెఆర్ జట్టును ముందుండి నడిపించాడు. రఘువంశి 17 బంతుల్లో రెండుఫోర్లుతో 22 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రాజస్థాన్ బౌలర్లు పెద్దగా ప్రభావంచూపించలేకపోయారు. కష్టంగా ఉన్న పిచ్‌పై 152 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కెకెఆర్‌కు క్వింటన్‌డీకాక్ శుభారంభం చేసాడు. మొయిన్ ఆలీ ఐదు పరుగులేచేసి ఇబ్బందిపడినా డీకాక్ మాత్రం స్వేచ్ఛగా షాట్స్ ఆడాడు. తొలి వికెట్‌కు 41 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. అనంతరం ఆలీ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత వచ్చిన రహానె 18తో కలిసి డీకాక్ కెకెఆర్‌ను లక్ష్యందిశగా నడిపించాడు. అయితే షాట్‌కు ప్రయత్నించి రహానె ఔట్ అయ్యాడు. ఆ తర్వాత రఘువంశితో కలిసి డికాక్ కెకెఆర్‌ను గెలిపించాడు.



అంతకు ముందు టాస్‌ఓ డి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 151పరుగులుచేసింది. ధ్రువ్ జురైల్ 28 బంతుల్లో 33పరుగులు చేసాడు. ఐదు ఫోర్లు కూడా బాది టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. యశస్విజైస్వాల్ 29, రియాన్‌పరాగ్ 25 పరుగులతో రాణించారు. కెకెఆర్ బౌలర్లలో వరుణ్‌చక్రవర్తి మొయిన్ ఆలీ, వైభవ్ అరోరా, హర్షిత్‌రాణాలకు చెరొక రెండు వికెట్లు లభించాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్‌కు శుభారంభం రాలేదు. ఆరంభంలోనే సంజూశాంసన్ 13పరుగులవద్ద డౌన్ అయ్యాడు. ఆ తర్వాతజైస్వాల్, పరాగ్‌లు కాసేపు క్రీజులో నిలిచారు. అయితే స్పిన్నర్ల రాకతో వీరిద్దరూ పెవిలియన్‌కు చేరారు. ధ్రువ్‌జురైల్‌మాత్రమే ఒంటరి పోరాటం చేసాడు.పిచ్‌స్లోగా ఉండటంతో బంతి బ్యాట్‌మీదికి రాలేదు. ఈ పిచ్‌పై 151 పరుగులు కూడా కష్టమే అనిపించింది. ఆర్సీబీ మ్యాతచ్‌లో ఏమాత్రం ప్రభావంచూపించని వరుణ్‌చక్రవర్తి ఈ మ్యాచ్‌లో అద్భుతంగా రాణించాడు. 4 ఓవర్లలో 17 పరుగులుమాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీసాడు. మొత్తంగాచూస్తే రాజస్థాన్ రాయల్స్ భారీ స్కోరుచేయకుండా కెకెఆర్ బౌలర్లు అడ్డుకోగలిగారు.

## గతం కంటే అధిక రేట్లకు విద్యుత్ కొనుగోళ్లు

### పోలీస్ స్టేషన్లలో భూ సెటిల్‌మెంట్లు

### అసెంబ్లీలో ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ అసహనం

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** డిమాండ్ పేరుతో తెలంగాణ విద్యుత్ సంస్థలు కొనుగోలు చేస్తున్న కరెంట్‌కు గతం కంటే ఎక్కువ రేటు పెడుతున్నాయని ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. శాసనసభలో వివిధ పద్దులపై బుధవారం జరిగిన చర్చలో ఆయన పాల్గొంటూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను కాంగ్రెస్ కొనసాగిస్తోందని విమర్శించారు. అధిక ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నా ఎవరూ ప్రశ్నించట్లేదని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇలా అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నా ఎందుకు విద్యుత్ సంస్థలను ప్రశ్నించడం లేదని నిలదీశారు. గతంలో కంటే విద్యుత్ ధరలను పెంచి కొనుగోళ్లు జరుగుతూనే ఉన్నాయని, ఇది మాత్రం ఎవరికీ ఎందుకు కనిపించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ శాఖల నుండి భారీ ఎత్తున విద్యుత్ బకాయిలు రావాల్సి ఉందని, వాటిని ఎందుకు చెల్లించట్లేదని సర్కార్‌ను ప్రశ్నించారు. పాతబస్తీలో విద్యుత్ వినియోగానికి సంబంధించి నష్టాలు వస్తున్నట్లు పదేపదే చెబుతున్నారన్నారు. కాని, ఇబ్రహీంబాగ్లో హైటెన్షన్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు ఐదెకరాలు కావాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లేదని తెలిపారు.



ఇక రాష్ట్రంలో నేరాల సంఖ్య ఏటా పెరుగుతూనే ఉందని, ఎవరు నేరస్థులు, ఎవరు కాదనేది పోలీసులకు పూర్తిగా తెలుసునన్నారు. పోలీస్ స్టేషన్లలో సెటిల్ మెంట్లు జరుగుతున్నాయని, ప్రధానంగా భూవివాదాల పరిష్కారంలో తలమునకలయ్యాయని తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీస్‌స్టేషన్లు భూవివాదాల పరిష్కారంలో నిమగ్నమై ఉండడం వల్లే నేరాలు పెరుగుతున్నాయని, ఇకనైనా పోలీసులు ఆ పంచాయితీలు పక్కన పెట్టి శాంతిభద్రతల పరిరక్షణ చేపట్టేలా చూడాలని చెప్పారు. రాష్ట్రంలో క్రైమ్ రేటు పెరిగిందన్నారు. ఇదే సమయంలో మహిళలపై అకృత్యాలు సంఘటనలు కూడా ఎక్కువయ్యాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అలాగే కొత్త రేషన్ కార్డులు, ఇళ్ల రాక దరఖాస్తు చేసుకుని వాటి కోసం పేద వర్గాలు ఎదురు చూస్తున్నాయని తెలిపారు.

## సమాజ్‌వాది ఎంపి ఇంటిపై 'కర్ణిసేన' దాడులు

**లక్నో, మార్చి 26:** సమాజ్‌వాదిపార్టీ రాజ్యసభ ఎంపి రామ్‌జీలాల్‌సుమన్ ఆగ్రానివాసంపై సుమారు వెయ్యిమందికిపైగా కర్ణిసేన కార్యకర్తలు దాడిచేసారు. ఇంటి ఆవరణలో ఉన్న పార్కింగ్ ప్రాంతం మొత్తం ధ్వంసంచేసారు.సమీపంలోని కార్లను కూడా ధ్వంసంచేసారు. కర్ణిసేన రాజు రాణాసంఘా ఒక ద్రోహి అని ఎంపి చేసిన వ్యాఖ్యలే వీరి నిరసనకు కారణమని తేలింది. ఒక బుల్‌డోజర్‌తో సహా ఆప్రాంతానికి వచ్చిన కర్ణిసేన కార్యకర్తలు జైశ్రీరామ్ అంటూ నినాదాలుచేస్తూ రాళ్లురువ్వారు. దాడిసమయంలో ఎంపి ఢిల్లీలో పార్లమెంటు సమావేశాల్లో ఉన్నారు. ఎంపి నివాసానికి సమీపంలోనే యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ముఖ్యఅతిథిగా జరిగిన కార్యక్రమం సందర్భంగానే ఈ దాడులుజరిగాయి. ఎస్‌పి ఎంపి సుమన్ రాజ్‌పుత్ రాజు రాణాసంగా దేశభక్తి చరిత్ర అనుమానాస్పదమని ప్రశ్నించారు. ముఘల్‌చక్రవర్తులు బాబర్, ఔరంగజేబ్ వంటి వారి ఉగ్రవాద చర్యలపై మాట్లాడిన సుమన్ భారతీయ ముస్లింలు బాబర్‌ను ఆదర్శంగా భావించబోరన్నారు. రాజ్‌పుత్‌రాజు రాణాసంగా బాబర్‌ను ఇబ్రహీం లోధిని ఓడించేందుకు ఆహ్వానించాడన్నారు. అలాంటిసమయంలో ఇపుడు రాణాసంగా దేశద్రోహి కాదా అని ఆయన ప్రశ్నించారు. సుమన్ వ్యాఖ్యలపై హిందూ వాద సంస్థలనుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురయింది. విశ్వహిందూపరిషత్ కర్ణిసేనలనుంచి తీవ్రనిరసన వ్యక్తం అయింది. దాడిసమయానికి ఆప్రాంతానికి సమాజ్‌వాది పార్టీ కార్యకర్తలుకూడా చేరారు. కర్ణిసేన కార్యకర్తలతో ఘర్షణకు దిగారు. ఇరుపక్షాలను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠిఛార్జిచేసారు. కొంతమందిని పోలీసులు అదుపులోకి కూడా తీసుకున్నారు. అదనపు పోలీస్ బలగాలను తరలించారు. ఎస్‌హెచ్‌ఓ అలోక్‌కుమార్ మాట్లాడుతూ కొన్ని అరెస్టులు కూడాచేసామని, ప్రస్తుతంపరిస్తితి అదుపులోకి వచ్చిందన్నారు.

## నిరంతరాయంగా ఊటనీరు పంపింగ్

### 5 పంపింగ్ స్టేషన్‌ల ద్వారా నిమిషానికి 3 600 లీటర్ నీటిని కృష్ణా నదిలోకి

### కొనసాగుతున్న మట్టి తవ్వకాలు

### సమీక్షిస్తున్న కలెక్టర్ సంతోష్



సహాయక చర్యల్లో పాల్గొన్న రెస్క్యూ సిబ్బంది

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 26, ప్రభాతవార్త:** బుధవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సహాయక చర్యల పర్యవేక్షణ కొరకు నియమించబడిన ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి,(ఐఎఎస్) ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరి 22వ తేదీన ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో జరిగిన ప్రమాదంలో మొత్తం ఎనిమిది మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకోగా, ఇద్దరి మృతదేహాలను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు, మిగిలిన ఆరుగురి కోసం సహాయక చర్యలను వేగవంతం చేయడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల సహాయక బృందాలు నిరంతరం పూర్తి స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, 4 ఎస్కేవేటర్లతో మట్టి తవ్వకాలు కొనసాగిస్తు, మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటికి తరలి స్తున్నట్లు, మట్టి తవ్వ కాలకు అడ్డు పడుతున్న టీబీఎం భాగాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. నిరంతరాయంగా వస్తున్న ఊట నీటిని టన్నెల్ లోపల 2.5 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 150 హెచ్‌పి సామర్థం గల 5 పంపింగ్ స్టేషన్‌ల ద్వారా నిమిషానికి 3600 లీటర్ నీటిని కృష్ణా నదిలోకి పంపుతున్నట్లు తెలియజేశారు. ఉన్నత స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో వుంటూ సహాయక బృందాలకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు వివరించారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు 24 గంటలపాటు నిరంతరం సహాయక బృందాలు శ్రమిస్తున్నయని, మట్టి తవ్వకాల అనంతరం లోకో ట్రాక్‌ను పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో, ఆర్మీ అధికారి వికాస్ సింగ్ ,ఎన్‌డిఆర్ఎఫ్, అధికారులు డా. హరీష్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, నాగర్ కర్నూల్ ఆర్డిఓ సురేష్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్, జె పి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలతో రైతులు అల్లాడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతులు సమస్యలతో అల్లాడుతుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం వీటిని పట్టించుకోవడం లేదని, అసెంబ్లీ వేదికగా బిజెపి శాసనసభ్యులు రైతుల సమస్యలపై ప్రస్తావిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా బిజెపి నాయకులు జిల్లాల వారీగా పర్యటిస్తూ రైతుల సమస్యలు తెలుసుకుంటున్నారన్నారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ భీమా యోజనను అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు. ఎన్నికల వేళ ప్రత్యేక భీమాతో పంటల భీమా పథకం తీసుకొస్తామని చెప్పారు. ఇంతవరకు అమలుకు నోచుకోలేదున్నారు. రైతుల ప్రయోజనాల కోసం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు, రైతులకు ప్రయోజనాల కోసం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సుమారు 8 జిల్లా కలెక్టర్‌ల దగ్గర రైతు సత్యాగ్రహ దీక్ష చేస్తున్నామని అన్నారు. మార్చి 28వ తేదీన ఉమ్మడి జిల్లాల్లో కలెక్టరేట్ల ఎదుట ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు సత్యాగ్రహ దీక్ష చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రూ. 2లక్షల రుణమాఫీ పూర్తికాలేదు, రైతు భరోసా నిధులు ఇవ్వడం లేదు, కౌలు రైతులకు సాయం మాటలకే పరిమితమైంది, పంటలకు బోనస్ ఇవ్వడం లేదన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని కాపాడే ప్రయత్నం చేస్తోంది.

రైతుల సమస్యలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో కుస్తీ పడినట్లు నటిస్తూ, స్టాలిన్ ఇంట్లో దోస్తీ కట్టాయి. కెటిఆర్‌కు రాములవారి తలంబ్రాలకు, అక్షింతలకు తేడా తెలియకుండా హేళనగా, హిందూ సమాజాన్ని అవమానించేలా మాట్లాడుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను చర్చకు రాకుండా చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడుతూ, ప్రజాదృష్టిని మరల్చుతుందన్నారు. బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతుల పక్షాన కొట్లాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేంత వరకు, రైతుల పక్షాన శాంతియుతంగా నిరసనలు, ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యలపై దుమారం

### పోడియం వద్ద ఎంఐఎం, బిఆర్ఎస్ ఆందోళన

## అసెంబ్లీలో రచ్చ రచ్చ

**హైదరాబాద్, మార్చి 26, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ ఫిరాయింపులపై చేసిన వ్యాఖ్యలపై అసెంబ్లీలో తీవ్ర దుమారం రేగింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం సుప్రీంకోర్టులో ఉందని, కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా మాట్లాడుతారని బుధవారం అసెంబ్లీలో ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం సభలో ఆందోళనకు దిగాయి. స్పీకర్ పోడియం ఎదుట బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టును అవమానించేలా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. ఈ విషయంలో తెలంగాణ అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ కోర్టు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సీఎం సభలో ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. వెంటనే కలగజేసుకున్న శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాల నిరసనలను తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి కోర్టు తీర్పు గురించి మాట్లాడలేదని, కేవలం ఫిరాయింపుల విషయంలో గతంలో మాదిరిగానే వ్యవహరిస్తామని అన్నారని వివరణ ఇచ్చారు. సీఎం మాట్లాడిన దాంట్లో తప్పేమి లేదని, ఉప ఎన్నికలు వస్తాయని బయట బీఆర్ఎస్ నాయకులు చేస్తోన్న బెదిరింపుల గురించి మాత్రమే మాట్లారని శ్రీధర్ స్పష్టత ఇచ్చారు.

మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ పార్లమెంట్లో కూడా ఇలాంటి అంశంపై చర్చ జరుగుతోందని పేర్కొన్నారు. జ్యుడీషియరీని విమర్శించే హక్కు పార్లమెంట్‌లో కూడా ఉంటుందని అన్నారు. మంత్రుల వివరణతో సంతృప్తి చెందని బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు నిరసన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. అంతకుముందు సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ నేతలు గగ్గోలు పెడుతున్నారన్నారు. ప్రతిరోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 2014 నుంచి 2024 వరకు రాష్ట్రంలో ఎలాంటి సంప్రదాయం ఉందో అదే సంప్రదాయాన్ని.తాము ఫాలో అవుతున్నామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ మంత్రి పదవులు ఇచ్చిందని, తాము ఎలాంటి పదవులు ఇవ్వడం లేదని చెప్పారు. వాళ్ల అడుగుజాడల్లో మేం నడవడం లేదని, ప్రతి రోజు ఉప ఎన్నికలు వస్తాయని ప్రచారం చేస్తుండటం సరికాదని తెలిపారు. ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉందని, తెలంగాణలో ఎలాంటి ఉప ఎన్నికలు రావవని వ్యాఖ్యానించారు. దీనిపై ఎమ్మెల్యేలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తమ దృష్టి ఉప ఎన్నికలపై లేదని, అభివృద్ధిపైనే ఉందని వివరించారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రంగా స్పందిస్తూ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తారు. ముఖ్యమంత్రి మాట్లాడేటప్పుడు ఈ హౌజ్‌కు ఇమ్యూనిటీ ఉంది, ఈ హౌజ్‌లో కోర్టుల గురించి కూడా ఏదైనా మాట్లాడొచ్చు అని ఆయన అనడం సరికాదని ఈ సందర్భంగా హరీశ్‌రావు అభ్యంతరం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నటువంటి విషయాన్ని సభలో మాట్లాడకూడదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టును అవమానించేలా మాట్లాడారని హరీశ్‌రావు ఆరోపించారు. వీటిపై మంత్రులు వివరణ ఇచ్చిన తదుపరి సభలో మాట్లాడేందుకు అవకాశం తమకు ఇవ్వాలంటూ ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. అయితే అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వకపోడంతో స్పీకర్ పోడియం వద్ద బీఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు.

# హీరోయిన్లపై తగ్గని వివక్ష.. ఇండస్ట్రీలో ఆడేసుకుంటారు'




బాలీవుడ్, టాలీవుడ్‌లో వరుస చిత్రాలతో చేస్తున్న తమన్నా తన కెరియర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. కాస్త రూటు మార్చి గ్లామర్ మెరుపులతో రచ్చచేస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే బోల్డ్ యాక్టింగ్‌తో అభిమానులతో పాటు నార్మల్ ఆడియన్స్ మతులు పోగొట్టింది. అప్పటివరకు టాలీవుడ్‌లో క్లీన్ హీరోయిన్‌గా మంచి పేరు తెచ్చుకున్న తమన్నా భాటియా బాలీవుడ్లో అడిగిపెట్టి సంచలనంగా మారింది. లస్ట్ స్టోరీస్ 2, జీకర్దా, వంటి సినిమాలు సిరీస్‌లతో ఆడియన్స్ మైండ్ పోగొట్టింది. తన రూమర్డ్ బాయ్ ఫ్రెండ్ విజయ్ వర్మతో ఈ హాట్ టాపిక్‌గా మారింది. ఇక తమన్నా మాట్లాడిన విషయానికి వస్తే, చిత్ర పరిశ్రమలో హీరోయిన్లపై వివక్ష కొనసాగుతుందని ఆమె అభిప్రాయ పడ్డట్టు తెలుస్తుంది. హీరోయిన్లకు వేతనాలు ఇచ్చే విషయంలో పలువురు ఆడేసుకుంటున్నారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. మన సినిమాలకు ప్రస్తుతం మంచి పేరు దక్కుతున్నప్పటికీ, హీరోలకు దీటుగా హీరోయిన్లు పనిచేస్తున్నప్పటికీ సరైన వేతనం అందట్లేదు అన్నారు. హీరోలకు సమానంగా హీరోయిన్లకు కూడా పారితోషికాలు ఇవ్వడంలో పలు సంస్థలు వివక్ష చూపిస్తున్నాయని అభిప్రాయపడింది. అంతేకాదు మిగిలిన విషయాలోనూ లింగ వివక్ష కొనసాగు తూనే ఉందని మండిపడింది. మహిళలు తమ హక్కుల కోసం పోరాడాలని సూచించింది. ఇప్పటికైనా ఇండస్ట్రీలో హీరోయిన్లకు హీరోలతో సమాన వేతనాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరింది. హీరోలకు దీటుగా హీరోయిన్లకు క్రేజ్, మార్కెట్లో వారి సినిమాలకు డిమాండ్ ఉన్నప్పటికీ వేతన వ్యత్యాసంలో మాత్రం మార్పు రావడం లేదన్నారు. విమెన్ ఎంపవర్మెంట్ గురించి మాట్లాడుతున్న సందర్భంలో తమన్నా బాటియా ఇలాంటి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలు అన్ని రంగాల్లోనూ తమ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత తమపైనే ఉందని సూచించింది. అయితే తమన్నా వేతన వ్యత్యాసం పై మాత్రం అసంతృప్తిని వ్యక్తం చేసింది. అయితే తను టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ ఇండస్ట్రీలో పనిచేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో తను ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసిందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా ఇండస్ట్రీలో మాత్రం హీరోయిన్లకు వేతనాల్లో, గుర్తింపులో హీరోలకు ఇచ్చే స్థాయిలో మాత్రం ఉండడం లేదని తెలిపింది. చిత్ర పరిశ్రమలో కొనసాగుతున్న లింగ వివక్ష ద్వారా చాలామంది చాలా రకాలుగా అవకాశాలను కోల్పోతూ ఉన్నారని తన అభిప్రాయాన్ని తెలియజేసింది. ఇదిలా ఉంటే తమన్నా భాటియా రీసెంట్‌గా తన బాయ్ ఫ్రెండ్ విజయ్ వర్మతో బ్రేకప్ చేసుకుందని వార్తలు వచ్చాయి. కానీ హోలీ సెలబ్రేషన్స్‌లో వాళ్లు కలిసి కనిపించడంతో వారి రిలేషన్షిప్ పక్కా అని మరోసారి కన్ఫర్మ్ అయింది. తమన్నా భాటియా నెక్స్ట్ ఓదెల 2 చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి రచ్చ డైరెక్టర్ సంపత్ నంది ప్రొడ్యూస్ చేస్తుండటం విశేషం. ఓదేల రైల్వేస్టేషన్ కు ఇది సీక్వెల్. ఇప్పటికే టీజర్ కూడా విడుదలై మంచి రిజల్ట్‌ను అందు కుంది.

# నా కెరీర్లో కొత్త క్యారెక్టర్ 'రాబిన్‌హుడ్'

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథా నాయికగా నటించింది. వెంకీ కుడుములదర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్‌లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** ఇందులో నా పాత్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.


**మొదట ఈ సినిమాకి రష్మికని అనుకున్నారు కదా.. తర్వాత మీరు ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?** వరుస రిలీజ్ తర్వాత నా ఎడ్యుకేషన్ కోసం కొంత గ్యాప్ తీసుకోవాలని అనుకున్నాను. అలాంటి సమయంలో వెంకి కాల్ చేశారు. నిజానికి రష్మిక గారికి చాలా నచ్చిన క్యారెక్టర్ ఇది. డేట్స్ కుదరకపోవడం వల్ల చేయలేదు. పుష్ప షూటింగ్లో కలిసినప్పుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. నాకు కూడా చాలా నచ్చి చేశాను.

**నితిన్‌తో రెండోసారి కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?** నితిన్‌తో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్‌గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్ లాగా ఉంటారు. సినిమాపై టీమంతా చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మాకు చాలా టైం దొరికింది. ఈ సినిమాతో నితిన్ నాది హిట్ పెయిర్ అవుతుందనే నమ్మకం ఉంది.

**వెన్నెల కిషోర్, రాజేంద్రప్రసాద్ ట్రాక్ గురించి?** వెన్నెల కిషోర్ రాజేంద్రప్రసాద్ ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్‌గా ఉంటా యి. మొన్న సినిమా చూసినపుడు కూడా విపరీతంగా ఎంజాయ్‌చేశాం. రాజేంద్ర ప్రసాద్ గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. ఇందులో కామెడీ అదిరి పోతుంది.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి?** నేను మైత్రి ఫ్యామిలీలో ఉన్నానని చెప్పుకోవడం చాలా గర్వంగా ఉంటుంది. వారి బ్యానర్‌లో నటించడం చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా కంఫర్టబుల్‌గా చూసుకుంటారు ఇంట్లో సినిమా చేస్తే ఎలా ఉంటుందో అంత హ్యాపీగా ఉంటుంది.

**వరుసగా సినిమాలు చేస్తున్న మీరు.. ఒక ఏడాది గ్యాప్ ఇవ్వడానికి కారణం?** లాస్ట్ ఇయర్ నా నుంచి కంటి న్యూస్‌గా దాదాపు ప్రతి నెలకి ఒక రిలీజ్ ఉండేది. ఒక్కొక్క రోజుకి4, 5 షిఫ్టు పని చేశాను. అలా ప్లాన్ చేయడానికి కూడా కారణం నాఫైనల్ ఇయర్ ఉంది కాబట్టి. ఎడ్యుకేషన్‌లో ఫైనల్ ఇయర్‌లో ఉన్నాను కాబట్టి ఆ గ్యాప్‌ని ఫిల్ చేయడా నికి అలా ప్లాన్‌చేశాను. ఒక ఏడాది బ్రేక్ తీసుకుంటానని నాకు ముందు నుంచే అంచనా ఉంది.




## 'కన్నప్ప' మల్లు పాత్ర పోస్టర్ రిలీజ్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'కన్నప్ప' ఏప్రిల్ 25న థియేటర్లలోకి రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా.మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మించగా.. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కన్నప్ప పోస్టర్లు, టీజర్లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. ఈ క్రమంలో మంగళవారం నాడు రఘు బాబు పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప చిత్రంలో రఘు బాబు మల్లు అనే ఓ పాత్రను పోషించారు. ఈ కారెక్టర్‌ను రివీల్ చేస్తూ వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. రఘు బాబు ఈ పోస్టర్లో ఆగ్రహంగా కనిపిస్తున్నారు. చూస్తుంటే ఏదో యాక్షన్ సీన్‌కి రెడీ అవుతున్నట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే శివయ్యగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్‌ను, రుద్రుడిగా ప్రభాస్‌ను, మహదేవ శాస్త్రిగా మోహన్ బాబు పాత్రలకు సంబంధించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు కన్నప్ప టీం సంసిద్ధం అవుతోంది. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబో తోన్నారు.





## 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ విడుదల

ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్న మ్యాడ్ స్క్వేర్ చిత్ర ట్రైలర్ విడుదల తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం మ్యాడ్ స్క్వేర్. బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా వస్తున్న మ్యాడ్ స్క్వేర్‌పై ప్రకటనతోనే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ముఖ్యంగా టీజర్, అందులోని సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఇక ఇప్పుడు మ్యాడ్ స్క్వేర్‌పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో మ్యాడ్ స్క్వేర్ ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సినీ అభిమానుల సమక్షంలో ట్రైలర్‌ను విడుదల చేశారు. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ట్రైలర్ నవ్వులు పూయించింది. మొదటి భాగంతో పోలిస్తే రెట్టింపు వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నామని ట్రైలర్‌తో మరోసారి రుజువైంది. ట్రైలర్‌ను గమనిస్తే, మ్యాడ్ విజయానికి కారణమైన ప్రత్యేక శైలి హాస్యం, ప్రధాన పాత్రల అల్లరిని మ్యాడ్ స్క్వేర్‌లో కూడా చూడబోతున్నామని అర్థమవుతోంది. హాస్యాస్పదమైన సంభాషణలు మరియు విచిత్రమైన పరిస్థితులతో మ్యాడ్ స్క్వేర్ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసు కెళ్తుంది. అలాగే తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచింది. విడుదలైన నిమిషాల్లోనే ఈ ట్రైలర్ సామాజిక మాధ్య మాల్లో వైరల్‌గా మారింది. మ్యాడ్ స్క్వేర్ చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి, వచ్చార్రోయ్ పాటలు చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. ప్రముఖ ఛాయాగ్రాహకుడు శామ్‌దత్ అద్భుత కెమెరా పనితనం, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్ ప్రతిభ తోడై.. వెండితెరపై భారీ వినోదాన్ని అందించడానికి మ్యాడ్ స్క్వేర్ సిద్ధమైంది. మ్యాడ్ సినిమాతో థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించిన దర్శకుడు కళ్యాణ్ శంకర్, సీక్వెల్‌తో మరోసారి నవ్వుల విందుని అందించబోతు న్నారు. ప్రధాన పాత్రలు పోషించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం మొదటి భాగానికి మించిన అల్లరి చేయబోతున్నారు. మ్యాడ్ స్క్వేర్‌ను శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్య దేవర, సాయి సౌజన్య నిర్మిస్తు న్నారు. సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రేక్షకులు ఊహించిన దానికంటే ఎక్కువ వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్‌లో చూడబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. భారీ అంచనాల నడుమ 2025,మార్చి 28న థియేటర్లలో అడుగు పెట్టనుంది.

## బ్లాక్ డ్రెస్‌లో వైష్ణవి క్లాసీ లుక్స్



టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న తెలుగుమ్మాయిలలో వైష్ణవి చైతన్య ఒకరు. షార్ట్స్ ఫిల్మ్స్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ కథానాయికగా ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇప్పుడు వరుస చిత్రాలతో దూసుకుపోతుంది. ప్రస్తుతం వైష్ణవి చైతన్య ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. బేబీ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది వైష్ణవి చైతన్య. అంతకు ముందు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దుగుమ్మ.. హీరోయిన్‌గా తొలి సినిమాతోనే హిట్టు కొట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఓ రేంజ్ క్రేజ్ వచ్చేసింది. బేబీ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది వైష్ణవి చైతన్య. అంతకు ముందు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దు గుమ్మ.. హీరోయిన్‌గా తొలి సినిమాతోనే హిట్టు కొట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఓరేంజ్ క్రేజ్ వచ్చేసింది. బేబీ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలో బిజీగా మారిపోయింది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ మూవీలో నటిస్తుంది. ఇందులో వైష్ణవి లుక్ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన కిస్ సాంగ్ వైరలవుతుంది. బేబీ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలో బిజీగా మారిపోయింది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ మూవీలో నటి స్తుంది. ఇందులో వైష్ణవి లుక్ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన కిస్ సాంగ్ వైరలవుతుంది. జాక్ మూవీలో వైష్ణవి డ్యూయల్ రోల్ చేయబోతున్నట్లు సమాచారం. రెండు క్యారెక్టర్స్ డిఫరెంట్‌గా ఉండనున్నాయని టాక్. ఇక ఎప్పటిలాగే ఈ సినిమాలో తెలంగాణ యాసలో అదరగొట్టనున్నట్లు తెలుస్తోంది. అటు సినిమాలతో బిజీగా ఉన్న వైష్ణవి.. ఇప్పుడు ఇటు సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోషూట్స్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన పిక్స్ మెస్మరైజ్ చేస్తున్నాయి. అటు సినిమాలతో బిజీగా ఉన్న వైష్ణవి.. ఇప్పుడు ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫోటోషూట్స్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటుంది.




## 'కోర్ట్' సక్సెస్ సెలబ్రేషన్స్



నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్స్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ కోర్ట్ స్టేట్ వర్సెస్ ఎ నోబడీ. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. మార్చి 14న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్, హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో యునానిమస్ బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. పది రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 50 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసింది. ఈ నేపథ్యంలో టీం సెలబ్రేషన్ సక్సెస్ సెలబ్రేషన్స్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని చిత్ర యూనిట్‌కి షీల్డ్స్ బహుకరించి యూనిట్ అభినందించారు. చిత్ర యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక గ్రాండ్‌గా జరిగింది. ప్రస్తుతం కోర్ట్ సినిమా అన్ని చోట్ల సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది.

## స్టైలిష్ లుక్‌లో అంజలి..

టాలీవుడ్ ముద్దుగుమ్మ, తెలుగు అమ్మాయి అంజలి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీతో ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ప్రస్తుతం వరుస సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఫుల్ బిజీగా ఉన్న ఈ బ్యూటీ తాజాగా స్టైలిష్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. తన గ్లామర్‌తో మతిపోగొడుతుంది. బ్యూటీ అంజలి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫొటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదు. కానీ షాపింగ్ మాల్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. బ్యూటీ అంజలి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫొటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదు. కానీ షాపింగ్ మాల్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటన తో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత జర్నీ సినిమాతో తెలుగు అభిమానులకు మరింత దగ్గరైంది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత అంజలికి తెలుగులో అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అచ్చం తెలుగు అమ్మాయిలా కనిపించి ప్రేక్షకుల మనసు దోచేసుకుంది. తర్వాత జర్నీ సినిమాతో తెలుగు అభిమానులకు మరింత దగ్గరైంది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత అంజలికి తెలుగులో అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అచ్చం తెలుగు అమ్మాయిలా కనిపించి ప్రేక్షకుల మనసు దోచేసుకుంది. ఏమో నాకు అన్ని అలానే తెలుస్తాయంటూ.. టాలీవుడ్ కుర్రకారును తన వైపుకు లాక్కుంది ఈ బ్యూటీ. ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా ఆఫర్స్ రావడంతో, ఎప్పుడూ సినిమాలు, సిరీస్‌లతో ఫుల్ బిజీ అయిపోయింది. రీసెంట్‌గా అంజలి రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ మూవీలో కీలక పాత్రలో కనిపించి తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా, స్టైలిష్ లుక్‌లో ఫొటోలకు ఫోజులిచ్చింది.




## ఏప్రిల్ 11న 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న సోదరా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం సోదరా. చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 11న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి థియేటర్స్‌ల్లో విడుదల కాబోతుంది. మన్ మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ అన్నదమ్ముల బంధం ఎంత గొప్పదో మనందరికీ తెలుసు అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా. ఇంతకు ముందు ఈ చిత్రం నుండి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ అలాగే నాలుగు పాటలకు మంచి స్పందన లభించాయి. తెలుగు చిత్రసీమలో ఎందరో సోదరులు ఉన్నారు అలాంటి సోదరులందరినీ బంధాన్ని అద్దం పట్టేలా చూపించడానికి ఈ సోదరా వస్తోంది. తప్పకుండా మా సోదరా చిత్రం ఈ వేసవికి ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం ఉంది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, సంపూర్ణేష్ బాబు నుంచి ప్రేక్షకులు ఆశిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది అన్నారు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా, బాబా భాస్కర్, బాబు మోహన్, గెటప్ శీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కథ మరియు దర్శకత్వం: మోహన్ మేనంపల్లి, నిర్మాణ సంస్థ: క్యాన్స్ ఎంటర్టైన్మెంట్స్, ప్రొడ్యూసర్: చంద్ర చగంలా, సంగీతం: సునీల్ కశ్యప్, డిఓపి: జాన్, ఎడిటర్: శివశర్వాణి లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ మరియు పూర్ణ చారి.




# కోటాలో మరో విద్యార్థి ఆత్మహత్య

## ఈ యేడాది ఇప్పటికే తొమ్మిదిమంది బలవన్మరణం



**కోటా(రాజస్థాన్), మార్చి 26:** ఉన్నత చదువు ఉద్యోగాలకోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్ కోటాలో విద్యార్థుల ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఒత్తిడి కారణంగా గత కొంతకాలంగా విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలకు చేసుకుంటున్నారు. వసతిగృహాల్లోని ఫ్యాన్లకు ఉరివేసుకోవడం, విషం తాగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. బీహార్‌లోని నలందా జిల్లాకు చెందిన హర్షరాజ్ శంకర్(17) మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌కోచింగ్‌కోసం కోటాకు వచ్చాడు. అక్కడ జవహర్‌నగర్‌లోని హాస్టల్‌లో ఉంటూ గత ఏడాది ఏప్రిల్‌నుంచి కోచింగ్ తీసుకుంటున్నాడు. ఈక్రమంలో మంగళవారం ఆతడు తన హాస్టల్ రూమ్‌లో ఐరన్‌రాడ్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకన్నట్లు పోలీసులు తెలిపారు. హాస్టళ్ల, పీజీల్లో స్ప్రింగ్‌లో డెడ్‌ఫ్యాన్లను ఏర్పాటుచేసిన కారణంగా ఐరన్‌రాడ్‌కు ఉరేసుకున్నట్లు తెలిపారు. ఆతడి రూమ్‌లో ఎలాంటి సూసైడ్‌నోట్ లభించలేదని పోలీసులు తెలిపారు. బాడీని పోస్టుమార్టంనిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. కేసు నమోదు చేసుకుని విద్యార్థి మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టామని తెలిపారు. ఆతడి గదిలో ఎలాంటి సూసైడ్‌నోట్ లభించ లేదని పోలీసులు తెలిపారు. బాడీని పోస్టుమా ర్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ ఘటనతో ఈ ఏడాది కోటాలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం ఇది తొమ్మిదోఘటన కావడం గమనార్హం. గత ఏడాది అయితే మొత్తం 17మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. అంతకుముందు ఏడాది 2023లో ఏకంగా 30మందివరకూ ఆత్మహత్యలు చేసుకున్నారు. వరుస ఆత్మహత్యల కారణంగా కోటాకు వచ్చే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. చాలా హాస్టళ్లు ఖాళీ అవుతున్నాయి. 2024-25 విద్యాసం వత్సరానికి కోటా హాస్టళ్లకు వచ్చే విద్యార్థుల సంఖ్య రెండు లక్షలనుంచి 1.24 లక్షలకు పడి పోయింది. ప్రస్తుతం 40శాతం కంటే తక్కువ ఆక్యుపెన్సీ ఉంది దీనికారణంగా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లింది. ఈనేపథ్యంలో 2025-26 అకడమిక్ ఇయర్‌ను పరిగణనలోనికి తీసుకుని విద్యార్థుల ఆత్మహత్యలునివారిం చేందుకు కోటా అధికారులు ధృఢనిర్ణయాలు తీసుకున్నారు. ఈమేరకు కోటాకేర్స్ ప్రచారం కింద కోచింగ్ సెంటర్లు, హాస్టళ్లకు కోటా జిల్లా యంత్రాంగం సరికొత్త మార్గదర్శకాలను విడు దలచేసింది. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వాతావరణం కల్పించేందుకు కృషిచేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా హాస్టల్ గదుల్లో స్ప్రింగ్ తరహా సీలింగ్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. నిరంతరం అప్రమత్తంగా ఉండేలా వసతి గృహాల సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తామన్నారు.

# మాజీ సిఎంచుట్టూ బిగుస్తున్న సిబిఐ ఉచ్చు



**రాయ్‌పూర్, మార్చి 26:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ నేత భూపేశ్ బాఘెల్ చుట్టూ ఈడీ కేసులు ఉచ్చుబిగుస్తోంది. ఇప్పటికే మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో ఆయన ఇంట్లో ఈడీ అధికారులు సోదాలుచేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా మహదేవ్ బెట్టింగ్‌యాప్ ముడుపులకేసులో సిబిఐ అధికారులు మాజీ సీఎం నివాసంలో దాడులు నిర్వహిస్తున్నారు. రాయ్‌పూర్,భిలాయ్‌లోని ఆయన నివాసాలతోపాటు బంధువులు అత్యంత సన్నిహితుల ఇళ్లల్లో సిబిఐ అధికారులు సోదాలునిర్వహిస్తున్నారు. మహదేవ్ బెట్టింగ్ యాప్ ప్రమోటర్లనుంచి మాజీ సీఎంకు రూ.508 కోట్ల ముడుపులు అందాయని ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే. యాప్‌యజమానిగా భావిస్తున్న శుభమ్‌సోని నేరాన్ని అంగీకరించడంతో భాఘెల్ చిక్కుల్లోపడ్డారు. తనకు బాఘెల్‌కు ఉన్న సంబంధాలగురించి ఆయన వెల్లడించడమే కాక బాఘేల్‌కు వందలాది కోట్లరూపాయలను ముడుపులుగా ఇచ్చానని అంగీకరించారు. ఆయన ఆరోపణల ఆధారంగా ఈడీ ఇప్పటికే విచారణ చేపట్టింది. మరోవైపు మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై భూపేశ్‌బాఘెల్ ఆయన కుమారుడు చైతన్య బాఘెల్ నివాసంలో ఈడీ అధికారులు ఇటీవలే దాడులు నిర్వహించారు. బిలాయ్‌లోని ఆయన నివాసంతోపాటు చైతన్య స్నేహితులు కుటుంబసభ్యులు ఇలా రాష్ట్రంలోని 14 ప్రాంతాల్లో ఏక కాలంలో దాడులునిర్వహించారు. ఈ సోదాల్లో రూ.30 లక్షల నగదు పలుపత్రాలు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను స్వాధీనంచేసుకున్నారు. ఈ వ్యవహారంలో చైతన్య బాఘేల్‌కు ఈడీ అదికారులు సమన్లుకూడా జారీచేసారు. కాగా మద్యం కుంభకోణం ద్వారా రాష్ట్రఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని మద్యం సిండికేట్‌కు రూ.21వేల కోట్లకు పైగా లాభం చేకూరిందని దర్యాప్తు సంస్థ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తోంది. ఈక్రమంలోనే చైతన్య బాఘెల్ నివాసంలో అధికారులు సోదాలు చేసారు.

# శ్రీరామనవమికి రామేశ్వరంలో ప్రధాని ప్రత్యేక పూజలు

## ఆరోజే పంబన్ కొత్త వంతెనకు ప్రారంభోత్సవం



**చెన్నై, మార్చి 26:** శ్రీరామనవమి సందర్భంగా వచ్చేనెల 6వ తేదీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ రామేశ్వరంలోని రామనాథ స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. అధునాతన ఇంజనీరింగ్ అద్భుతంగా నిర్మించిన కొత్త పంబన్ బ్రిడ్జిని కూడా అదేరోజు ప్రారంభిస్తారు. తమిళనాడులోని సముద్రతీరంలో ఉన్న చారిత్రక పంబన్‌బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో ఆస్థానంలో అదేపేరుతో కొత్త పంబన్‌బ్రిడ్జిని నిర్మించారు. ఆధునిక ఇంజనీరింగ్‌తో ప్రజలను ప్రదేశాలను అనుసంధానిస్తూ వర్టికల్ లిఫ్ట్ విదానంలో భారత్‌లోనిర్మించిన తొలిరైల్వే వంతెన ఇదే కావడం గమనార్హం. వేగం భద్రత ఆవిష్కరణలకోసం రూపొందించిన బ్రిడ్జి ఇదేనని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల ఆఫోటోలను విడుదలచేసారు. దేశంలోని ప్రధాన భూభాగాన్ని తమిళనాడులోని రామేశ్వరం ద్వీపానికి ఈ బ్రిడ్జికలుపుతుందని ఆయన తెలిపారు. ఈవంతెన మధ్యలో భారీ ఓడలు వచ్చినపుడు తెరుచుకునేలా ప్రత్యేక గేట్లుకూడా ఏర్పాటుచేసారు. కొత్తపంబన్‌బ్రిడ్జి ప్రారంభం కాగానే పాత వంతెనపై రాకపోకలు నిలిచి పోతాయి. ఈ ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2019 నవంబరులో శంకు స్థాపనచేసారు. 2020 ఫిబ్రవరిలో నిర్మాణం ప్రారం భించారు. కొవిడ్ కారణంగా జాప్యం చోటు చేసుకుని ఏప్రిల్‌లో ప్రారంభానికి ముస్తాబవుతోంది.

# అమెరికా ఎన్నికల వ్యవస్థ ప్రక్షాళన

## భారత్, బ్రెజిల్‌ను మార్గదర్శిగా చూపిన ట్రంప్



**వాషింగ్టన్, మార్చి 26:** అగ్రరాజ్యం అధ్యక్షుడుగా రెండోసారి బాధ్యతలుచేపట్టిన డొనాల్డ్‌ట్రంప్ తనదైన దూకుడుశైలితో ముందుకు పోతున్నారు. ఎన్ని అడ్డంకులు,సవాళ్లు ఎదురైనా తనదారి తాను మారనన్నన మంకు పట్టుతో ముందుకువెళుతున్న ట్రంప్ ఇపుడు తాజాగా అమెరికా ఎ న్నికల వ్యవస్థలో సమూల మార్పులను తెస్తున్నారు. ఇందుకు సంబంధించి భారత్‌లో ఉన్న ఎన్నికల ప్రక్రియ, వ్యవస్థలను ఆయన ఉదాహరణగాచూపిస్తున్నారు. ఓటు నమోదు కోసం పౌరసత్వం రుజువు చూపించాలని తప్పనిసరిచేసారు. కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్‌సంతకంచేసారు. కొత్తనియమాలపరంగా భారత్, బ్రెజిల్ వంటి దేశాలను ఆయన ఉదాహరణగా చూపించారు. ఆధునిక అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎన్నికల ప్రక్రియలో ఉన్న ప్రాథమిక, అవసరమైన నిబంధనలు అమలు చేయడంలో అమెరికా విఫలమైందని, ఉదాహరణకు భారత్‌బ్రెజిల్ వంటి దేశాలు ఓటరు గుర్తింపును బయోమెట్రిక్ డేటా బేస్‌తో అనుసంధానం చేస్తున్నాయని, కానీ అమెరికా మాత్రం పౌరసత్వం కోసం స్వీయ ధృవీకరణపై ఆధారపడుతోందని అన్నారు. జర్మనీ, కెనడా వంటి దేశాలు ఓట్లను లెక్కించేటపుడు పేపర్ బ్యాలెట్ల పద్ధతిని పాటిస్తున్నాయన్నారు. మన ఎన్నికల ప్రక్రియలో మాత్రం చాలా లోపాలున్నాయి. డెన్మార్క్, స్వీడన్ వంటి దేశాలు మెయిల్‌ఇన్ ఓటింగ్‌ను వ్యక్తిగతంగా ఓటువేయలేని వారికి మాత్రమే పరిమితం చేస్తున్నాయి. ఆదేశాలు పోస్టుమార్క్ తేదీతో సంబంధంలేకుండా ఆలశ్యంగా వచ్చిన ఓట్లను లెక్కించవని అన్నారు. ట్రంప్ తీసుకొచ్చిన కొత్త ఆర్డర్లప్రకారం ఇకపై ఓటర్లు తప్పనిసరిగా తమ అమెరికా పౌరసత్వాన్ని గుర్తింపుగా చూపించాల్సి ఉంటుంది. అంటేయ ఉఎస్ పాస్‌పోర్టు లేదా జనన ధృవీకరణ పత్రాన్ని రుజువుగాచూపించాలి. దీనితోపాటు ఎన్నికల ప్రక్రియలో మరిన్ని కఠిన నిబంధనలను ట్రంప్ తీసుకుఒస్తున్నారు. ఎన్నికల సమయంలో అమెరికా పౌరులు కానీ వ్యక్తలు విరాళాలు ఇవ్వకుండా నిషేధం విధిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో పేర్కొన్నారు. ఎన్నికల రోజునాటికి వచ్చే మెయిల్‌ఓట్లను మాత్రమే లెక్కించాలని స్పష్టంచేసారు. ప్రస్తుతం అమెరికాలోచాలామంది అధికారులు ఎన్నికల రోజు తర్వాత వచ్చిన బ్యాలెట్ లేదా మెయిల్ ఓట్లను కూడా అంగీకరిస్తున్నారరని, ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు ఓటింగ్ వ్యవస్థల కోసం దాని మార్గదర్శకాలను సవరించాలని ఎన్నికల సహాయ కమిషనర్‌ను ఆదేశించారు. ఇకపోతే 2020 ఎన్నికల్లో ఓటమి తర్వాతనే ఎన్నికల విధానంపై ట్రంప్‌అనేక సందేహాలు లేవనెత్తారు. ప్రస్తుతం ఆలోపాలు తొలగించేలా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లను తెచ్చారు.

# ఢిల్లీ సిఎం కాన్వాయ్‌కి తృటిలో తప్పిన ప్రమాదం

## ఫ్లైఓవర్‌పై కొంతదూరం నడిచి తనిఖీలు చేసిన సిఎం రేఖాగుప్తా





**న్యూఢిల్లీ, మార్చి 26:** ఢిల్లీముఖ్యమంత్రి కాన్వాయ్‌కు పశువులు అడ్డుగా వచ్చాయి. అకస్మాత్తుగా ఆవుల మంద రోడ్డుపైకి రావడంతో సీఎం కాన్వాయ్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. దీనితో కాన్వాయ్‌డ్రైవర్లు వెంటనే గుర్తించి అప్రమత్తం అయ్యారు. అత్యవసరంగా బ్రేకులువేసి సీఎం కాన్వాయ్‌ని నిలిపివేసారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈసంగటన జరిగింది. బుధవారం ఢిల్లీసీఎం రేఖా గుప్తా కాన్వాయ్ హైదర్‌పూర్ ఫ్లై ఓవర్‌పై వెళుతుండగా పశువులు అడ్డుగా వచ్చాయి. దీనితో సీఎం కాన్వాయ్ అత్యవసరంగా ఆగిపోయింది. కాగా ఢిల్లీ సీఎం రేఖా గుప్తా తన వాహనం నుంచి కిందకు దిగారు. కాన్వాయ్‌కు అడ్డుగా వచ్చిన ఆవులను పరిశీలించారు. అధికారులతో కలిసి ఫ్లై ఓవర్‌పై కొంతదూరం నడిచారు. రోడ్డుపైకి పశువులు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తర్వాత తన నియోజకవర్గంపరిదిలోని ప్రాంతాలను సీఎం రేఖా గుప్తా సందర్శించారు. పలు వార్డులుపరిశీలించారు. సమస్యలపై ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. వారితో ముఖాముఖీ చేపట్టారు. అయితే సీఎం కాన్వాయ్‌కు పశువులు అడ్డుగా వచ్చిన విడియోక్లిప్స్ నెట్టింట వైరల్ అయ్యాయి. అక్కడే ఉన్న మెట్రో పిల్లర్లను కూడా పరిశీలించిన సీఎం వాటిపై వేలాడుతున్న పోస్టర్లు హోర్డింగ్‌లపై ఆమె అధికారులను ప్రశ్నించారు. వాటిని తొలగించాలని ఆదేశించారు. ఇలాంటి బ్యానర్లు నగరం అందమైన ప్రకృతి దృశ్యాన్ని పాడుచేస్తాయని ఇలాంటి చర్యలను ప్రోత్సహించవద్దని అధికారులకు సూచనలు చేసారు.



# ప్రధాని ఆర్థిక సలహామండలి సభ్యునిగా ఎస్‌కె మిశ్రా

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఎన్‌ఫోర్స్‌మెంట్ మాజీ చీఫ్ సంజయ్‌కుమార్ మిశ్రాను ప్రధాని ఆర్థిక సలహామండలి కార్యదర్శి హోదాలో పూర్తి కాలపు సభ్యునిగా ప్రభుత్వం నియమించింది. ప్రధాని ఆర్థిక సలహా మండలి అనే దిప్రభుత్వానికి ముఖ్యంగా ప్రధాని, ఆర్థిక సంబంధిత అంశాలపై సలహా ఇచ్చేందుకు ఏర్పాటైన స్వతంత్ర సంస్థ. ప్రస్తుతం ఈ మండలికి ఛైర్మన్‌గా సుమన్‌ఎర్రీ, సభ్యులుగా సంజీవ్ సన్యాల్, డాక్టర్ షమికారవి, రాకేష్ మోహన్, డాక్టర్‌సజ్జిద్ చినోయ్, డాక్టర్ నీలేశ్‌షా, ప్రొఫెసర్ టిటిరామ్మోహన్, డాక్టర్‌పూనమ్‌గుప్తాలున్నారు. సంజయ్‌కుమార్‌మిశ్రా 1984 బ్యాచ్‌ఐఆర్‌ఎస్ రిటైర్డ్ అధికారి. ఆర్థిక నిపుణుడిగా ఆయన పలు ఉన్నత స్థాయి కేసులను వ్యక్తిగతంగా పర్యవేక్షించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంజయ్ కుమార్‌మిశ్రా 2018, నవంబరు 19న రెండు సంవత్సరాల పదవీకాలానికి ఈడీ చీఫ్‌గా నియమితులయ్యారు. దీనికి ముందు ఆయన ఢిల్లీలో ఆదాయపు పన్ను చీఫ్ కమిషనర్‌గా పనిచేసారు. 2020లో మిశ్రా పదవీకాలాన్ని మూడేళ్లకు పొడిగించారు. మిశ్రా హయాంలో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీవాద్రా భర్తరాబర్ట్ వాద్రాలపై ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. కర్ణాటక డిప్యూటిసిఎం డికె శివకుమార్, జార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్ మహారాష్ట్ర మాజీ హోంమంత్రి అనిల్‌దేశ్‌ముఖ్, జమ్ము కాశ్మీర్ మాజీ సీఎం మెహబూబా ముఫ్తీ నేషనల్ కాన్ఫరెన్స్‌నేతలు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాపై మిశ్రా నేతృత్వంలో ఈడీ చర్యలు చేపట్టింది.




# ఆర్బీఐ ఎంపిసి సమీక్ష సమావేశాల షెడ్యూలు విడుదల

**ముంబయి, మార్చి 26:** కొత్త ఆర్థికసంవత్సరంలో భారతీయ రిజర్వుబ్యాంకు నిర్వహించే ద్రవ్యపరపతి విదానకమిటీ సమీక్షా సమావేశాల షెడ్యూలును బుధవారం వెల్లడించింది. వచ్చే ఏడాది మార్చిలోపు మొత్తం ఆరు సమీక్షా సమావేశాలు ఆర్బీఐ నిర్వహిస్తుంది. మొదటి ఎంపిసి సమావేశం ఈ ఏడాది ఏప్రిల్ ఏడు తొమ్మిది తేదీలమధ్య జరుగుతుంది. ఆర్బీఐ కొత్తగవర్నర్‌గా బాధ్యతలు తీసుకున్న సంజయ్‌మల్హోత్రా నేతృత్వంలో చివరిఎంపిసి సమావేశం గతనెల జరిగింది.ఇ ఈ సమావేశం ఐదేళ్లలో తొలిసారిగా కీలక రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 6.25శాతానికి సవరించింది. రెండో సమీక్షా సమావేశం జూన్ 4-6 తేదీలమధ్యజరుగుతుంది.ఇమూడో సమావేశం ఆగస్టు 5-7తేదీలు, నాలుగో సమావేశం సెప్టెంబరు 29-1అక్టోబరులమధ్య జరుగుతుంది. ఐదో సమీక్షా సమావేశం డిసెంబరు 3-5 తేదీలమధ్య జరిగితే ఆరో సమీక్షా సమావేశం వచ్చే ఏడాది ఫిబ్రవరి 4-6 తేదీలమధ్య జరుగుతుందని ప్రకటించింది. ఆర్బీఐ చట్టంప్రకారం ముగ్గురు ఎంపిసి సభ్యులుసెంట్రల్ బ్యాంకులోపనిచేస్తున్న అధికారులుంటారు. గవర్నర్, ద్రవ్యవిధానానికి బాధ్యత వహించే డిప్యూటి గవర్నర్, ఆర్బీఐ బోర్డు ఎంపికచేసిన మరో అధికారి ఉంటారు. మిగిలినముగ్గురినీ కేంద్రంనియమిస్తుంది. ప్రస్తుతం కమిటీలో ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రాతోపాటు ఆర్‌బిఐ ఈడీ డాక్టర్‌రాజీవ్ రంజన్, ఆర్‌బిఐ డిప్యూటి గవర్నర్ ఎం రాజేశ్వరరావు, డా.నగేష్‌కుమార్, సౌగత భట్టాచార్య, ప్రొఫెసర్ రామ్‌సింగ్‌లు సభ్యులుగా ఉన్న కమిటీ పనిచేస్తోంది.



# భారత్ నిఘా సంస్థ 'రా'పై అమెరికా ఆంక్షలు?

**వాషింగ్టన్, మార్చి 26:** భారత్‌కు చెందిన నిఘా సంస్థ రీసెర్చ్‌అండ్ అనాలసిస్ వింగ్ (రా)పై అమెరికా ఆంక్షల కత్తి వేలాడుతోంది. ఇటీవల 'ది యుఎస్ కమిషన్ ఆన్ ఇంటర్నేషనల్ రిలిజియస్ ఫ్రీడమ్' సంస్థ 'రా'పై ఆంక్షలు విధించాలని అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. సిక్కు వేర్పాటువాదుల హత్యకు కుట్ర పన్నినట్లు ఆరోపణలు రావడమే దీనికి కారణమని ఆంగ్ల వార్తా సంస్థ కథనంలో పేర్కొంది. ఈ కమిషన్ వార్షిక నివేదికను మంగళవారం విడుదల చేసింది. మైనారిటీలు దారుణ పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొంది. మత స్వేచ్ఛ విషయంలో ఆందోళనకర దేశంగా భారత్‌ను ప్రకటించాలని సూచించింది. 2024లో కూడా భారత్‌లో మతపరమైన మైనారిటీలపై వేధిం పులు, దాడులు పెరుగుతున్నాయని అభిప్రాయపడింది. ఈ నివేదికపై భారత్ తక్షణమే స్పందించలేదు. అయితే ఈ సంస్థ ఇచ్చిన నివేదికను, సూచనలను ట్రంప్ కార్యవర్గం తప్పనిసరిగా పాటించాలన్న నిబంధన లేదు. వియత్నాంలోని కమ్యూనిస్ట్ పాలకులను కూడా ఈ కమిషన్ నివేదిక లక్ష్యంగా చేసుకొంది. మత వ్యవహా రాలను ఆ దేశం నియంత్రిస్తోందని పేర్కొంది. ఆ దేశాన్ని ఆందోళనకర జాబితాలో చేర్చాలని పేర్కొంది. చైనాను కట్టడి చేసే క్రమంలో అమెరికా పాలకులు భారత్, వియత్నాంతో కలిసి పని చేస్తున్న సంగతి తెలిసిందే. బీజింగ్‌ను కట్టడి చేయడానికి న్యూఢిల్లీన బలమైన శక్తి అని అమెరికా కొన్నేళ్లుగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ కార్యవర్గం భారత నిఘా సంస్థ 'రా'పై ఎటువంటి చర్చలు చేపట్టకపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. 2023లో అమెరికా, కెనడాలో సిక్కు వేర్పాటు వాదులను భారత్ లక్ష్యంగా చేసుకొంటోందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై అమె రికా ఆరోపణలు మోపింది. ఖలిస్థానీ నేత గురు పత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర పన్నినట్లు దానిలో పేర్కొంది. మరోవైపు అమెరికాలో ఉంటూనే పన్నూ భారత ప్రభుత్వానికి బెదరింపు సందేశాలను విడుదల చేస్తుండటం విశేషం. సిఆర్పీ ఎఫ్ స్కూళ్లను, ఎయిర్ ఇండియా విమా నాలను, కుంభమేళాను లక్ష్యంగా చేసుకోవాలని ఖలిస్థానీలకు అతడు పలుమార్లు పిలుపు నిచ్చాడు.

# ఉషకు తోడుగా గ్రీన్‌లాండ్ పర్యటనకు జెడి వాన్స్



**వాషింగ్టన్, మార్చి 26:** అమెరికా అధ్యక్ష కార్యవర్గంలోని కీలక అధికారులు, సెకండ్ లేడీ ఉషావాన్స్ తమ దేశంలో అనధికారిక పర్యటనకు రానుండటాన్ని గ్రీన్‌లాండ్ ఇటీవల తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం తన సతీమణి ఉషావాన్స్‌తో కలిసి గ్రీన్‌లాండ్ పర్యటనకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఓ విడియోను షేర్ చేస్తూ.. ప్రపంచ భద్రత ప్రమాదంలో ఉందని పేర్కొన్నారు. తమ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్‌లాండ్ ప్రజల భద్రతను పునరుజ్జీవింపజేయాలనుకుంటున్నారని, అందులో భాగంగానే అక్కడి పరిస్థితులను సమీక్షించడానికి వెళ్తున్నట్లు తెలిపారు.

గ్రీన్‌లాండ్ వాయువ్య తీరంలో ఉన్న స్పేస్‌ఫోర్స్ అవుట్‌పోస్టు, సైనిక స్థావరాలను సందర్శిస్తామన్నారు. ప్రపంచ దేశాల భద్రతను కాపాడటం ముఖ్యమని తాము భావిస్తున్నందున ఈ పర్యటనకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తామని అమెరికా అధ్యక్షుడు పదేపదే పేర్కొంటున్న సమయంలో వాన్స్ ఆహ్వానం లేకుండా ఆ దేశానికి వెళ్లడమే కాకుండా అమెరికా మద్దతు లేకుండా గ్రీన్‌లాండ్ మనుగడ సాగిం చడం కష్టమని విమర్శలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. గ్రీన్‌లాండ్‌లో జరిగే సంప్రదాయ డాగ్‌స్లెడ్ రేస్‌ను వీక్షించేందుకు ఉషావాన్స్ పర్య టించనున్నట్లు శ్వేతసౌధం ఇటీవల వెల్లడించింది అంతేకాదు.. ఉషతోపాటు ఆమె కుమారుడు, అమెరికా ప్రతినిధుల బృందం ఉంటుందని పేర్కొంది. గ్రీన్‌లాండ్ సంప్రదాయాలను ఆమె తెలుసుకుంటారని వెల్లడించింది. అమెరికా జాతీయ భద్రతా సలహాదారు వాల్జ్ కూడా అక్కడ పర్యటించనున్నట్లు పేర్కొంది. దీనిపై గ్రీన్‌లాండ్, డెన్మార్క్ ప్రభుత్వాలు అసహనం వ్యక్తం చేశాయి. గ్రీన్‌లాండ్‌లో ప్రైవేట్ లేదా అధికారిక సందర్శనలకు తాము ఎటువంటి ఆహ్వానాలు ఇవ్వలేదని అధికారులు సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇక డెన్మార్క్ ప్రధాని ఫ్రెడ్రిక్సన్ ఓ వార్తా సంస్థకు తన స్పం దన తెలియజేశారు. అమెరికా ప్రతినిధి బృందం పర్యటన అంశాన్ని కొంత తీవ్రంగానే తీసు కోవాల్సి ఉంటుందన్నారు.



# భారత్-కెనడా సంబంధాల పునరుద్ధరణకు యత్నాలు

**ఒట్టావా, మార్చి 26:** రెండేళ్లుగా పతనమవుతూ వస్తున్న భారత్-కెనడా సంబంధాలకు మరమ్మతులు చేసేందుకు ఇరుదేశాలు యత్నిస్తున్నాయి. గతేడాది ఉపసంహరించుకొన్న దౌత్యవేత్తలను తిరిగి పంపేందుకు యత్నాలు మొదలుపెట్టినట్లు బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనం వెలువరించింది. దీనిలో భాగంగానే ఇటీవల భారత్ నిర్వహించిన ఇంటెలిజెన్స్ కాంక్లేవ్‌కు కెనడా నిఘా విభాగాధిపతి డేనియల్ రోజర్స్ హాజరయ్యారని తెలుస్తోంది. ఈ సదస్సును జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ క్రమంలో కెనడాలోని అల్బెర్టాలో జరగనున్న జి-7 సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోడీ, కెనడా నూతన ప్రధానితో భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఈ గ్రూపు సదస్సుకు భారత్ అబ్జర్వర్ హోదాలో హాజరుకానుంది. ఇక కెనడాలో మార్క్ కార్నీ అధికారం చేపట్టిన తర్వాత భారత్‌తోసంబంధాల పునరుద్ధరణపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరుదేశాలను లక్ష్యంగా చేసుకోవడంతో ఆ ప్రభావాన్ని తగ్గించేందుకు ఈ వ్యూహం ఎంచుకుంది. ఈ నెల 4న కెనడా ప్రధానిగా గెలవడానికి ముందు కార్నీ మాట్లా డుతూ 'ఏకరూప ఆలోచనా విధానం కలిగిన దేశాలతో కెనడా వాణిజ్య భాగస్వామ్యాలను విస్తరించాలని భావిస్తోంది. అదే సమయంలో భారత్‌తో సంబంధాన్ని పునరుద్ధరించేందుకు చాలా అవకాశాలున్నాయి' అని వ్యాఖ్యానించారు.

ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనక న్యూఢిల్లీ హస్తం ఉందని 2023 సెప్టెంబరులో కెనడా ప్రధాని ట్రూడో తీవ్ర ఆరోపణలు చేయడంతో ఇరుదేశాల మధ్య ఉద్రికత్తలు మొదలయ్యాయి. కాగా, భారత్ మాత్రం ఈ ఆరోపణలను కొట్టిపారేసింది.ఇక తాజాగా కెనడా ఎన్నికల్లో న్యూఢిల్లీ జోక్యం చేసుకోనుందని ఆ దేశ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైంది. పరోక్షంగా కొందరు ఏజెంట్ల ద్వారా భారత్ ఆర్థికసాయం పంపిస్తోందంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

# తప్పుదారి పట్టించే ప్రకటనలు సమాజానికి హానికరం

## ఫిర్యాదుల పరిష్కారానికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి

## రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సుప్రీంకోర్టు ఆదేశాలు



**న్యూఢిల్లీ, మార్చి 26:** తప్పుదారి పట్టించే ప్రకటనలు సమాజానికి తీవ్రహాని చేస్తాయని భారత సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ విషయానికి సంబంధించి ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. రెండు నెలల్లోగా ఈ మేరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్టు 1954 కింద నిషేధించిన ప్రకటనలకు సంబంధించి అభ్యంతరాలపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్రాలు రూపొందించాలని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్‌భూయాన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. వీటిని రెండు నెలల్లో ఏర్పాటు చేయాలని, దీని గురించి ప్రచారం కూడా కల్పించాలని స్పష్టం చేసింది. 1954 చట్టంలోని నిబంధనల అమలుపై పోలీసులకు అవగాహన కల్పించాలని ఆదేశించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనల కట్టడికి సంబంధించిన గతంలో పలు సూచనలు చేసిన న్యాయస్థానం ప్రకటనలు జారీచేసే ముందు కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ రూల్ 1994 ప్రకారం స్వీయ ధృవీకరణ తీసుకోవాలని ఆదేశించింది. ఆధునిక వైద్యవిధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ పతంజలి ఆయుర్వేద సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని పేర్కొంటూ ఆ సంస్థను మందలించింది. అనంతరం పతంజలి ఆయుర్వేద సంస్థ కూడా సుప్రీం కోర్టుకు క్షమాపణలు తెలియజేసింది. ఈ నేపథ్యంలో ఇటువంటి ప్రకటనల కట్టడి చర్యల్లో భాగంగా సుప్రీం తాజా ఆదేశాలు జారీ చేసింది.

# ఐపిఎల్‌లో..ముగ్గురు మొనగాళ్లు


రోహిత్ శర్మ


సునీల్ నరైన్


షేన్ వాట్సన్

## సెంచరీతో పాటు, హ్యాట్రిక్ ఈ సీజనులో ఎవరికి దక్కేనో!

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2025, 18వ సీజన్ ఉత్కంఠ భరితంగా సాగుతోంది. అయితే గత ఐపిఎల్‌లో నమోదైన పాత రికార్డులకు ప్రమాదం పొంచి ఉన్నట్లే. ప్రతి సీజన్లో ఉన్న రికార్డులు బద్దలై కొత్త రికార్డులు పుట్టుకొస్తుండటం సర్వసాధారణం. కానీ, కొన్ని అరుదైన ఫీట్లను అందుకోవడం మాత్రం అంత తేలిక కాదు. హిట్‌మ్యాన్ పేరిట అరుదైన రికార్డ్ ఈ సీజనులో ఎవరికి సాధ్యమవుతుందనేది ఆసక్తికరమవుతోంది. అదేంటంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో సెంచరీతో పాటు, హ్యాట్రిక్ సాధించిన రికార్డ్. ఈ అరుదైన ఘనత కేవలం ముగ్గురు ఆటగాళ్లకే దక్కింది.

మరి ఈ ముగ్గురు మొనగాళ్ల గురించి తెలుసుకుంటే ముంబయి ఇండియన్స్ స్టార్ బ్యాటర్, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఐపిఎల్‌ల్లో రెండు సెంచరీలు, ఒక హ్యాట్రిక్ సాధించాడు. 2009లో రోహిత్ డెక్కన్ ఛార్జర్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఆ సీజన్లో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వరుసగా మూడు వికెట్లు పడగొట్టాడు. ఆఫ్ స్పిన్‌తో రెండు ఓవర్లలో వరుస బంతుల్లో అభిషేక్ నాయర్, హర్భజన్ సింగ్, డుమినీని పెవిలియన్ చేర్చాడు. ఇక రోహిత్ 2012 సీజన్‌లో తొలి ఐపిఎల్ సెంచరీ బాదాడు. 2012లో కోల్‌కతా నైట్ రైడర్‌పై శతకం నమోదు చేశాడు. 109 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆ తర్వాత 2024లో చెన్నై సూపర్ కింగ్స్‌పై మరో అద్భుతమైన సెంచరీ (105 పరుగులు) బాదాడు. కాగా ఆల్ రౌండర్ సునీల్ నరైన్ ఐపిఎల్‌లో కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. సుదీర్ఘ కాలంగా కోల్‌కతా జట్టుకు ఆడుతున్నాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున హ్యాట్రిక్ సాధించాడు. డేవిడ్ హస్సీ, అజార్ మహ్మద్, గుర్కీరత్ సింగ్ మాన్‌ను ఔట్ చేశాడు. అలాగే 2024లో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 56 బంతుల్లోనే 109 పరుగులు చేశాడు. ఇక ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ ఐపిఎల్‌లో నాలుగు సెంచరీలు, ఒక హ్యాట్రిక్ సాధించాడు. 2014 ఐపిఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున సన్ రైజర్స్ హైదరాబాద్‌పై హ్యాట్రిక్ తీశాడు. శిఖర్ ధావన్, మోయిసెస్ హెన్రిక్స్, కరణ్ శర్మను వరుసగా ఔట్ చేశాడు.

ఇక 2013లో రాజస్థాన్ తరఫున చెన్నైపై తన తొలి సెంచరీ (101) కొట్టాడు. ఆ తర్వాత కోల్‌కతాతో జరిగిన మ్యాచ్‌లో 104 పరుగులు చేశాడు. మరో రెండు సెంచరీలు వరుసగా 2015, 2018 సీజన్లలో రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల తరఫున సాధించాడు. మరి ఈ 18వ ఐపీఎల్ సీజనులో సెంచరీతో పాటు, హ్యాట్రిక్ ఎవరైనా సాధిస్తారా లేదా అనేది వేచి చూడాలి.



# ఐపిఎల్‌లో ముగిసిన తొలి రౌండ్

## అగ్రస్థానంలో సన్‌రైజర్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ఐపీఎల్ లీగ్ (ఐపిఎల్)-2025 అట్టహాసంగా మొదలైంది. ఇప్పటి వరకు గ్రూప్ దశలో అన్ని జట్లు ఒక్కో మ్యాచ్ ఆడాయి. 18వ సీజన్ ఈ నెల 22న డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్‌తో మొదలైంది. తొలి రౌండ్‌లో చివరి మ్యాచ్ ఈ నెల 25న గుజరాత్ టైటాన్స్‌కు పంజాబ్ కింగ్స్‌కు మధ్య జరిగింది. ఆర్‌సీబీ, పంజాబ్ కింగ్స్ 18వ ఎడిషన్‌ను గొప్పగా ప్రారంభించాయి. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ ఐపిఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోర్ చేసింది. రాజస్థాన్ రాయల్స్‌పై 286 పరుగులు చేసి అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. రన్ రేట్ ఆధారంగా ప్రస్తుతం పాయింట్ల పట్టికలో పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని సన్‌రైజర్స్ టాప్ ప్లేస్‌లో నిలిచింది. అలాగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు సొంత మైదానంలోనే ఓడించింది. కోల్‌కతా 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఆ తర్వాత బెంగుళూరు 16.2 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో మ్యాచ్‌ను గెలిచింది. రన్‌రేట్ ఆధారంగా పాయింట్ల పట్టికలో బెంగుళూరు రెండో స్థానంలో ఉంది. ఇక ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను పంజాబ్ కింగ్స్ 11 పరుగుల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. ఇది ఐపిఎల్‌లో పంజాబ్‌కు రెండో అత్యధిక స్కోర్ కావడం విశేషం. ఆ తర్వాత గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 232 పరుగులు మాత్రమే చేసింది. దీంతో పాయింట్ల పట్టికలో పంజాబ్ మూడో స్థానంలో ఉంది. ఇక ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధించింది. ఐపిఎల్‌లో వరుసగా ఆరుసార్లు విజేతగా నిలిచిన ముంబయి ఈ మ్యాచ్‌లో ముంబయి ఓటమి చెందడంతో పాయింట్ల పట్టికలో చెన్నై నాలుగో స్థానానికిచేరింది. కాగా లక్నో సూపర్ జెయింట్స్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ వికెట్ తేడాతో ఓడించింది. లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగులు చేసింది. ఢిల్లీ 19.3 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 211 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలిచింది. ఈ విజయంతో ఢిల్లీ పాయింట్ల ఐదోస్థానంలో నిలిచింది.

## ఆసియా కప్ క్వాలిఫయింగ్‌లో..

# బంగ్లాదేశ్‌తో భారత్ డ్రా



**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2027 క్వాలిఫయింగ్ టోర్నమెంట్ మూడో రౌండ్‌ను భారత జట్టు డ్రాతో ప్రారంభించింది. షిల్లాంగ్‌లో బంగ్లాదేశ్ జట్టుతో జరిగిన మ్యాచ్‌ను భారత్ 0-0తో డ్రాగా ముగించింది. నిర్ణీత 90 నిమిషాల్లో రెండు జట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. తొలి అర్ధభాగంలో బంగ్లాదేశ్ దూకుడు ప్రదర్శించగా, రెండో అర్ధభాగంలో భారత్ జోరు కనబరిచింది. రెండు జట్లు గోల్స్ అవకాశాలు సృష్టించుకున్నా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయ్యాయి. 68వ నిమిషంలో శుభాష్ బోస్, 81వ నిమిషంలో భారత కెప్టెన్ సునీల్ ఛెత్రి బంగ్లాదేశ్ గోల్‌పోస్ట్ లక్ష్యంగా కొట్టిన షాట్లు బయటకు వెళ్లాయి. గ్రూప్ సి లో భారత్‌తో పాటు, బంగ్లాదేశ్, హాంకాంగ్, సింగపూర్ జట్లున్నాయి. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను జూన్ 10న సింగపూర్‌తో ఆడుతుంది. కాగా గ్రూప్ సి లో అగ్రస్థానంలో నిలిచిన జట్టు 2027 ఆసియా కప్ టోర్నీకి అర్హత సాధిస్తుంది.

# టి20లో పాక్‌కు ఘోర పరాభవం

## 1-4 తేడాతో సిరీస్ న్యూజిలాండ్ కైవసం



**న్యూఢిల్లీ:** టీ20 సిరీస్ కోసం న్యూజిలాండ్‌లో అడుగుపెట్టిన పాకిస్థాన్ జట్టుకు ఘోర పరాభావం మిగిలింది. స్టార్ బ్యాటర్లు మహమ్మద్ రిజ్వాన్, బాబర్ అజామ్ లేకుండా సిరీస్ ఆడిన పాకిస్థాన్‌కు మరోసారి ఘోర పరాభవం తప్పలేదు. ఐదు టి20 మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1 తేడాతో న్యూజిలాండ్ కైవసం చేసుకుంది. సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌లో బుధవారం చివరిదైన ఐదో టి20లో పాకిస్థాన్‌పై న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి రెండు టి20 మ్యాచ్‌ల్లో కివీస్ గెలవగా, మూడో టి20లో పాకిస్థాన్ గెలిచింది. నాలుగు, ఐదు టి20ల్లో న్యూజిలాండ్ గెలిచి సిరీస్‌ను దిగ్విజయంగా ముగించింది. ఈ ఐదో టి20లో పాకిస్థాన్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఘోరంగా విఫలమైంది. మొదట బ్యాటింగ్ చేసిన పాక్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలలో 9 వికెట్ల నష్టానికి కేవలం 128 పరుగులు చేసింది. కెప్టెన్ సల్మాన్ అఘా ఒక్కడే 51 పరుగులు చేసి రాణించాడు. షాదాబ్ ఖాన్ 28 పరుగులు చేసి పర్వాలేదనిపించగా, మిగిలిన వారు పేలవ ప్రదర్శనతో విఫలమయ్యారు. ఒక దశలో 52 పరుగులకే పాకిస్థాన్ సగం జట్టుకు కోల్పోయింది. సల్మాన్ బ్యాటింగ్‌తో పాక్ ఆ మాత్రం స్కోర్ అయినా చేయగలిగింది. ఇక 129 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ ఆడుతూ పాడుతూ ఛేజ్ చేసింది. పాక్ బౌలర్లను చితక్కొడుతూ కేవలం 10 ఓవర్లలోనే టార్గెట్ ఛేజ్ చేసింది. ఈ సీరీస్‌లో అద్భుత ఫామ్‌లో ఉన్న ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ 38 బంతుల్లోనే 97 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లతో పాటు, ఏకంగా 10 సిక్సర్లు ఉన్నాయి. ఇన్నింగ్స్ 10వ ఓవర్‌లో షాదాబ్ ఖాన్ బౌలింగ్ లో నాలుగు సిక్సర్లు కొట్టి మ్యాచ్ ను ఫినిష్ చేశాడు. సీఫెర్ట్‌తో పాటు, అలెన్ (27) కూడా రాణించడంతో పాకిస్థాన్ పవర్ ప్లే లో 92 పరుగులు రాబట్టుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ 5 వికెట్లు తీసిన నీషంకు, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ టిమ్ సీఫెర్ట్ గెలుచుకున్నారు.

## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# కాంస్య పోరుకు రెజ్లర్ సునీల్



**న్యూఢిల్లీ:** ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత రెజ్లర్ సునీల్ కుమార్ కాంస్య పోరుకు అర్హత సాధించాడు. జోర్డాన్‌లోని అమ్మాన్ వేదికగా ప్రారంభమైన ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ ఈవెంట్‌లో తొలి రోజు గ్రీకో రోమన్ విభాగంలో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో భారత్ నుంచి సునీల్ కుమార్ ఒక్కడే సెమీస్ వరకూ వెళ్లగలిగాడు. 87 కిలోల విభాగంలో పోటీపడు తున్న సునీల్ మొదటి బౌట్‌లో 101తో తజకిస్థాన్ రెజ్లర్ అబ్దుల్ ఖేవ్‌ను చిత్తు చేశాడు. కానీ సెమీస్‌లో అతడు 1 3తో ఇరాన్‌కు చెందిన యాసిన్ యజ్ది చేతిలో పరాభవం పాలయ్యాడు. ఇక చైనాకు చెందిన జియాజిన్ హువాంగ్‌తో జరిగే కాంస్య పోరులో సునీల్ తలపడనున్నాడు. మిగిలినవారి విషయానికొస్తే ఉమేశ్, నితిన్, ప్రేమ్ ఆరంభ బౌట్‌లోనే విఫలమయ్యారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.